RNI.No.TELTEL/2000/00272
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)
You can download news from our 'AMS News Agency'
Logon to our website and registar.
www.ashishmediaservices.blogspot.com
Contant No. :9247698676

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

రిపోర్టర్లు కావలెను...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.
- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్
సెల్: 9247698676

సంపుటి : 28 | సంచిక : 50 | హైదరాబాద్ | గురువారం, మార్చి 06, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12

## చంద్రబాబు మనుషులే రాష్ట్రాన్ని పాలిస్తున్నారు

- రేవంత్ రెడ్డికి చంద్రబాబును ప్రశ్నించే దమ్ము లేదు
- చంద్రబాబు చేతికింది మనుషులను తెలంగాణ సలహాదారుగా నియమించారు
- ఏపీకి పని చేసిన వ్యక్తిని తెలంగాణకు నియమిస్తే న్యాయం ఎలా జరుగుతుందని ప్రశ్న
- కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ వరప్రదాయిని అన్న హరీశ్ రావు
- కాళేశ్వరం ప్రాజెక్టు కుంగితే రంగనాయకసాగర్‌లోకి నీరు ఎలా వచ్చిందని ప్రశ్న



సిద్దిపేట

చంద్రబాబునాయుడి చేతికింది మనుషలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు తెలంగాణ రాష్ట్ర నీటి సలహాదారులుగా నియమించారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. 2014 నుండి 2019 వరకు చంద్రబాబు ఏపీ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆ రాష్ట్రానికి నీటి పారుదల కార్యదర్శిగా ఉన్న వ్యక్తిని ఈరోజు తెలంగాణకు సలహాదారుగా నియమిస్తే మనకు న్యాయం ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. ఆయన సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండలం చంద్లపూర్‌లోని రంగనాయకసాగర్ ప్రాజెక్టును పరిశీలించారు. - మిగతా3లో



## రాహుల్ గాంధీకి కోర్టు రూ.200 జరిమానా..

- స్వాతంత్ర్య సమరయోధుడు వీర్‌సావర్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను రాహుల్‌పై పరువు నష్టం దావా కేసు
- లక్నోలోని అడిషనల్ చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ముందు హాజరు కావాల్సి ఉంది.
- కానీ రాహుల్ కోర్టు విచారణకు గైర్హాజరయ్యారు.
- ఏప్రిల్ 14న కోర్టు విచారణకు తప్పని సరిగా హాజరు కావాల్సిందేనని ఆదేశాలు

## ప్రతిపక్షం కమలమేనా?

- బీజేపీకి అంతర్గతంగా బీఆర్ఎస్ మద్దతు ఇచ్చినట్టేనా?
- బీఆర్ఎస్ కోట క్రమంగా బద్దలువుతున్నట్లేనా?
- కరీంనగర్ టీచర్స్ ఎమ్మెల్సీల్లో బీజేపీ మద్దతుదారు మల్క కొమరయ్య గెలిచారు.
- ఎమ్మెల్సీ ఎన్నికల ముందు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బీఆర్ఎస్ కీలక నేతలు సమావేశాలు నిర్వహించారు
- తమ ఓటు బ్యాంకు ఈసారి బీజేపీకి వేయాలని సంకేతాలు ఇచ్చారనే వాదనలు సైతం లేకపోలేదు
- ఈ క్రమంలో బీజేపీ గెలిచిందని మరోవైపు వినిపిస్తున్నమాట.



హైదరాబాద్

తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏం జరిగింది? రాబోయే రోజుల్లో రాజకీయ పరిణామాలు ఏ విధంగా ఉండబోతున్నాయి? బీజేపీకి అంతర్గతంగా బీఆర్ఎస్ మద్దతు ఇచ్చినట్టేనా? ఈ ఎన్నికల్లో బోర్లా పడిందెవరు? బీఆర్ఎస్ కోట క్రమంగా బద్దలువుతున్నట్లేనా? అవుననే సంకేతాలు ఆ పార్టీ నేతల నుంచి బలంగా వినిపిస్తున్నాయి. తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు దాదాపుగా వెలువడ్డాయి. కరీంనగర్ టీచర్స్ ఎమ్మెల్సీల్లో బీజేపీ మద్దతుదారు మల్క కొమరయ్య గెలిచారు. దీంతో ఆ పార్టీ నేతలు ఫుల్‌ఖుషీగా ఉన్నారు. బీజేపీ గెలుపు తర్వాత మీడియా - మిగతా3లో

## మళ్లీ వార్తల్లోకి బోఫోర్స్ కేసు

- కుంభకోణం రూ.64 కోట్లు..
- దర్యాప్తుకు రూ.250 కోట్లు..
- బోఫోర్స్ లంచం కుంభకోణం దర్యాప్తులో ఇది కొత్త మలుపు
- దర్యాప్తు పునఃప్రారంభించేందుకు సీబీఐ రంగం సిద్ధం
- తాజాగా, మైఖేల్ హెర్ష్‌మన్ నుంచి సాక్ష్యం సేకరించేందుకు కీలక ముందడుగు



## మంత్రి కొండా సురేఖపై సోనియా గాంధీ ప్రశంసలు

- కొండా సురేఖకు సోనియా గాంధీ లేఖ..
- 42 ఏళ్ల తర్వాత ప్రత్యేక సురేఖ ప్రత్యేక చొరవతో కాళేశ్వరం ఆలయంలో మహా కుంభాభిషేకం
- మహా కుంభాభిషేకం ఘనంగా నిర్వహించడం హర్షణీమంటూ మంత్రికి సోనియా లేఖ
- తనకు త్రివేణి సంగమం పవిత్ర జలాలను, ప్రసాదాన్ని పంపించినందుకు ధన్యవాదాలు



## మీనాక్షి మార్క్

- ఇక తెలంగాణలో ఆమె చెప్పిందే రూల్
- అనుబంధ సంఘాల ఛైర్మన్లు, అధ్యక్షులతో భేటీ
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగే సమీక్షలకు.. ఆయా పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీలు, ఇతర ముఖ్యనేతలందరూ రావాలని ఇప్పటికే ఆహ్వానాలు
- పదేళ్లు పార్టీలో ఉన్నవారి లిస్ట్ కోరిన ఇన్‌చార్జ్ మీనాక్షి. మొదటి నుంచి పార్టీలో ఉన్నవారికే ప్రాధాన్యత





తెలంగాణ ఏఐసీసీ ఇంఛార్జ్‌గా మీనాక్షి నటరాజన్ ఇటీవల బాధ్యతలు తీసుకున్న విషయం తెలిసిందే. గాంధీభవన్‌లో అనుబంధ సంఘాల ఛైర్మన్లు, అధ్యక్షులతో ఇవాళ ఆమె భేటీ అయ్యారు. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ భేటీ జరిగింది. భేటీలో రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితులు, ముఖ్యమైన అంశాల గురించి మీనాక్షి నటరాజన్ పార్టీ నేతలతో చర్చించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నేతలు తమ పనితీరు నివేదకలను ఏఐసీ?సీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ కి సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పార్టీ నేతలకు మీనాక్షి నటరాజన్ దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ నేతలు ఎలాంటి నివేదికలు ఇవ్వకపోయినా ఎవరి పనితీరు ఏంటి అని..? తనకు తెలుసునని చెప్పారు. పని చేస్తుంది ఎవరు..? యాక్టింగ్ చేస్తుంది ఎవరు..? అనేది కూడా తనకు తెలుసని అన్నారు. కీలక నేతలు పార్టీ కోసం సమయం ఇవ్వాలని మీనాక్షి నటరాజన్ ఆదేశాలు జారీ చేశారు.పార్టీలో ఏం నడుస్తున్నా.. అంతర్గత విషయాలు బయట చర్చ చేయొద్దని హెచ్చరించారు.

హైదరాబాద్

ఏఐసీసీ కొత్త ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్టీ పనితీరుపై సమీక్షలు నిర్వహించనున్నారు. ఒక్కో లోక్‌సభ నియోజకవర్గ స్థాయిలో పార్టీ పనితీరును తెలుసుకునేందుకు గాంధీభవన్‌లో 4వ తేదీ నుంచి సమీక్షలు నిర్వహించారు. తొలుత మంగళవారం మెదక్, మల్కాజిగిరి పూర్తి చేయగా రెండో రోజు బుధవారం కరీంనగర్, ఆదిలాబాద్ లోక్‌సభ నియోజకవర్గాల నేతలందరితో సమీక్షించారు. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగే సమీక్షలకు.. ఆయా పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని - మిగతా3లో

## సంపాదకీయం

### సవాళ్ల మధ్య సాగేనా అభివృద్ధి?

భారత్‌కు స్వాతంత్ర్యం లభించి 2047 కు వందేళ్ల పూర్తయ్యే నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలంటే రాష్ట్రాలు, కేంద్రం పరస్పర అవగాహన సమన్వయంతో వ్యవహరిస్తేనే లక్ష్యాలను సాధించగలం. ఆంధ్రప్రదేశ్‌కు 972 కి.మీ విస్తారమైన సముద్ర తీరం ఉండటం ఓ వరం. మౌలిక సదుపాయాలను వృద్ధి చేస్తూ, భారత ప్రభుత్వ సాగరమాల పథకం కింద విశాఖపట్నం, కాకినాడ, మచిలీపట్నం, రామాయంపేట, నిజాం పట్నం, కృష్ణపట్నం రేవులను ఇతోధికంగా అభివృద్ధి చేసి ఉత్పత్తి కేంద్రాలతో అనుసంధానించి గరిష్ఠ ప్రయోజనం పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం గట్టి ప్రయత్నాలు చేయాలి. సోదర తెలుగు రాష్ట్రం తెలంగాణకు సముద్రతీరం లేనందున మచిలీపట్నం తదితర రేవులను తెలంగాణ సహకారంతో ఉభయ తారకంగా అభివృద్ధి చేయడానికి గల అవకాశాలను పరిశీలించాలి. నవ్యాంధ్రను అభివృద్ధి పథంలో నడిపేందుకు తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం 2025- 26 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన రూ. 3,22,359 కోట్ల బడ్జెట్ భారీగా కనిపిస్తున్నా అమలుకు అవసరమైన వనరుల కొరత వెన్నాడుతోంది. సంక్షేమం, అభివృద్ధి మధ్య సమతుల్యత పాటిస్తూ ఎన్నికల హామీల అమలుకుప్రాధాన్యమిస్తామని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శాసనసభలో చెప్పినా రాష్ట్ర సొంత ఆదాయం అంతంత మాత్రంగానే ఉన్నందున, నిధుల సమీకరణకు చేసే ప్రయత్నాలు సఫలం కాకపోతే బాహుబలి బడ్జెట్ పూర్తిగా అమలు కావడం సందేహాస్పదమే. అప్పులు, వడ్డీలకే రూ. 60 వేల కోట్లు చెల్లించవలసి ఉంటుంది. కార్పొరేషన్ల రుణాలు అదనం. నరేంద్ర మోడీ నాయకత్వంలోని జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్‌డిఎ) ప్రభుత్వంకూడా గత 11 ఏళ్ళ ఏలుబడిలో ఎడాపెడా రుణాలు దూసి తెచ్చి అప్పుల భారతాన్ని మిగిల్చింది. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అదే బాటలో నడుస్తూ అప్పులపై ఆధారపడిన భారీ బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టింది. ఈ బడ్జెట్ ప్రతిపాదనలు అమలు చేయాలంటే లక్ష కోట్లకు పైగా రుణాలు తీసుకోక తప్పదని అంచనా. ఆర్థిక మంత్రి ఈ అంశాన్ని చెప్పకనే చెప్పారు. జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో దొరికిన చోటల్లా అప్పులు తెచ్చి సాగించిన విధ్వంసం నుండి రాష్ట్రాన్ని గట్టెక్కించడం, పునర్నిర్మాణం కూటమికి కత్తిమీద సామేనని భావిస్తున్నారు. స్వర్ణాంధ్ర -2047 దార్శనిక పత్రంలో పేర్కొన్న లక్ష్యాల సాధనకు కూటమి ప్రభుత్వ తొలి బడ్జెట్ పునాది వంటిదే. 95 కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు నిలిపివేయడం వల్ల రూ. 40 వేల కోట్లు కోల్పోవలసి వచ్చింది. కేంద్ర ప్రాయోజిత పథకాలకు దీటుగా నిధులు కేటాయించకపోవడం, కేంద్ర నిధులను మళ్లించడం వల్ల నవ్యాంధ్రకు రావలసిన లబ్ధి చేకూరలేదు. మూలధన చెల్లింపులు రూ. 24,430 కోట్లు కాగా, మూలధన వసూళ్లు రూ. 1,04,382 కోట్లు. కాగా రెవెన్యూ వసూళు రూ. 2,17,976 కోట్లు, చెల్లింపులు రూ. 2,51,162 కోట్లు. ద్రవ్యలోటు రూ. 79,926 కోట్లు, రెవెన్యూ లోటు రూ. 33,185 కోట్లు. ఈ అంతరం ఆందోళన కలిగించేదే. ఇప్పటికే భారీ రుణభారంతో తల్లడిల్లుతున్న ఆంధ్రప్రదేశ్‌కు కొత్త అప్పులు తేవడం మరింత భారమే. అయినా రాజకీయ పార్టీలు ఎన్నికలలో గెలవడానికి పోటాపోటీగా అలవిగాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చాయి. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆ హామీలను అమలు చేసి తీరవలసిందే. మార్కెట్ నుండి, ఆర్థిక సంస్థల నుండి భారీగా అప్పులు చేయక తప్పదు. ప్రతిపాదిత రూ. 40,635 కోట్ల మూలధన వ్యయం నిధుల కొరత దృష్ట్యా ఏ మేరకు సాధ్యమో వేచిచూడాల్సిందే. రాష్ట్రానికి కీలకమైన సేద్యపు రంగాన్ని రూ. 48,341 కోట్ల బడ్జెట్‌తో మెరుగుపరచాలని ప్రతిపాదించారు. జగన్ ప్రభుత్వం పట్టించుకోని బిందు, తుంపర సేద్యానికి కూటమి ప్రభుత్వం మళ్ళీ సబ్సిడీలను పునరుద్ధరించడం పూలు, పండ్ల తోటలు, ఇతర ఉద్యాన పంటల అధికోత్పత్తికి, పండ్ల ఎగుమతులకు తోడ్పడగలదు. ఇటీవల అనంతపురం నుండి ప్రత్యేక రైలులో విదేశాలకు ముంబై ద్వారా అరటిపండ్లు ఎగుమతి చేశారు. సరైన అరటి మొక్కలు రాష్ట్రంలోనే రైతులకు సరఫరా చేస్తే పండ్ల ఉత్పత్తిని పెంచి ఎగుమతుల ద్వారా విదేశీ మారకద్రవ్యం ఆర్జనకు తోడ్పడగలరు. కొన్ని హైదరాబాద్ కంపెనీలు వైరస్ సోకిన అరటి పిలకలను సరఫరా చేయడం వల్ల అరటి గెలలు కోతకు ముందే నేలకూలి రైతులు లక్షల్లో నష్టపోయారు. నకిలీ రోగగ్రస్త మొక్కల కంపెనీలపై ఉద్యాన, వ్యవసాయ అధికారులు తగు నిఘా వుంచి అన్నదాతలను నష్టాల బారినుండి కాపాడాలి. బడ్జెట్‌లో వివిధ సంక్షేమానికి రూ. 33,260 కోట్లు, వైద్య ఆరోగ్యశాఖలకు రూ. 19,265 కోట్లు, సాంఘిక సంక్షేమానికి రూ. 10,909 కోట్లు, రవాణా శాఖకు రూ. 8,785 కోట్లు, పురపాలక పట్టణాభివృద్ధి శాఖలకు రూ. 13,862 కోట్లు, ఇంధన శాఖకు రూ. 13,600 కోట్లు, పాఠశాల విద్యకు రూ. 31,806 కోట్లు కేటాయించారు. ఇదంతా అంకెల గారడీ అని ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. సంపద సృష్టించి అభివృద్ధి ఫలాలను పేదలకు అందించి రాష్ట్ర స్థూలఉత్పత్తి (జీఎస్‌డీపీ)ని 2047 నాటికి రూ. 2.4 లక్షల కోట్లకు పెంచాలనే బృహత్ లక్ష్యం అమలుకు ఎన్నో అవరోధాలున్నాయి.

ఇందుకు కేంద్రం, వివిధ సంస్థలు, అంతర్జాతీయ సహాయ సహకారాలతో నవ్యాంధ్రలో సేద్యం, పరిశ్రమలు, ఐటీ, ఫార్మా, సేవ, శాస్త్ర, విజ్ఞాన సాంకేతిక రంగాలను ఉత్తేజితం చేసి, ప్రోత్సాహకాల ద్వారా ఉద్యోగ, ఉపాధి కల్పనను మెరుగు పరచాలి. భారత్‌కు స్వాతంత్ర్యం లభించి 2047 కు వందేళ్ల పూర్తయ్యే నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలంటే రాష్ట్రాలు, కేంద్రం పరస్పర అవగాహన సమన్వయంతో వ్యవహరిస్తేనే లక్ష్యాలను సాధించగలం. ఆంధ్రప్రదేశ్‌కు 972 కి.మీ విస్తారమైన సముద్ర తీరం ఉండటం ఓ వరం. మౌలిక సదుపాయాలను వృద్ధి చేస్తూ, భారత ప్రభుత్వ సాగరమాల పథకం కింద విశాఖపట్నం, కాకినాడ, మచిలీపట్నం, రామాయంపేట, నిజాం పట్నం, కృష్ణపట్నం రేవులను ఇతోధికంగా అభివృద్ధి చేసి ఉత్పత్తి కేంద్రాలతో అనుసంధానించి గరిష్ఠ ప్రయోజనం పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం గట్టి ప్రయత్నాలు చేయాలి. సోదర తెలుగు రాష్ట్రం తెలంగాణకు సముద్రతీరం లేనందున మచిలీపట్నం తదితర రేవులను తెలంగాణ సహకారంతో ఉభయ తారకంగా అభివృద్ధి చేయడానికి గల అవకాశాలను పరిశీలించాలి. భారత ప్రభుత్వ ప్రాయోజిత జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రజలకు రక్షిత మంచినీటి సరఫరా కోసం జలజీవన్ మిషన్ అనే ఉదాత్త కార్యక్రమం ప్రారంభించింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లైనా ఇప్పటికీ రక్షిత మంచినీరు సరఫరా లేని గ్రామాలెన్నో ఉన్నాయి. ప్రస్తుతం ఎండలు మండుతున్నాయి. జలజీవన్‌కు బడ్జెట్‌లో రూ. 2800 కోట్లు కేటాయించినా మారుమూల ప్రాంతాలకు సైతం నీరందించాలనే ఆర్థిక మంత్రి కేశవ్ ప్రయత్నం హర్షణీయం. రాష్ట్రానికి జీవనాడి పోలవరం ప్రాజెక్టుకు బడ్జెట్‌లో రూ. 6 వేల కోట్లు కేటాయించడం సరైనదే. కేంద్ర ప్రభుత్వం పోలవరంను జాతీయ ప్రాజెక్టుగా గుర్తించినందున వచ్చే మూడేళ్ళలో పూర్తి చేసి గరిష్ఠ ప్రయోజనాన్ని ప్రజలకు అందించాలి. నిర్వాసితులకు సహాయ పునరావాసానికికేంద్రం నుండి గరిష్ఠంగా నిధులు రాబట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం గట్టి కృషి చేయాలి. వెనుకబడిన కరవు ప్రాంతాలలో నీటి పారుదల ప్రాజెక్టుల పూర్తికి ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ప్రతి ఇంటిలో బడికి వెళ్ళే ప్రతి బాలబాలికలకు తల్లికి వందనం పథకం కింద ఒక్కొక్కరికి రూ. 15 వేలు ఇవ్వడానికి బడ్జెట్‌లో రూ. 9,407 కోట్లు, ఆరుగాలం కష్టించి పని చేసే రైతన్నలకు అన్నదాతా సుఖీభవ పథకం క్రింద ప్రధాని కిసాన్ సమ్మాన్ నిధి కింద కేంద్రం ఇచ్చే రూ. 6 వేలతోపాటు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ. 14 వేలు ఇవ్వడానికి బడ్జెట్‌లో రూ. 9407 కోట్లు కేటాయించడం ఆహ్వానించదగినదే. నేటి బాలలే రేపటి పౌరులు గనుక సంపూర్ణ అక్షరాస్యత సాధనకు తల్లికి వందనం ఎంతో మేలు చేస్తుంది. రాష్ట్రంలో ఇంజనీరింగ్ కళాశాలలు, ఐటీఐ, పాలిటెక్నిక్‌లు, ఇతర సాంకేతిక సంస్థలను అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా సమీకరించి, కృత్రిమ మేధ, ఇతర ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తే ప్రపంచంలో వారు ఎక్కడైనా రాణించి దేశ ప్రతిష్ట పెంచుతూ స్వయం ఉపాధి పొందగలరు. మన పల్లె సీమల్లో ప్రజల ఆదాయాలు పెరగాలంటే పాడి పశువులు, కోళ్లు, గొర్రెలు, మేకల పెంపకాన్ని ప్రోత్సహించి ఉపాధికి తోడ్పడాలి. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం, గ్రామీణ రోడ్ల నిర్మాణం వంటి కేంద్ర పథకాలను గరిష్ఠంగా ఉపయోగించుకోవాలి. కేంద్రం నుండి పంచాయతీరాజ్ నిధులను రాబట్టి గ్రామసీమల రూపురేఖలు మార్చడానికి ఉపముఖ్యమంత్రి కేంద్రంతో ఎప్పటికప్పుడు సంప్రదిస్తూ నిధులను రాబట్టాలి. రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణ, నదులు, కాలువలు, చెరువుల ఆక్రమణలు తొలగించి వాటిని పరిశుభ్రంగా ఉంచే కార్యక్రమాలను ప్రజా భాగస్వామ్యంతో చేపట్టాలి.

# అఖండ మహిమాన్వితుడు శ్రీ గురు రాఘవేంద్రుడు



పూజ్యాయ రాఘవేంద్రాయ/సత్యధర్మ రతాయచ/భజతాం కల్పవృక్షాయ/ నమతాం కామధేనవే. శ్రీ గురు రాఘవేంద్ర స్వామి (1595-1671) హిందూ మత ద్వైత సిద్ధాంతానికి సంబంధించిన ఒక ప్రముఖమైన గురువు. 16వ శతాబ్దంలో జీవించారు. ఆయన వైష్ణవాన్ని (విష్ణువుని కొలిచే సిద్ధాంతం) అనునయించారు, మధ్వాచార్యులు బోధించిన ద్వైతాన్ని అవలంబించారు. ఆయనను శిష్యగణం ప్రహ్లాదుడి అవతారంగా భావిస్తారు. మంత్రాలయంలో వెలసిన శ్రీ రాఘవేంద్ర తీర్థులు భక్త కోటికి కష్టాలు కడ తేరుస్తూ మంత్రాలయం మహర్షిగా భక్తుల పూజలు అందు కుంటున్నారు. మంత్రాలయ ఋషి రాఘవేంద్రులు మానవ కళ్యాణం కోసం వెలిసిన మహిమాన్విత మహనీయుడు శ్రీరాయలు. భక్తులు రాఘవేంద్ర స్వామిని శ్రీరాయలు అని పిలుచు కుంటారు. తమిళ నాడు లోని కుంభకోణం మధ్వ మఠాన్ని 1624 నుండి 1636 వరకూ మఠాధిపతిగా పాలించి ఆపై ఉత్తరానికి యాత్రలు చేసారు. ఆయన శ్రీమూల రాముడి, శ్రీ పంచముఖ ముఖ్య ప్రాణదేవరు (పంచముఖ హనుమంతుడు) యొక్క పరమ భక్తులు. పంచ ముఖిలో తపస్సు చేశారు. పంచ ముఖ హనుమంతుణ్ణి దర్శించారు.(హనుమంతుని పంచముఖ దర్శనం శ్రీరామ చంద్రులు తర్వాత దర్శించినది శ్రీ రాఘవేంద్ర తీర్థులు మాత్రమే) మంత్రాలయంలో తన మఠాన్ని స్థాపించారు. అక్కడే జీవ సమాధి పొందారు. శ్రీ రామవేంద్ర తీర్థ స్వామి విలక్షణ ప్రతిభగల, అద్భుత మహిమలు నెఱపిన మహ నీయుడు. ఆయన తుంగ భద్ర తీరమునందు మంత్రాల యము అను ప్రదేశములో శ్రావణ బహుళ ద్వితీయ నాడు (క్రీ.శ.1671) బృందావనములో ప్రవేశించారు. ఆ దినాన్ని స్వామి ఆరాధనా దినంగా జరుపు కుంటారు. రాఘవేంద్ర తీర్థస్వామి అన్నది ఆ వ్యక్తి సన్యాసాశ్రమపు నామము. పూర్వాశ్రమంలో ఆయన పేరు వెంకట భట్టు. తండ్రి పేరు వీర కృష్ణ భట్టు. తల్లి పేరు గోపమ్మ, ఆ దంపతులకు అతను చివరి కొడుకు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తుడైన వెంకటభట్టు చాలా తెలివైన వాడు. సంస్కృతంలో, కావ్యములు వేదాలు, మీమాంస మున్నగునవి ఆయన మధురకు చెందిన శ్రీలక్ష్మీ నరసింహాచారి వద్ద చదువు కున్నారు. తాత శ్రీకృష్ణ దేవరాయల ఆస్థాన వైణికుడిగా వుండేవారు. వెంకట నాథుడి బాల్యం లోనే తల్లిదండ్రులు గతించారు. బావగారైన లక్ష్మీనారాయణ చేర దీశారు. బావ పెంపకంలోనే వెంకట నాథుడు సర్వశాస్త్ర పారంగతు డయ్యారు. విద్యాభ్యాసానంతరము సరస్వతి బాయిని వివాహం చేసుకుని, పేదరికం కారణంగా, తన కాపురాన్ని కుంభ కోణమునకు మార్చారు. అక్కడ శ్రీ మధ్వాచార మత గురువులలో ఒకరైన శ్రీ సుధీంద్ర తీర్థ స్వామి వారికి శిష్యుడయ్యారు. గురువు చెప్పగా శిష్యుడు వ్యాఖ్య వ్రాస్తూ ఉంటూ ఉండేవారు. ఒకనాడు ఒక ఘటం గురువుకే విడివడలేదు. ఆలోచించి రేపు చెబుతానని గురువు ఆనాటికి పాఠం చూపించారు. ఆ రాత్రి శిష్యుడు గురువుకు సందేహం వచ్చిన ఘట్టానికి సంబంధించిన వ్యాఖ్య తాను రచించి మరీ నిద్రపోయారు. మరునాడు గురువు శిష్యుని ఎంతగానో పొగడి, ఇతర శిష్యుల సమక్షంలో 'పరిమళ ఆచార్య అను బిరుదం ఇచ్చారు. కొన్నాళ్లకు శ్రీ సుధీంద్ర తీర్థ స్వామికి జబ్బు చేయగా, తనకు అవసాన కాలం సమీపించిన విషయం తెలుసుకుని, తన అనంతరం మధ్వ పీఠం నడవ డానికి వెంకట భట్టే తగిన వాడని నిర్ణయించారు. ఆజ్ఞాపూర్వకంగా గురువు చెప్పినది శిష్యుడు విన్నా, తనకు నడి వయస్సు భార్య యువతి, ముక్కు పచ్చలారని, ముద్దు కుమారుని కలిగి ఉన్న పరిస్థితులలో విచారించి, భగవత్ కైంకర్యంనకే తన భవిష్య జీవితాన్ని అంకితం చేయడానికి కృత నిశ్చయు డయ్యారు. సుధీంద్రులు వెంకట నాథుని తంజావూరు చెంతగల హనుమంత పురం లోని తన ఆశ్రమానికి తీసుకునిపోయి శాస్త్రోక్తంగా సన్యాస దీక్షనిచ్చి పీఠాధిపత్యం అప్పగించారు. దీక్షానామం "శ్రీ రాఘవేంద్ర తీర్థస్వామి" అనే పేరు స్వీకరించారు. కొద్ది కాలానికి అనంతరం సుధీంద్ర తీర్థస్వామి తనువు చాలించారు. శ్రీ రాఘవేంద్రుడు పీఠ అధిపతి అయ్యారు. ఆయన ప్రహ్లాదుని అపరావతారమని, అందువలన యెన్నో యోగ మహిమలు నెరపగలు గతున్నారని ప్రఖ్యాతి కలిగింది. కాలక్రమాన రాఘవేంద్ర స్వామి వృద్ధుడయ్యారు. భౌతిక కాయం బృందావనంలో ప్రవేశింప వలసిన కాలం వచ్చిందని తెలుసు కున్నారు. ప్రహ్లాదుడు యాగం చేయడం చేత పవిత్రత కూర్చుకున్నదని ప్రఖ్యాతి గల మాంచాలి అనే గ్రామాన్ని స్వామి తన బృందావన స్థానంగా ఎంచుకున్నారు. ఆ గ్రామం తుంగ భద్ర తీరాన ఆదోని తాలూకా ఉత్తరపు కొనను ఉన్నది. గ్రామ దేవత పేరు మాంచాలమ్మ. మాంచాలమ్మ ఆలయాన్ని పట్టి ఆ ఊరికి మాంచాలి అనే పేరు వచ్చింది. స్వామి బృందావనం వెళ్ళాక, అక్కడికి వెళ్లిన రోగులు కుష్టు, మూగ, గుడ్డి మున్నగు దారుణ వ్యాధులతో బాధపడే వారు. మంత్ర ముగ్ధులయి రోగ నిర్ముక్తులు అవుతూ ఉండడం వల్ల దానికి మంత్రాలయం అనే పేరు వచ్చింది. ఆ గ్రామాన్ని నవాబు సిద్ధి మస్సానెత్‌ఖాన్, స్వామికి (మద్రాస్ డిస్ట్రిక్ట్ గెజిటీర్ పునర్ముద్రణ 1916 చాప్టర్ 15 ఆదోని తాలూకా పేజీ 213) శ్రోత్రియంగా ఇచ్చారు. మద్రాసు గవర్నర్ థామస్ మన్రోకు రాఘవేంద స్వామి చూపిన అద్భుతాలు బళ్లారి జిల్లా గెజిటీర్‌లో చూడవచ్చు. అలా రాఘవేంద్రుల యశశ్చంద్రికలు దశదిశలా పాకాయి. వెంకన్న పంతులు విశేష ధనం వెచ్చించి అక్కడ స్వామి బృందావనానికి ఏర్పాట్లు చేసి గుళ్లు గోపురాలు కట్టించారు. రాఘవేంద్రస్వామి సంగీతంలో కూడా నిష్ణాతులే, ఆయన కాలంలో ఆయనో గొప్ప వైణికుడు కూడా. గురువు తరువాత మఠం బాధ్యత లు స్వీకరించి ఆపై దక్షిణ భారత దేశమంతా విజయం చేయటానికి వెళ్లి వచ్చి, మార్గంలో ఎన్నో అద్భుతాలను తన శిష్య బృందానికి చూపిస్తూ మధ్వప్రోక్త ద్వైత సిద్ధాంతానికి బాగా ప్రచారం చేసారు. అసమాన శేముషీ దురంధరుడైన రాఘవేంద్రు నికి టిప్పణాచార్య చక్రవర్తిగా బిరుదు లభించింది. వ్యాకరణ శాస్త్రం లో ఆయన ప్రజ్ఞా పాటవా లకు మెచ్చి మహా భాష్యకార బిరుదంతో సన్మానించారు. ఆయన స్వతంత్ర రచనల్లో జైమిని పూర్వ మీమాంస సూత్రాలకు రాసిన భాష్యం భట్ట సంగ్రహం భారతీయ తత్వశాస్త్రానికి అపు రూపమైన కానుక. వివిధ భాషలకు సులభంగా వ్యాఖ్యానాలు రచించి మధ్వ సిద్ధాంత ఔన్నత్యాన్ని ప్రతిపాదించారు. ఐతరేయోపనిషత్తు మినహా తొమ్మిది ప్రధాన ఉపనిషత్తులకు వ్యాఖ్యానాలు రచించారు. 1671 లో తన శిష్యబృందంతో రాబోయే 800 సంవత్సరాలు జీవించే ఉంటానని చెప్పి మంత్రాలయంలో జీవ సమాధి పొందడానికి సంసిద్ధుడైనాడు. క్రీస్తుకు 1671 వ సంవత్సరం శ్రావణ బహుళ ద్వితీయ గురువారం నాడు శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావనంలో ప్రవేశించారు. వేదమంత్ర పఠనం జరుగుతూ ఉండగా స్వామి అందులో కూర్చున్నారు. అక్కడ చేరిన వేలకొలది భక్తులు హరినామ కీర్తన సాగిస్తూ ఉండగా స్వామి నైమిత్తికాలు పూర్తి చేసుకుని శుచియై చేతిలో వీణను పట్టుకుని సమాధిలో ప్రవేశించారు. శ్వాసని నిలిపివేసి మనోలయం చేశారు. గండకీ నది నుంచి తెప్పించిన 1200 సాలిగ్రామాలతో బృందావన సమాధిని మూసి వేశారు. సమాధి గతుడైన తర్వాత ఆయన చూపిన మహిమలు, చేసిన అద్భుతాలు కోకొల్లలు. 700 సంవత్సరాలు సూక్ష్మరూపంలో బృందావనంలో ఉండి తన భక్తులను అనుగ్రహి స్తానని ఆయన ప్రకటన చేశారు. శ్రీరాఘవేంద్రులు జ్ఞాన సంపన్నుడు, సిద్ధ పురుషుడు. మంత్రాలయం లోని బృందావన సన్నిధానంలో భక్తులు పొందే శాంతి సంతృప్తుల మాటల కందనివి. అలజడి, అశాంతి, ఆందోళనలతో నిండిన నేటి నాగరిక సమాజానికి అటువంటి సత్పురుషుల సాహి త్యం, సాన్నిహిత్యం, సాన్నిధ్యం ఎంతో అవసరం. అది నిరంతరం వెలిగే అఖండ జ్యోతి. బ్రతికి ఉండగా జరిపిన అద్భుత మహిమలు స్వామి బృందావనంలో ప్రవేశించాక కూడా చేస్తూ వచ్చారు. చేస్తూరావడం చేతనే మంత్రాల యంలో శ్రావణ బహుళ ద్వితీయ ఏటేట గొప్ప తీర్థదినమై వరలుతూ ఉంది. మధ్వమత స్థులేకాక లింగాయతులు మున్నగు భిన్న మతస్థులు కూడా ఈ తీర్థానికి విశేషంగా వస్తారు. తీర్థం మూడు రోజులు సాగుతుంది. స్వామి తీర్థంతో పాటు గ్రామదేవత సంబరం కూడా సాగుతోంది. మహిమాన్వితు లైన రాఘవేంద్ర స్వామి జయంతి వేడుకలు ఆరు రోజుల పాటు సంప్రదాయ రీతిలో నిర్వహించడం సాంప్రదాయం. 404వ పట్టాభిషేకం, మార్చి6వ తేదీ రాఘవేంద్ర స్వామి 430వ జన్మదినం సందర్భంగా మూల బృందావనానికి పంచా మృతం అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించ నున్నారు.

## సూర్యరాయాంధ్ర నిఘంటు నిర్మాత

రావు వేంకటకుమార మహీపతి సూర్యారావు పిఠాపురం సంస్థానా న్ని పరిపాలించిన వారిలో చివరి వాడు. సాహిత్య చక్రవర్తి, కళా ప్రపూర్ణ, సాహిత్య పోషకులు, డాక్టర్ రావు వేంకటకుమార మహీపతి సూర్యారావు బహద్దర్ 1907-1948 పిఠాపురం సంస్థానా ధీదులుగా ప్రసిద్ధులు. ఆయన 1885, అక్టోబర్, 5 న మంగాయమ్మ, రావు వేంకట మహీపతి గంగాధర రామారావు దంపతులకు జన్మించాడు. ఐదు సంవత్సరాల వయసు వచ్చే సమయానికి తండ్రి మరణించాడు. అప్పుడు గంగాధర రామారావు దత్తపుత్రుడు వారసు డు కాదని, రాజ్యాధికారం తనదే అని కోర్టుకు ఎక్కాడు. ఈ వ్యాజ్యం ఎక్కువ రోజులు నడిచి చివరకు విజయలక్ష్మి ఆయననే వరించింది. ఈ వ్యాజ్యం కోర్టులో ఉన్నంత కాలం, అనంతరం ఆయన మైనారి టీ తీరేవరకు ఈ సంస్థానం కోర్ట్ ఆఫ్ వార్డ్స్ అధీనంలో ఉంది. ఈ సమయంలో ఆయన మద్రాసు లోని న్యూయింగ్టన్ కళాశాలలో ఉండి విద్యాభ్యాసం చేశాడు. ఈ సమయంలోనే సంస్కృతం, తెలు గు, కన్నడం, తమిళం, ఆంగ్ల భాష లను నేర్చుకుని ఈ ఐదు భాషలలో ఉత్తమ గ్రంథాలను పఠించాడు. తెలుగు, ఇంగ్లీషు భాషలలో కవిత్వం చెప్పగలిగే నేర్పును సంపా దించాడు. తర్వాత నూజివీడు సంస్థానాధిపతియైన రాజా వెంకట రంగయ్యప్పారావు ప్రథమ పుత్రిక అయిన ఆండాళమ్మను 1906, ఏప్రిల్ 2 న వివాహం చేసుకున్నాడు. వంశాచారమును బట్టి ఆండాళమ్మ అత్తింటికి వచ్చిన వెంటనే చిన్నమాంబా దేవిగా తన పేరును మార్చుకున్నది. తర్వాత 1907, ఫిబ్రవరి 19 న పిఠాపురం సంస్థానపు సింహాసనాన్ని అధిష్టిం చాడు. 1948లో సంస్థానాలు, జమీందారీ వ్యవస్థ రద్దయ్యే వరకు ఇతడు పిఠాపురం మహారాజుగా వెలుగొందాడు. ఆయనకు చిన్న మాంబా దేవి ద్వారా మొదట 1910లో గంగాధర రామారావు అనే పుత్రుడు జన్మించాడు. తర్వాత వారికి సూర్యారావు అనే కుమారుడు, మంగయమ్మ, భావ యమ్మ, సీతాదేవి, కమలాదేవి అనే కుమార్తెలు కలిగారు. ఆయన కుమార్తె సీతాదేవి బరోడా సంస్థానపు మహారాణి అయ్యింది. రాజా సూర్యారావు గారు 79 సంవత్స రాలు జీవించి 1964, మార్చి 6 వ తేదీన మరణించాడు. ఆయన తన తండ్రిచేత స్థాపించ బడిన పిఠాపురం హైస్కూలు, కాకినాడ కాలేజీలను అమితమైన ధనం వెచ్చించి అభివృద్ధి చేసి దక్షిణ ఆంధ్ర రాష్ట్రంలో అటువంటి విద్యాసంస్థలు మరొకటి లేదని పించాడు. కాకినాడ కాలేజీని ఫస్ట్ గ్రేడ్‌గా ఉద్ధరించి ఎన్నో భవనాలను కట్టించాడు. ఆ కాలేజీలో చదివే స్త్రీలకు, పేద విద్యార్థులకు ఉచితం గా చదువు చెప్పాడు. అంతే కాకుండా పట్టభద్రులై విదేశాలకు వెళ్లి, ఉన్నతవిద్య పొందగోరే వారికి సంపూర్ణ ధనసహాయం చేశాడు. పిఠాపురం హైస్కూలులో హరిజన విద్యార్థినీ విద్యార్థుల కోసం వసతి గృహాన్ని నెలకొల్పి దానికయ్యే వ్యయాన్ని అంతా తానే భరించా డు. వారికి ప్రైవేటు టీచర్లను కూడా ఏర్పరిచి అనేకమందిని వృద్ధిలోనికి తీసుకు వచ్చాడు. రాజమండ్రి లోని వీరేశలింగోన్నత పాఠశాల ఆయన పోషణతోనే నడిచింది. రఘుపతి వేంకటరత్నం నాయుడు ప్రేరణతో కాకినాడలో బ్రహ్మసమాజ ప్రార్థనా మందిరాన్ని, అనాథ శరణాల యాన్ని ఏర్పాటు చేశాడు. రాణీ చిన్నమాంబాదేవి కోరికపై కాకినాడ లేడీస్ క్లబ్‌కు 40 ఎకరాల స్థలాన్ని ఇచ్చాడు. రాణీ ఆధ్వర్యంలో పిఠా పురంలో ఘోషా స్కూలును నడిపాడు. 1920 ప్రాంతములో విశ్వకవి రవీంద్రనాథ టాగూరు పిఠాపురం సందర్శించి నప్పుడు ఇతడు సుమారు లక్షరూపాయలు పారితోషికంగా ఇచ్చాడు. ప్రాచ్య, పాశ్చాత్య విద్యలను సమదృష్టితో గౌరవించి వాటి అభివృద్ధికై ఎంతో ధనాన్ని వెచ్చించాడు. ఆయన ఔదార్యము తోనే తెలుగు దేశము లోని ఆనాటి ప్రతి సాహిత్య సంస్థ అభివృద్ధిని చెందింది. ఆంధ్ర భాషాభివర్ధినీ సమాజము, విజ్ఞాన చంద్రికా మండలి, ఆంధ్ర ప్రచారిణీ గ్రంథమాలలకు విశేషమైన ధన సహాయం చేశాడు. జయంతి రామయ్య స్థాపించిన ఆంధ్ర సాహిత్య పరిషత్తును ప్రోత్సహించి సూర్యరాయాంధ్ర నిఘంటువు నిర్మాణానికి కారకుడైనాడు. అంతే కాకుండా ఎన్నో ప్రాచీన గ్రంథాలను పరిషత్తు ద్వారా లక్షల రూపాయలు వెచ్చించి ముద్రించారు. ఆయన సాహిత్య ప్రపంచానికి చేసిన సేవ అంతా ఒక ఎత్తు, సూర్యరాయాంధ్ర నిఘంటు నిర్మాణానికి, ప్రచురణకు పాటుపడటం ఒక ఎత్తు. 1911, మే 12 న జరిగిన ఆంధ్ర సాహిత్య పరిషత్తు సభలో జయంతి రామయ్య పంతులు నిఘంటు నిర్మాణానికి చేసిన ప్రతిపాదన విని, ఆ నిఘంటు నిర్మాణానికయ్యే మొత్తం వ్యయం భరించడానికి సంసిద్ధుడైనాడు. ఆ ప్రకటనకు సభలోని వారంతా ఆనంద పడ్డారు. జయంతి రామయ్య ఆధ్వర్యంలో ప్రారంభమైన నిఘంటువుకు "శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు" అని నామకరణం చేశారు. ఈ నిఘంటు నిర్మాణానికి కాశీభట్ట సుబ్బయ్య శాస్త్రి, తంజనగరము తేవప్పెరు మాళ్ళయ్య, పురాణపండ మల్లయ్య శాస్త్రి, పేరి పాపయ్య శాస్త్రి, శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రి, కూచి నరసింహం, చర్ల నారాయణ శాస్త్రి, పిశుపాటి చిదంబర శాస్త్రి, వెంపరాల సూర్యనారాయణ శాస్త్రి, దర్భా సర్వేశ్వర శాస్త్రి, పిశుపాటి విశ్వేశ్వర శాస్త్రి, ప్రయాగ వేంకటరామ శాస్త్రి, అమలాపురపు విశ్వేశ్వర శాస్త్రి, బులుసు వేంకటే శ్వర్లు, చిలుకూరి వీరభద్ర శాస్త్రి, దువ్వూరి సూర్యనారాయణ శాస్త్రి, మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి, చెఱుకుపల్లి అప్పారాయ శాస్త్రి, ఇంద్రగంటి సూర్య నారాయణ శాస్త్రి, చిలుకూరి విశ్వనాథ శాస్త్రి, ఆకుండి వేంకట శాస్త్రి, ఓలేటి సూర్యనారాయణ శాస్త్రి, పాలెపు వెంకటరత్నం, సామవేదం శ్రీరామమూర్తి శాస్త్రి, పన్నాల వేంకటాద్రిభట్ట శర్మ, దివాకర్ల వేంకటావధాని మొదలైన పండితులు పాటుపడ్డారు. పిఠాపుర సంస్థాన చరిత్రలో రావు వేంకటకుమార మహీపతి సూర్యారావు కాలం స్వర్ణయుగంగా చెప్పుకోవచ్చు. ఆయన సంస్థానం లో ఆస్థాన పండితులుగా శ్రీపాద లక్ష్మీనరసింహ శాస్త్రి (తర్కశాస్త్రం), తాతా సుబ్బరాయ శాస్త్రి (వ్యాకరణం), చిలుకూరి నారాయణ శాస్త్రి, వేదుల సూర్యనారాయణ శాస్త్రి, గుదిమెళ్ల వేంకట రంగాచార్యులు (విశిష్టాద్వైతము), వడలి లక్ష్మీనారాయణ శాస్త్రి (వేదం), దెందుకూరి నరసింహ శాస్త్రి (వేదాంతం), తుమురాడ సంగమేశ్వర శాస్త్రి (సంగీతం) మొదలైన దిగ్దంతులు ఉండేవారు.

ఈ పండితుల సహకారంతో ఆయన ప్రతి యేటా పీఠికాపుర సంస్థాన విద్వత్పరీక్షల పేరుతో విజయ దశమి నవరాత్రి ఉత్సవాల సందర్భంలో శాస్త్ర పరీక్షలు నిర్వ హించి, ఉత్తీర్ణులైన వారిని కానుకల తో సత్కరించేవాడు. ప్రబంధ రచనలో కూడా పోటీలు నిర్వహించే వాడు. ఆనాటి సుప్రసిద్ధ పండితులు ఎందరో ఈ పరీక్షలలో బహూకృతులైనవారే. పానుగంటి లక్ష్మీనరసింహారావు, వేంకట రామకృష్ణ కవులు ఆయన ఆస్థాన కవులుగా ఉన్నారు.

## అవలక్షణాలు లేని తెలుగు నేర్పే సందేశాత్మక కథ

వాట్సాప్ పుణ్యమా అని దినమంతా సందేశ ప్రవాహం మనకి ఎదురొస్తుంది, పలకరిస్తుంది. శుభాకాంక్షలు, సుభాషితాలు, నీతి కథలు, రాజకీయ విశ్లేషణలు, సమాచార స్రవంతి మొదలైనవి. కానీ పరిమాణం పెరిగింది కానీ, ప్రమాణాలు పడిపోయాయి. అక్షరదోషాలు, వ్యాకరణదోషాలు మరియు ఇతర భాషాదోషాలు సామాన్యం అయిపోయాయి. అసత్య ప్రచారాలు మామూలు అయిపోయాయి. సాంకేతికత పెరిగి ఉద్దేశపూర్వకంగా అసత్యాల వంట వండి, నిజాలుగా భ్రమింపజేసే పటాల, చిత్రాలతో సందేశాలు చికాకు తెప్పించే బెడదగా మారాయి. తప్పులు లేకుండా వ్రాసిన సందేశాలు గగనం అయిపోయాయి. కొన్ని సందేశాలు పాఠకుని ఆకర్షణ కొరకు మహనీయుల లేదా ప్రముఖుల పేర్లు వాడి ఇలాంటి సందేశాల విశ్వసనీయత, సత్యత పై నమ్మకాన్ని తగ్గిస్తున్నాయి. తెలుగు కనుమరుగవుతున్న వేళ అలాంటి అవలక్షణాలు లేని ఒక తెలుగు సందేశం. తెలుగు సామెతలను విరివిగా వాడుతూ, తెలుగుకు ఊపిరులూదే ప్రయత్నం. చదవండి, ఆనందించండి.

" కడుపు చించుకుంటే కాళ్ళమీద పడుతుంది.." అంటూ గొణుగుతూ.. అప్పుడే ఆఫీసు నుంచి వచ్చిన భర్త కాంతారావు గారికి కాఫీ తెచ్చి ఇచ్చింది సుమతి..'' ఏంటోయ్ నీలో నువ్వే గొణుక్కుంటున్నావు.. ఏంటో.. అర్థమయేటట్లు చెప్పొచ్చు కదా! " అన్నారు ఆయన.." ఏం చెప్పమంటారు.. " చిలక్కి చెప్పినట్లు చెప్పాను" మీకు.. విన్నారా.. మీ అక్కగారి" నోట్లో నువ్వు గింజ దాగదు " అని.. నామాట వినకుండా.. ఆవిడ చెవిలో ఊదారు.. ఆవిడ సంగతి తెలిసిందేగా ..." తిరిగే కాలూ.. తిట్టే నోరూ ఊరుకోదని" మనమ్మాయికి కుజ దోషం వుందని ఆవిడ ఊరంతా టాంటాం చేస్తోంది. ఒకరిని అనుకుని ఏం లాభం..'' మన బంగారం మంచిదవాలి కానీ".. ఇక దీనికి పెళ్లి అయినట్టే.." అంది సుమతి." ఔనా.. మా అక్క అలా చెప్పదే ఎవరికీ..'' అనుమానం.. పెను భూతం..'' అనవసరంగా అపార్థం చేసుకోకు.. మీ పుట్టింటి వాళ్ళేమయినా చెపుతున్నారేమో కనుక్కో.. జాతకం రాయించింది మీ తమ్ముడేగా.. " అన్నాడు కాంతారావు." ఉరుము ఉరిమి మంగళం మీద పడ్డట్టు '' ప్రతీదానికీ మా అన్నదమ్ముల్ని ఆడిపోసుకోవడమే మీరు."ఆడలేనమ్మ మద్దెల గోల" లాగా... అయినా మా తమ్ముడేం మీ అక్కయ్య లాగా ఎవరికీ చాటింపులు వేసే రకం కాదు.." అంది సుమతి." ముంజేతి కంకణానికి అద్దమేల".. అయినా.. ఇప్పుడు ఆ గోల ఆపి అసలు సంగతికి రా... ఇంతకీ నీ బాధ... మా అక్క అందరికీ చెపుతోందనా... మనమ్మాయి పెళ్ళి కావడం లేదనా.. " చెవిలో జోరీగ లాగా " నస పెట్టకుండా ఏదో చెప్పు ముందు.." అన్నాడు కాంతారావు.

" ఇంకేం వుందీ చెప్పడానికీ.. మీకు ఎప్పుడూ" కడుపే కైలాసం.. ఇల్లే వైకుంఠం" నా మాట ఎప్పుడైనా పట్టించుకున్నారు గనకనా.. అమ్మాయికో మంచి సంబంధం వాకబు చేద్దాం అని గానీ.. అల్లుడి కాళ్లు కడిగి కన్యాదానం చేద్దామనిగానీ.. ఆలోచనే లేదు.. " అంది సుమతి నిష్ఠూరం గా..

" ఓసి, పిచ్చిదానా.. " కళ్యాణం వచ్చినా కక్కొచ్చినా ఆగదే ".. ఆ ఘడియ రాలేదింకా మన పిల్లకి.. " అన్నాడు తాపీగా.." అబ్బబ్బా మీకు చెప్పీ చెప్పీ నా " తల ప్రాణం తోకకివస్తోంది" . " చెవినిల్లు కట్టుకుని పోరినా" వినిపించుకోరు. మీ పెదనాన్న కొడుకు.. చూడండి.. ఎంచక్కా రెండేళ్ళలో ఇద్దరి ఆడపిల్లలు పెళ్ళి చేసి" గుండెల మీద కుంపటి " దించేసుకున్నారు.. కాస్త ఆయన ఎరికలో ఏవైనా మంచి సంబంధాలున్నాయేమో అడగండి. " అంది సుమతి.

" వాడినా.. వాడు " ఉపకారం అంటే ఊళ్ళోంచి పారిపోయేరకం.'' వాడినుంచి నేను సహాయం ఆశించడం " ఇసుకలో నూనె పిండినంత".. అయినా వాడు" అయినవాళ్ళకి ఆకులు.. కాని వాళ్ళకి కంచాలు " పెట్టే తరహా.. వాడిని చచ్చినా అడగను. " అన్నాడు కాంతారావు..." అయ్యో.. అలా అనుకుంటే ఎలా అండీ..'' వసుదేవుడంతటి వాడే గాడిద కాళ్లు పట్టుకున్నాడు " ఆయన ముందు మనమెంతటివారం.. అయినా మన'' నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుంది." మీరోసారి ఫోను చెయ్యండి.. ఆ తర్వాత'' అందితే జుట్టు అందకపోతే కాళ్లు'' పట్టుకుందాం." అంది సుమతి..." వాడి గురించి " అరటిపండు వలచి చేతిలోపెట్టినట్లు " చెప్పినా నీకు అర్థం కావడం లేదు. సరేలే..

" తుమ్మితే ఊడిపోయే ముక్కు ఉన్నా ఒకటే పోయినా ఒకటే " నీ తృప్తి కోసం వాడిని అడుగుతాను. ఆ ఫోన్ ఇటు తీసుకురా.." హలో.. అన్నయ్యా.. నేనురా.. కాంతారావు ని.. ఎలా వున్నావు? అమ్మాయిల దగ్గర నుంచి ఫోన్లు వస్తున్నాయా? కులాసాగా వున్నారా ?.. ఆ.. ఏం లేదు.. ఈ ఏడు మేము మా శ్రీవల్లికి సంబంధాలు చూడడం మొదలెట్టాము.. నీ ఎరికలో ఏవైనా మంచి సంబంధాలుంటే చెప్పమని మీ మరదలు అడగమంటే.. అందుకని ఫోను చేస్తున్నాను.. నీకు.. " " మేనరికమా... లేదన్నయ్యా.. నీకు తెలీనిదేముందీ.. " పెరటి చెట్టు వైద్యానికి పనికి రాదు" అయినా... వాడిని గారాబంతో చెడగొట్టింది అక్క... " మొక్కై వంగనిది మానై వంగునా" వాడికి ఇంకా ఉద్యోగం.. సద్యోగం లేదు.. స్థిరపడలేదు... ఓ పక్క. అక్కయ్య అంటూనేవుందిలే.. సంబంధం కలుపుకోరా.. అంటూ... మా ఇద్దరికీ సుతారామూ ఇష్టం లేదు.. " అంత్య నిష్టూరం కన్నా ఆది నిష్టూరం మేలు " వద్దు అని చెప్పేసాలే అక్కకి...

సీతా రామ రాజు సనపల

## బస్ షెల్టర్లు లేక ప్రయాణికుల ఇక్కట్లు..



బెల్లంపల్లి, మార్చి5 (వుదయం ప్రతినిధి)తాండూరు మండలంలోని ఐబీ, తాండూరు, వేణునగర్ (బోయపల్లి బోర్డ్) బస్ స్టాపుల్లోవివిధ పనుల రీత్యా చిన్న పిల్లలు, వృద్ధులు, మహిళలు నిత్యం ప్రయాణిస్తున్న ప్రజలు అవస్థలు పడుతున్నారు. నేషనల్ హైవే (నాలుగు వరుసల రహదారి) నిర్మించి ఏళ్ళు గడుస్తున్నా ఇంకా హైవే అథారిటీ అధికారులు బస్ స్టాపుల వద్ద బస్ సెల్టర్లు నిర్మించక పోవడంతో ప్రయాణీకులు నిలువ నీడ లేకఎండకు ఎండి వానకు తడుస్తున్నారు. టోల్ పీజు వసూలు మీద ఉన్న శ్రద్ధ ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించడం పై లేదని వాపోతున్నారు. ఇకనైనా కలెక్టర్, నేషనల్ హైవే అధికారులు స్పందించి బస్ షెల్టర్లు నిర్మించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జి ఎం ఆర్ ఎం ట్రస్ట్ చైర్మన్ గండ్ర గౌతంరెడ్డి జన్మదిన వేడుకలు



శాయంపేట 05 (వుదయం ప్రతినిధి) ఈరోజు శాయంపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు మారేపల్లి మోహన్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు మైలారం గ్రామం మాజీ సర్పంచ్ అరికెళ్ల ప్రసాద్ బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ మండల నాయకులు అరకిల్ల దేవయ్య ధైనంపల్లి సుమన్ ఎండి రియాజ్ తదితరుల సమక్షంలో బర్తడే కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది జి ఎంఆర్ఎం ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న గండ్ర గౌతం రెడ్డి గారు ఆయురారోగ్యాలతో జీవించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నామనీ ఇంకా గండ్ర దంపతుల దీవెనల తో ప్రజల కొరకు అనేక సేవా కార్యక్రమాలు చేయాలని కోరుకుంటున్నామని తెలిపారు

## ఆర్ట్స్ కళాశాల విద్యార్థులకు బహుమతులు!



హనుమకొండ, మార్చి 05(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ నెహ్రూ యువక కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన సంస్కృతి కోత్సవ( కల్చరల్ పేస్ట్) పోటీలలో ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు ఉత్తమ బహుమతి సాధించినట్లు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు మరింత కష్టపడి జాతీయస్థాయిలో కూడా రాణించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం అధికారి డాక్టర్ శ్రీదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్



హనుమకొండ, మార్చి 05(వుదయం జిల్లా ప్రతినిధి) : ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కాగా హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వడ్డేపల్లి లోని ఎస్సార్ జూనియర్ కళాశాల, నారాయణ జూనియర్ కళాశాలల్లోని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ రెండు కేంద్రాలలో పరీక్ష జరుగుతున్న తీరును అదనపు కలెక్టర్ పరిశీలించారు.

పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్ల వివరాలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ కు సంబంధించిన అంశాలపై అదనపు కలెక్టర్ పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

# ఆదివాసీ మహిళా రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి -తుడుం దెబ్బ



కొత్తగూడ మార్చి 05(వుదయం ప్రతినిధి ): మండల కేంద్రంలో గాంధీనగర్ గ్రామంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు పూనెం సందీప్, ప్రధాన కార్యదర్శి మల్లెల సారయ్యలు మార్చి 08, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా "ఆదివాసీ మహిళా రాష్ట్ర సదస్సును "విజయవంతం చేయాలనీ కర పత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం మండల అధ్యక్షుడు పూనేం సందీప్ మాట్లాడుతూఆదివాసి హక్కుల పోరాట సమితి " తుడుం – దెబ్బ " ఆదివాసీ మహిళా సంఘం ఆధ్వర్యంలో మార్చి 8, 2025 అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆదివాసి మహిళ రాష్ట్ర సదస్సు ములుగు జిల్లా ఏటూర్ నాగారం కేంద్రంలో ఉదయం 11 గంటలకు వై జంక్షన్ వద్ద ఉన్న కుమ్రం O భీం విగ్రహం " నుండి ఐటిడిఏ మీదిగా ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. అనంతరం సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుంది. సాయంత్రం 04:00 గంటలకు ఆదివాసి మహిళా సంఘం రాష్ట్ర కమిటీ ఎన్నిక, ఆదివాసి మహిళా సంఘం ములుగు జిల్లా కమిటీ ఎన్నిక ఉ ంటుంది. అంతర్జాతీయ మహిళా సదస్సుకు ఆదివాసి ప్రజలు ఆదివాసి మహిళలు కార్యకర్తలు ఆదివాసి ఉద్యోగులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా మహిళ శ్రామికులను గౌరవించిన రోజు, మహిళలకు పని గంటలు తగ్గింపు, ఓటు హక్కు కావాలని మహిళలపై అణిచివేతకు కారణమైన బూర్జవా వర్గ వారసత్వాన్ని పాలదోలండి అంటూ వేలాదిమంది మహిళలు వెలిగెత్తి చాటిన రోజు ఇతర చారిత్రాత్మక సంఘటనతో పాటు 146 మందిని కోల్పోయిన ట్రయాంగిల్ ఫ్యాక్టరీ దుర్ఘటనను స్మరించుకున్న రోజు ఆరోజు మార్చి 8, 1910 లో కోపెన్ హెగన్లో రెండో అంతర్జాతీయ సమావేశంలో ప్రముఖ కమ్యూనిస్టు యోదురాలు క్లారా జట్లిన్ కు మార్చ్ 8 ని అంతర్జాతీయతను కలిగి ఉందని మహిళల హక్కుల ఉద్యమాన్ని గౌరవించిందని మహిళల విశ్వవ్యాప్త ఓటు హక్కును సాధించింది కావున ఆ రోజులు అంతర్జాతీయ శ్రామిక మహిళా దినం జరుపుకోవాలని ప్రతిపాదించింది. ఆమె ప్రతిపాదనను అందరూ ఆమోదించి ఇప్పటికీ 115 సంవత్సరాలు కావస్తున్నది. క్లారా జెట్కిన్ చేసిన ప్రతిపాదన ప్రకారం మార్చి 8, అంతర్జాతీయ మహిళాదినంగా నిర్ణయించబడింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మొదట 1911లో జర్మనీ,ఆస్ట్రియా, డెన్మార్క్, స్విట్జర్లాండ్ లో జరుపబడింది.మనదేశంలో మహిళలు అత్యధికంగా గ్రామీణ ప్రాంతంలో ఉన్నారు. రైతంగా, రైతు కూలీ మహిళలు తరతరాలుగా భూస్వామ్య దోపిడికి గురవుతున్నారు. మహిళలు అత్యధికులు రైతాంగ,శ్రామిక వర్గాలకు చెందినవారే.ప్రపంచ వ్యాప్తంగా ఐక్య రాజ్యసమితి ఆదివాసి మహిళల కోసం అంతర్జాతీయ సదస్సు ఏర్పాటు చేయడం, భారత రాజ్యాంగంలో వివిధ రకాల నిబంధన ద్వారా స్త్రీలకు కొన్ని హక్కులు ప్రసాదించబడ్డాయి. మరోపక్క భారత రాజ్యాంగం ఆడ మగ సమానత్వాన్ని ప్రాథమిక హక్కుగా గుర్తించింది. ఈ కార్యక్రమం తుడుం దెబ్బ మండల కమిటీ సభ్యుడు బీజ్జ సందీప్, సిద్దబోయిన కిషోర్, మోకాళ బాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మంచిగా చదువుకొని మంచి మార్కులు సాధించాలి

**పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాన్ని తీసుకొచ్చేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి**

**కేజీబీవీ ద్వారా ఉత్తమ ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు పనిచేయాలని, పేద పిల్లల్ని సొంత పిల్లలుగా భావించి మంచి చదువు అందించాలి ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యత పెంచేలా బోధన ఉండాలని ఇందుకు ప్రతి ఉపాధ్యాయుడు చిత్తశుద్ధితో పనిచేసి ప్రభుత్వ పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలి**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**





నల్గొండ మార్చి 05(వుదయం ప్రతినిధి): పదో తరగతి విద్యార్థులు 10 కి 10 జిపిఎ సాధించే విధంగా ప్రిన్సిపాల్ తో పాటు, ఉపాధ్యాయులు కృషి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం ఆయానా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి నల్గొండ జిల్లా, కనగల్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ప్రారంభయానికి వచ్చిన సందర్భంగా కేజీబీవీ పాఠశాలను సందర్శించారు. కేజీబీవీ ద్వారా ఉత్తమ ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు పనిచేయాలని, పేద పిల్లల్ని సొంత పిల్లలుగా భావించి మంచి చదువు అందించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యత పెంచేలా బోధన ఉండాలని ఇందుకు ప్రతి ఉపాధ్యాయుడు చిత్తశుద్ధితో పనిచేసి ప్రభుత్వ పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. పాఠశాలలో మూడు నెలల్లో ఉత్తమ ఫలితాలను చూపిస్తే పాఠశాలకు అవసరమైన అన్ని సౌకర్యాలను కలుగజేస్తామన్నారు. అతి ముఖ్యమైన తాగునీరు, ప్రహరి నిర్మాణాన్ని వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి కనగల్ కేజీబీవీ పాఠశాలలో అన్ని సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. నియోజకవర్గంలోని అన్ని ఉన్నత పాఠశాలలకు స్పోర్ట్స్ మెటీరియల్ పంపడంతోపాటు, కలర్లు వేయించడం జరిగింది చెప్పారు. అంతకు ముందు మంత్రి కనగల్ జెడ్పిహెచ్ఎస్ లో ప్రతిక్ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన తాగునీటి మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. అంతేకాక తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. బాగా చదువుకుని మంచి మార్కులు సాధించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు ఇచ్చిన హామీలను క్యాబినెట్లో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలి

**– బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు**



హనుమకొండ, మార్చి 05(వుదయం జిల్లా ప్రతినిధి) : రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు ఇచ్చిన అన్ని హామీలను అమలుపరిచేందుకు గురువారం జరగనున్న క్యాబినెట్ సమావేశంలోచర్చించి నిర్ణయాలు తీసుకోవాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్రఅధ్యక్షుడుతాటిపాములవెంకట్రాములుముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థలలో బీసీలకు రిజర్వేషన్ బిల్లు శాసనసభలో ఆమోదించి కేంద్రానికి త్వరలో పంపి చట్టబద్ధతకై ఒత్తిడి తేవాలన్నారు . బీసీల రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలన్నారు .బీసీలకు బడ్జెట్లో సంవత్సరానికి రూ.20 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తామని హామీ ఇచ్చి గత బడ్జెట్లో 9200 కోట్లే కేటాయించి అన్యాయం చేశారని , రానున్న బడ్జెట్లో గతంలో తగ్గించిన10,800 కోట్లు కలుపుకొని 30, 800 కోట్లు కేటాయించి బీసీల సమగ్ర అభివృద్ధికి సంక్షేమానికి నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అత్యంత వెనుకబడిన కులాల సంక్షేమానికి సమగ్ర అభివృద్ధి కోసం ఎంబిసి మంత్రిత్వ శాఖను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలన్నారు. బీసీ ఫెడరేషన్లు పునరుద్ధరించి పాలక మండలిలను ఏర్పాటు చేసి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించాలన్నారు.

చేనేత, గీత, మత్స్య, క్షౌర ,రజక ,గొర్రెల పెంపకం దారుల ,కంసాలి, కంచరి ,కమ్మరి ,వడ్రంగి ,కుమ్మరి తదితర చేతివృత్తుల వారికి ఇచ్చిన అనేక హామీలు అధికారంలోకి వచ్చి 15 మాసాలు గడిచిన అమలుపరిచేందుకు చర్యలు చేపట్టలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలని వెంకట్రాములు డిమాండ్ చేశారు.

# ఇష్టపడి చదవాలి.. కష్టపడి ఎదగాలి..

## ఎమ్మెల్యే జారే





మార్చ్ 5 దమ్మపేట, (వుదయం ప్రతినిధి):గండుగులపల్లి ఏకలవ్య పాఠశాల పార్కలగండి ఆశ్రమ పాఠశాలలలో కెరీర్ గైడెన్స్ మరియు పరీక్షలపై అవగాహన కార్యక్రమాలలో ముఖ్య అతిధిగా పాల్గొని విలువైన ప్రసంగం అందించిన ఎమ్మెల్యే జారె బుధవారం నుంచి ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు మనోధైర్యం కల్పించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అదేవిధంగా ప్రభుత్వ ఏకలవ్య ఈఎంఆర్ఎస్ స్కూల్ గండుగులపల్లిలో విద్యార్థులకు ఉచితంగా పరీక్ష ప్యాడ్లు, ఫైల్స్, పెన్నులు పుస్తకాలు వాటర్ బాటిల్స్ అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

ప్రభుత్వ గురుకులల్లో ప్రైవేట్ విద్యాసంస్థలలో విద్యనభ్యసిస్తున్న పదోవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థినీలు ఈ ఆధునిక సమాజంలో మహిళలు అబలలు కాదు.. సబలలు అనిపించుకోవడానికి ఇప్పటి నుండే చదవుపై మమకారంతో ఇష్టపడి చదవాలని, కష్టపడి పైకి ఎదగాలని ఎమ్మెల్యే జారే విద్యార్థులకు పిలుపునిచ్చారు ఈరోజు నుండి జరగబోయే ఇంటర్మెడియట్ పరీక్షలకి ప్రశాంతంగా, మానసికంగా, నిశ్చలంగా ఉండి, ఇష్టంతో చదవాలని విద్యార్థులను ఉద్దేశించి విలువైన సూచనలు చేసారు. పరీక్షలు అనగానే ఆందోళన అయోమయానికి గురి కాకుడదని సంవత్సర కాలంగా చదివిన పాఠ్యాంశాలను మదిలో నెమరువేసుకుని దృఢ సంకల్పంతో పరీక్షలకు హాజరుకావాలన్నారు ఉన్నత లక్ష్యాలు సాధించిజీవితంలో స్థిరపడి తల్లిదండ్రుల కష్టానికి ఫలితంగా విద్యనేర్పిన గురువుల పేరు నిలిపే విధంగా విజయాలను సాధించాలన్నారు అనంతరం మనము మన కుటుంబం అనే భావనతోనే ఉండకుండ పుట్టి పెరిగిన గ్రామాన్ని విద్యనేర్చిన విద్యాలయాలకు చేయుత నివ్వాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు పరీక్ష రాయబోతున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారుఈకార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సంజీవ్ కు సత్కారం!



హనుమకొండ, మార్చి 05(వుదయం జిల్లా ప్రతినిధి) : కాకతీయ విశ్వవిద్యాలయం పూర్వ ఫార్మసి హాస్టల్ సహాయ సంచాలకులుగా( జాయింట్ డైరెక్టర్ గా) నియమింపబడిన ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల రాజనీతి శాస్త్ర విభాగం అధ్యాపకుడు డాక్టర్ సంజీవ్ ను బుధవారం సామాజిక శాస్త్ర విభాగాల అధ్యాపకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్ కుమార్, డాక్టర్ బిక్షపతి, డాక్టర్ శేషు, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ వీరస్వామి, డాక్టర్ ఐలేష్, చందూలాల్, డాక్టర్ చారి, డాక్టర్ హరి కుమార్ డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలు ప్రారంభం....



చంద్రుగొండ, మార్చి05( వుదయం ప్రతినిధి ): మండల కేంద్రమైన చంద్రుగొండ కస్తూర్బగాంధీ(కేజీబివి) బాలికల వసతిగృహంలో ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు ప్రారంభమైనాయి. బుధవారం ఉదయం 8 గంటల నుండి విద్యార్థులు పరీక్షా కేంద్రానికి చేరుకోవడంతో, ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్షా కేంద్రంలోని అనుమతించారు. విద్యార్థుల పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ ను పోలీసులు అమలు చేశారు. ఎస్సై శివరామక్రిష్ణ ఆధ్వర్యంలోని పోలీసులు పరీక్షా కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. తహసీల్దార్ సంధ్యారాణి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించారు. విద్యార్డులు ప్రశాంతంగా పరీక్షలు వ్రాసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. మొదటి సంవత్సర ఇంటర్ పరీక్షలను 241 మంది విద్యార్డులు వ్రాసారు. పరీక్షలను దృష్టిలో ఉంచుకొని దగ్గర్లోని జిరాక్స్ సెంటర్లను అధికారులు మూయించారు...

## ఇంద్రవెల్లిలో పరీక్ష కేంద్రాలను సందర్శించిన సబ్ కలెక్టర్

బోథ్, మార్చి05(వుదయం ప్రతినిధి): ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్, క్రీసెంట్ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్ బుధవారం సందర్శించారు.

ఈ సందర్భంగా పరీక్ష కొనసాగుతున్న తీరును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఫస్ట్ ఇయర్ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు తెలిపారు. ఆయన వెంట ఫ్లయింగ్ స్క్వాడ్ టీం రామారావు, డిప్యూటీ తాహశీల్దార్ సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

## మిడ్డే మిల్స్ కార్మికులను వేధిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి



బెల్లంపల్లి,మార్చి5 (వుదయం ప్రతినిధి)తాండూర్ లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఆరుగురు మిడ్డే మిల్స్ కార్మికులు గా గత 20 సంవత్సరాల నుండి మెను ప్రకారంగా సక్రమంగా వంట వండి విద్యార్థులకు వడ్డిస్తున్న కావాలనే పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాస్, జ్యోతి టీచర్ లు మిడ్డే మిల్స్ కార్మికులను మాటలతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ వారిని వేధిస్తున్నారనిదాగం రాజారాం సిఐటియు మంచిర్యాల్ జిల్లా సహాయ కార్యదర్శిఆరోపించారు.

మిడ్డే మిల్స్ కార్మికులను వేధిస్తున్న వారి పై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో ఎంపీడీవో శ్రీనివాస్. నయాబ్ తాసిల్దార్ ప్రసాద్ . డాటాఎంట్రీ ఆపరేటర్ ప్రశాంత్ కు వినతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఎల్పుల శంకర్ మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు

# ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్లూకోమా కేంద్రాన్ని ప్రారంభం

**రాష్ట్రంలోనే మొదటిసారిగా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్లూకోమా కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నల్గొండ జిల్లా, కనగల్ మండల కేంద్రంలో కోటి 56 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి**





నల్గొండ మార్చి 05(వుదయం ప్రతినిధి): రాబోయే రెండు మాసాలలో నల్గొండ జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున మోడల్ పిహెచ్ సిలు గా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం అయన నల్గొండ జిల్లా, కనగల్ మండల కేంద్రంలో కోటి 56 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. రాష్ట్రంలోనే ప్రభుత్వ వైద్యశాలలో మొదటిసారిగా ఏర్పాటుచేసిన గ్లూకోమా కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్లక్ష్యం చేస్తే ఇబ్బందులు ఏర్పడతాయని అన్నారు. గ్లూకోమా వల్ల వచ్చే కంటి వ్యాధుల నిర్ధారణకు సంబంధించి జిల్లాలోనే మొట్టమొదటిసారిగా కనగల్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో గ్లూకోమా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, దీని ద్వారా 40 సంవత్సరాలు పైబడిన వారందరూ వారి కంటిచూపుకు సంబంధించిన గ్లూకోమా పరిస్థితులను తెలుసుకోవడమే కాకుండా, గ్లూకోమా ఉన్నట్టు గుర్తించినట్లయితే కంటి చూపు పోయే ప్రమాదం నుండి రక్షించుకోవచ్చని తెలిపారు. రాష్ట్రప్రభుత్వం విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్య ఇస్తున్నదని, ఇందులో భాగంగానే నల్గొండ జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో అన్ని సౌకర్యాలతో ఒక ప్రాథమిక వైద్య కేంద్రాన్ని మోడల్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందులో సాధారణ ప్రసవాలతో పాటు, చిన్న చిన్న ఆపరేషన్లు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే జిల్లాలో వేసవిలో మెగా మెడికల్ క్యాంపులు నిర్వహించే ఆలోచనలో ఉన్నట్టు మంత్రి తెలిపారు. ఇంటర్, పదవ తరగతి పరీక్షలు ముగిసిన తర్వాత అన్ని పాఠశాలు, హాస్టళ్లలో మరమ్మతులు చేపడతామని తెలిపారు. కనగల్ నుండి నాగార్జునసాగర్ సాగర్ హైవే కలిపే విధంగా 15 కోట్లతో రోడ్డుకు టెండర్లు పిలవడం జరిగిందని వెల్లడించారు. అలాగే కనగల్ మండలానికి 60 కోట్లతో రోడ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.

కనగల్, తిప్పర్తి మండలాలకు జూనియర్ కళాశాలలు మంజూరయ్యాయని, వచ్చే విద్యా సంవత్సరం నుండి అద్దె భవనాలలోనైనా వీటిని నిర్వహించదానికి చర్యలు తీసుకోవాలని, వీటికి పక్క భవనాలు సైతం నిర్మిస్తామన్నారు. నల్గొండ నియోజకవర్గంలో బ్రాహ్మణ వెల్లెముల ద్వారా అన్ని చెరువులకు నీరు ఇవ్వడం జరిగిందని, ఎస్ఎల్ బీసీ సంఘటన దురదృష్టకరమని, అయితే త్వరలోనే ఎస్ఎల్ బి సి టన్నెల్ పనులు చేపట్టి పూర్తి చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ కనగల్ పి హెచ్ సి లో గ్లూకోమా కేంద్రంతోపాటు, అధునాతన ఆటో క్లేవ్స్, డిజిటల్ వేవ్ మిషన్లు ఏర్పాటు చేయడం జరిగిందని, వీటిని ఏర్పాటు చేసేందుకు సహకరించిన ఆర్ అండ్ బి శాఖ మంత్రికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. గ్లూకోమా మిషన్ ద్వారా కంటికి సంబంధించిన సమస్యలను గుర్తించవచ్చని, గ్లూకోమాకు మందు లేదని, ఎంత త్వరగా గుర్తిస్తే అంత త్వరగా సమస్యను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని మోడల్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్టు ఆమె వెల్లడించారు. పేదవారు ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డాక్టర్ సుపర్ణ మహేంద్ర తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వోలు వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, టి జి ఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జైపాల్ రెడ్డి, ఆర్డీఓ అశోక్ రెడ్డి, డిఎస్పి శివశంకర్ రెడ్డి, కనగల్ పి హెచ్ సి వైద్య అధికారి రామకృష్ణ, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తదితరులు పాల్గొన్నారు.

# మల్కా కోమురయ్య విజయోత్సవ సంబరాలు

## హర్షం వ్యక్తం చేసిన తపస్ ఉపాధ్యాయులు



ధర్మపురి మార్చి 05(వుదయం విలేకరి):కరీంనగర్ నిజామాబాద్ అదిలాబాద్ మెదక్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా తపస్ బలపరిచిన మల్కా కొమురయ్య ఒకటో నెంబర్ ప్రాధాన్యతతోనే మునుపెన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో విజయం సాధించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ ఘనవిజయా న్ని పురస్కరించుకొని బుగ్గారం మండల తపస్ సంఘ నాయకులు మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో బుగ్గారం మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు,బుగ్గారం కాంప్లెక్స్ హెచ్ఎం మోహన్ రెడ్డి లకు ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులకు స్వీట్లు పంచి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర కార్యదర్శి రొట్ట శ్రీనివాస్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి తమ అభ్యర్థి మల్కా కొమురయ్య ని ఒకటో నెంబర్ ప్రాధాన్య తతోనే గెలిపించినందుకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులకు ఉన్నటువంటి 317 జీవో స్పౌస్ బదిలీలు పెండింగ్లో ఉన్న డిఏలు పిఆర్సి మరియు పదోన్నతులు తదితర సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చూస్తామని రొట్టె శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో బుగ్గారం మండల తపస్ అధ్యక్షులు సతీష్,ప్రధాన కార్యదర్శి ప్రకాష్,జిల్లా బాధ్యులు రఘునందన్, కిషోర్, శ్రీలత, దొంతుల శ్రీధర్, ప్రణీత్ ,లచ్చన్న, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# మార్చి 9 న పద్మశాలి బహిరంగ సభను విజయవంతం చేయాలి



కమలాపూర్ మార్చి 5 (వుదయం ప్రతినిధి) మార్చి 9న హైదరాబాదులో జరిగే పద్మశాలి బహిరంగ సభను విజయవంతం చేయాలి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ అఖిల భారత పద్మశాలి సంఘం మరియు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్చి 9వ తారీకున హైదరాబాద్ నాంపల్లి వద్ద గల ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో పద్మశాలీల బహిరంగ సభ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కొండా సురేఖ సీతక్క తుమ్మల నాగేశ్వరరావు తదితర మంత్రులు హాజరవుతున్న నేపథ్యంలో ఇట్టి బహిరంగ సభలో అన్ని రంగాలలో పద్మశాలీలకు ప్రాధాన్యత ,చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం అనే అంశంపై శంఖారావం పూరించబోతున్నాము. కావున పద్మశాలీలు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ కమలాపూర్ మండల కేంద్రంలో చేనేత పారిశ్రామిక సంఘంలో జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు బచ్చు ఆనందం ఆధ్వర్యం లో బహిరంగ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు అనంతరం పద్మశాలి ముద్దుబిడ్డ కమలాపురం మండల కేంద్రానికి చెందిన చేరాల సిరి సహస్ర చార్టెడ్ అకౌంటెంట్( సి ఏ ) ఎలిజిబిలిటీ టెస్ట్ లో జాతీయస్థాయిలో 35వ ర్యాంకు సాధించినందుకు జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు పక్షాన ఘనంగా సన్మానించనైనది. ఇట్టి కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ హనుమకొండ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు బచ్చు ఆనందం రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు బొప్ప శివశంకర్ పద్మశాలి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కేడిసిసిబి డైరెక్టర్ పోరండ్ల కృష్ణ ప్రసాద్ జిల్లా ఉపాధ్యక్షులు వెంగళ వేణుగోపాల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పులికంటి రాజేందర్ ఆడెపు శ్రీకాంత్ ఆడెపు విజయ రాజు మాజీ ఎంపీటీసీ మెండు రమేష్ దాసి శంకరయ్య పోరండ్ల కుమారస్వామి బైరి సహదేవ్ తౌటం ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# కోట్లు ఖర్చు కానీ తీరని రైతు పాట్లు

**జాలముడి ప్రాజెక్టును పరిశీలించిన జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల రాజు**

**50 మీటర్ల మేర కొట్టుకుపోయిన కాలువ**

**నిరుపయోగంగా జాలముడి ప్రాజెక్ట్ పంటలకు నీరు అందక ఎండిపోతున్న వైనం.**





మధిర,మార్చి05(వుదయం ప్రతినిధి) మధిర మండలం జాలిముడి గ్రామంలో గల జాలిముడి ప్రాజెక్టును మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు చుట్టుపక్కల గ్రామాల రైతులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకొని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులతో కలిసి ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ తాత్కాలికంగా ప్లాస్టిక్ పైపులు వేసి అష్ట కష్టాలు పడుతున్నారని, ప్రాజెక్టు పిల్లరు కృంగిపోయిందని, ప్రాజెక్టు కాలువలు కొట్టుకుపోతే రైతులు ప్లాస్టిక్ పైపులు వేసుకొని నీళ్లు నడుపుకోవాల్సిన దుస్థితి వచ్చిందని కోట్ల రూపాయల ఖర్చుపెట్టిన రైతుల పాట్లు తీరలేదని అన్నారు తక్షణమే అధికారులు స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నారు. పంట పొలాలకు నీళ్లు అందించే విధంగా ప్రభుత్వం, అధికారులు చర్య తీసుకోవాలని రైతుల డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు,పార్టీ మండల మధిర టౌన్ సెక్రటరీలు బొగ్గుల భాస్కర్ రెడ్డి, అరిగే శ్రీనివాసరావు మాజీ సర్పంచ్లు మార్త నరసింహారావు, కనకపూడి పెద్ద బుచ్చయ్య, మాజీ రైతు సమన్వయ సమితి చావా వేణు బాబు, మాజీ కౌన్సిలర్ యన్నంశెట్టి అప్పారావు, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కటికల సత్యనారాయణ రెడ్డి, కర్నాటి శ్రీనివాస రావు,బొగ్గుల వీరారెడ్డి కోన నరేందర్ రెడ్డి, ఐలూరి ఉమామహేశ్వర్ రెడ్డి, ఆళ్ల నాగబాబు, జీడిమెట్ల కృష్ణ, ఐలూరి వీరారెడ్డి, ఐలూరి నర్సిరెడ్డి, పంతంగి రాంబాబు, చిధిరాల రాంబాబు, నాగులవంచ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# మధిర సేవా సమితి ఆధ్వర్యంలో టైలర్ ఇన్ స్టైల్ రాముకు ఘన సన్మానం



మధిర,మార్చి05(వుదయం ప్రతినిధి) మధిర సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని ఇన్ స్టైల్ టైలరింగ్ షాప్ అధినేత రామును ఘనంగా సన్మానించిన సేవా సమితి సభ్యులు. బుధవారం మధిర పట్టణంలోని ట్యాంక్ బండ్ వద్ద నిర్వహించిన సన్మాన కార్యక్రమం లో అధ్యక్షులు మాట్లాడుతూ... మధిర పట్టణంలో గత 30 సంవత్సరాలుగా వివిధ రకాల మోడల్స్ కుట్టడంలో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న ఇన్ స్టైల్ రాము సన్మానించడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా 35 సంవత్సరాలుగా ఎంతో మందిని విద్య నేర్పులు ఉపాధి కల్పిస్తూ వారి కి జీవనోపాధి కల్పించడం చాలా గొప్ప విషయమని ఇన్ స్టైల్ వ్యవస్థాపకులు రామును అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు, మువ్వా రామకృష్ణ, జంగా నరసింహారెడ్డి, రామకృష్ణ ,ఏలూరు దుర్గ ప్రసాద్, కస్తాల సతీష్, లింగంపల్లి అప్పారావు, రంగిశెట్టి శ్రీనివాసరావు, వందనపు శ్రీనివాసరావు, చల్లా సత్యనారాయణ, మహంకాళి వెంకట శ్రీనివాసరావు, వేముల నవీన్ కుమార్, చలువాది వరుణ్, వట్టే సైదులు, సముద్రాల ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వాఘాపూర్ లో ఉచిత వైద్య శిబిరం

ఆదిలాబాద్, మార్చి05(వుదయం ప్రతినిధి): మావల మండలం వాఘాపూర్ లో బుదవారం ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ పథకంలో భాగంగా సబ్ సెంటర్ లో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా అంకోలి ప్రైమరి హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డా. సర్ఫరాజ్ తో పాటు డా. రోజా రమణి గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సూచనలు చేశారు. అనంతరం మందులను అందజేశారు. ఏఎన్ఎం సంగీత, టీబీ ఆరోగ్య పర్యవేక్షకులు రవీందర్ ఆశా వర్కర్లు ఉన్నారు.

# 45 రోజులపాటు భేటీ బచావో భేటీ పడావో వేడుకలు

నిర్మల్, మార్చి05(వుదయం ప్రతినిధి): మహిళల ఎదుగుదలకు చేయూతని ఇవ్వవలసిన అవసరం ఉందని నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పేర్కొన్నారు. భేటీ బచావో భేటీ పడావో దశాబ్ది ఉత్సవాల వేడుకలలో భాగంగా బుధవారం నిర్వహించిన ఏఎన్ఎం, ఆశ, అంగన్ వాడిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ప్రారంభమై 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 45 రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయన్నారు.

# మధిర లో ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు

వైరా, మార్చి05(వుదయం ప్రతినిధి): ఖమ్మం జిల్లా మధిర మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్మీడియట్ మొదటి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పరీక్షల అధికారులు మాట్లాడుతూ..

విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# పరకాల పారిశుద్ధ సమస్యలపై కమిషనర్ కి వినతి పత్రం సమర్పించిన బిజెపి అధ్యక్షుడు.



పరకాల మార్చి 5 (వుదయం ప్రతినిధి) పరకాల మున్సిపాలిటీ పరిధిలో చెత్త సేకరణ వాహనాలు (ఆటోలు , ట్రాక్టర్) చెత్త సేకరణలో జాప్యం చేస్తున్న కారణంగా పారిశుధ్యమో సక్రమంగా జరగనందున చెత్త చెదారంతో కాలువలు నిండి దోమల బారిన పడటం వలన ప్రజలు వ్యాధులకు గురై అవకాశం ఉంది. మున్సిపాలిటీలో సరియైన సిబ్బంది ఉండి కూడా అధికారుల నిర్లక్ష్యం వలన పరకాల పట్టణం సమస్యలతో కొట్టుమిట్టాడుతుంది. అలాగే గతంలో పరకాల పట్టణానికి అనేక సంవత్సరాలుగా నీటి కొరత ఉండేది.

ప్రభుత్వ అధికారులు సరియైన సమయంలో ముందు జాగ్రత్త తీసుకోకపోవడం వలన తీవ్ర ఇబ్బంది పడేవారు. ఈ వేసవి కాలంలో పరకాల పట్టణ ప్రజలకు ఎలాంటి నీటి కొరత లేకుండా ముందు జాగ్రత్త వహించాలని,

భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ విజ్ఞప్తి చేయుచున్నది. ఒకవేళ పరకాల పట్టణంలో కూరుకుపోయిన సమస్యలను పారిశుధ్యము నీటి కొరత మొదలగునవి పట్టణ ప్రజలకు తమరు సరియైన సౌకర్యాలు కల్పించని యెడల పరకాల పట్టణ ప్రజలతో మమేకమై భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన సమస్యలు పరిష్కరించే వరకు పోరాడుతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు గాజుల నిరంజన్, పరకాల 9 వార్డు మాజీ కౌన్సిలర్ పూర్ణచారి నాయకులు మార్త బిక్షపతి, కుక్కల విజయ్ కుమార్, సంగా పురుషోత్తం, బూత్ అధ్యక్షులు దామ సతీష్, ముత్యాల దేవేందర్, సారంగ నరేష్, ఉడుత చిరంజీవి, పల్లెబోయిన భద్రయ్య బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించిన సీఐ నాగరాజు, ఎంఈఓ సైదా నాయక్





నల్గొండ మార్చి 05(వుదయం ప్రతినిధి): నల్గొండ జిల్లా చిట్యాల మండల పరిధిలో ఉన్న గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని నార్కట్ పల్లి సిఐ నాగరాజు, మండల విద్యాధికారి సైదా నాయక్, ఎస్సై ధర్మ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల నేషనల్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ట్రైన్ విద్యార్థులు వచ్చిన ముఖ్య అతిథులకు గౌరవ వందనం చేసి స్వాగతం పలికారు. అనంతరం సీఐ నాగరాజు జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులు పాఠశాల ఆవరణలో క్రీడాజ్యోతిని వెలిగించారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిఐ నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడల వల్ల శారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, కష్టపడి చదివితే అందరికీ మొదటి ర్యాంకు వస్తుంది కానీ, క్రీడల్లో మాత్రమే గెలుపు ఓటములు ఉంటాయని, క్రీడలు ఆడటం వల్ల భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని, ప్రతి విద్యార్థి కచ్చితంగా క్రీడల్లో పాల్గొనాలని, సమాజంతో క్రమశిక్షణగా ఎలా ఎదగాలో విద్యార్థులకు తెలియజేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల ఎస్ఐ ధర్మ, పాఠశాల చైర్మన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్, జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, పాఠశాల ఏఓ పోల గోవర్ధన్, వ్యాయామ ఉపాధ్యాయుడు గంగాపురం రాము, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆర్చరిలో సెయింట్ జార్జ్ సీబీఎస్ఈ విద్యార్థిని విన్మయి ప్రతిభ

కరీంనగర్ 05(వుదయం ప్రతినిధి):కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కొల్లూరు, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో జాతీయస్థాయి ఆర్చరి పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల విద్యార్థిని N.విన్మయి (5వ తరగతి) ఆర్చరీ పోటీలలో పాల్గొని జాతీయస్థాయి పోటీలకు ఎంపికైందని తెలుపుటకు హర్షిస్తున్నాము. ఈ కార్యక్రమంలో భాగంగా చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినిని, కోచ్ అభిషేక్ మరియు ఇందుకు ఎంతో సహకరించినటువంటి తల్లిదండ్రులను అభినందించారు.



# అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు

## కేంద్రాన్ని గుర్తించేలా హాల్ టికెట్లపై క్యూఆర్ కోడ్.
## మధిరలో నాలుగు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు



మధిర,మార్చి05(వుదయం ప్రతినిధి) ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం నుండి ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనున్నాయి. మధిర పట్టణంలో మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల, ముస్లిం మైనార్టీ గురుకుల కళాశాల, సుశీల జూనియర్ కళాశాల, శ్రీనిధి జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఆయా పరీక్ష కేంద్రాల వద్ద పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలో ఉందని రిక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల వారికి తెలియజేశారు. మును పెన్నడూ లేని విధంగా ఈసారి అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుచేయగా ఎక్కడి నుంచైనా అధికారులు పర్యవేక్షించేందుకు వీలు కలగనుంది. అటు హైదరాబాద్, ఇటు జిల్లా కేంద్రంలో కమాండ్ కంట్రోల్ రూమ్లు ఏర్పాటుచేసీ సీసీ కెమెరాల పుటే జీని ఎప్పటికప్పుడు పరిశీలించనున్నారు. తద్వారా అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని భావిస్తున్నారు. పరీక్ష కేంద్రం సామర్థ్యం ఆధారంగా ఐదు నుంచి పది వరకు సీసీ కెమెరాలను ఏర్పాటుచేశారు.

# రైతు అనిల్ నూతన హార్వెస్టర్ ని ప్రారంభం...

## బిఆర్ యస్ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి..

రాయపర్తి మార్చి 5 (వుదయం ప్రతినిధి):మండలం జేతురాం తండా గ్రామంలో విద్యానగర్ తండా చెందిన తాజా మాజీ ఉప సర్పంచ్ జాటోత్ అనిల్ కు సంబదించిన నూతన హార్వెస్టర్ మిషన్ ను రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటీ శ్రీనివాస్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి , రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, సంధి దేవేందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, చందు రామ్, గబ్బేట యాకయ్య, ఎండీ యూసఫ్, నేతవత్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం ఏ బి సి లుగా ప్రకటించిన వర్గీకరణ ద్వారా ఉపకులాలకు అన్యాయం జరుగుతుంది.

### ఏకు శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి



పరకాల మార్చి 5 (వుదయం ప్రతినిధి): పరకాల మండలం వెల్లంపల్లి గ్రామంలో లక్షడప్పుల వేల గొంతుకల కళా ప్రదర్శనకు ముందస్తుగా మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో డప్పు ర్యాలీలు నిర్వహించాలని ఇచ్చిన పిలుపుమేరకు పరకాల మండలం వెలంపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పెండల మహేందర్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీకి ఏకు శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎస్సీలను ఏబిసిడిలుగా వర్గీకరించకపోతే ఉప కులాలకు అన్యాయం జరుగుతుందని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పునరాలోచన చేసి జనాభా దామస్య ప్రకారంగా ఏబిసిలుగా కాకుండా ఏబిసిడిలుగా వర్గీకరణ చేస్తే మాదిగ మాదిగ ఉపకులాలకు 12 శాతం రిజర్వేషన్ వర్తిస్తుందని లేకపోతే ఉప కులాలకు అన్యాయం జరుగుతుందని వెంటనే రాష్ట్ర ప్రభుత్వ స్పందించి సవరించకపోతే రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామానడప్పు కళాకారుల ప్రదర్శన చేస్తూ రాబోయే రోజుల్లో స్థానిక సమస్య ఎలక్షన్లో ఓటు అనే ఆయుధంద్వారా కాంగ్రెస్ పార్టీకి పుట్టగతులు లేకుండా చేస్తామని త్వరలోనే లక్ష డబ్బులు వేయి గొంతులతుల కళా ప్రదర్శన కూడా హైదరాబాద్ మహానగరంలో ఉంటుందని కనుకమాదిగలు మాదిగ ఉపకులాలు గ్రామాలలో ర్యాలీలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి పెండల సురేష్ మాదిగ బరిగల కృష్ణ మాదిగ ఎంఆర్పిఎస్ నాయకులు వివిధ పార్టీలమాదిగరాజకీయ నాయకులు పెండల రవీందర్ పెండల శోభన్ పెండల ఉదయ్ మచ్చ నవీన్ ఏకు రమేష్ చిలుకల లింగయ్య ఎర్రోళ్ల సారయ్య కేతపాక శంకర్ పూరెల్ల సూర్యం ఏకు మల్లయ్య మునిగాల అశోక్ మచ్చ శ్రీధర్ కొయ్యడ సదయ్య మాదిగలు పాల్గొన్నారు.

# ఆకస్మికంగా పశువైద్యశాల తనిఖీ



మెదక్, ( 2025 మార్చ్ 05 వుదయం ప్రతినిధి : పాడిపశువులకు ఎలాంటి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు, వ్యాక్సినేషన్ లు చేయాలని పశువైద్య అధికారులకు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. మాసాయిపేట మండలంలో ఉన్న పశు వైద్యశాలను, బుధవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైద్యులు సమయపాలన పాటించాలని ఆదేశించారు. పశువులకు వ్యాధులు రాకుండా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పశువులకు అందిస్తున్న వైద్య సేవలు, పరి శీలించారు. పశువైద్య శాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పాడి పశువుల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మార్చ్ 6న చలో కలెక్టరేట్ కార్మికుల ధర్నా



పెద్దపల్లి జిల్లా, మార్చి 5: (వుదయం) ప్రతినిధి: కనీస వేతనాన్ని నెలకు ?26,000గా నిర్ణయించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మార్చి 6న పెద్ద ఎత్తున కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ మండల కేంద్రంలో కరపత్రాలు ఆవిష్కరించారు.ప్రభుత్వంపై విమర్శలుసీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ, అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ కార్మికుల వేతనాలను పెంచుతామని హామీ ఇచ్చిందని, అయితే 15 నెలలు పూర్తయినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. కార్మికుల డిమాండ్లుషెడ్యూల్ పరిశ్రమల కార్మికులకు కనీస వేతనం ?26,000 నిర్ణయించాలనిసంబంధిత జీవోలు వెంటనే అమలు చేయాలనికార్మికుల హక్కుల కోసం నిరంతర పోరాటం కొనసాగించనున్నట్లు స్పష్టం చేశారు. ధర్నా చేపట్టనున్న నాయకులుఈ నిరసన కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మంద రాజేందర్, సీఐటీయూ నాయకులు అంబాల లక్ష్మణ్, చల్ల రాజయ్య, పాల అంజయ్య, మహేష్, కొమరయ్య, మధునయ్య తదితరులు పాల్గొననున్నారు. కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై ధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకులు కోరుతున్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం..



రాయపర్తి మార్చి 5(వుదయం ప్రతినిధి):ఎంపీపీఎస్ రాయపర్తి ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఈవోగా శివకుమార్ ఎంఈఓ గా సాత్విక్ హెచ్ఎం గా సంకీర్తనలు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ శ్రీధర్ పాల్గొనడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు స్వాతి, శ్రీదేవి, లక్ష్మి, మురళి ,వివేక్, నరేష్ రాజేంద్రప్రసాద్ లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏఐతో విద్యాబోధన : కలెక్టర్

మెదక్, ( 2025 మార్చ్ 05 వుదయం ప్రతినిధి : మెదక్ జిల్లాలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ తో విద్యాబోధన కార్యక్రమం పక్కాగా అమలు చేయడం జరుగుతుందని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మెదక్ జిల్లా మాసాయిపేట మండలంలో బుధవారం కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ తో విద్యాబోధన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో విద్యాబోధన కార్యక్రమం గురించి కలెక్టర్ విద్యార్థినీ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 06 ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో విద్యాబోధన కార్యక్రమం అమలు జరుగుతున్నట్లు వివరించారు.



తెలుగు, చదవడం, ఇంగ్లీషులో చదవటం మాట్లాడడం, గణితంలో ఆడిషన్స్, సబ్ట్రాక్షన్స్, మల్టిప్లికేషన్, డివిజన్స్ లలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించి తప్పొఒప్పులను సరి చేసుకుంటూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో విద్యాబోధన అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాథమిక పాఠశాలలో అమలు సత్ఫలితాలు దిశగా ముందుకు పోతుందని ఈ స్పందనను దృష్టిలో పెట్టుకొని వచ్చే సంవత్సరం మరిన్ని పాఠశాలల్లో అమలు జరిగేలా చర్యలు చేపడతామన్నారు. ఫౌండేషన్ లెర్నింగ్ వారికి సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే దృఢ సంకల్పంతో ముందుకు పోతున్నట్లు కలెక్టర్ వివరించారు. అనంతరం కలెక్టర్ అంగన్వాడి సెంటర్ ను పరిశీలించారు. చిన్నారులందరికీ నాణ్యమైన పౌష్టికాహారం అందజేయాలని ఈ సందర్భంగ మాట్లాడుతూ... అంగన్వాడీలలో చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందించాలని కోరారు. అంగన్వాడీల్లో తరగతి గదులు చిన్నారులను ఆకర్షించే విధంగా ఉండాలన్నారు. చిన్నారులకు అధిక సంఖ్యలో ఆటవస్తువులు, బొమ్మలు అందుబాటులో ఉంచాలన్నారు. పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలి. వంటకు నాణ్యమైన సరుకులను కూరగాయలను మాత్రమే వినియోగించాలన్నారు. అంగన్వాడీ చిన్నారుల స్వచ్ఛమైన తాగునీరు అందివ్వాలన్నారు. మరుగుదొడ్లను శుభ్రంగా ఉండాలన్నారు. అంగన్వాడీ పరిసరాలలో దోమలు వ్యాపించకుండా చెత్తను శుభ్రపరచాలి. చిన్నారులకు ఆటపాటలతో కూడిన చదువును నేర్పించాలని చెప్పారు. అన్ని రకాల రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలన్నారు. గర్భిణుల ఆరోగ్య స్థితిని పర్యవేక్షిస్తూ పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలని సూచించారు. చిన్నారుల తల్లిదండ్రులతో నెలవారీగా సమావేశాలు ఏర్పాటు చేసి పిల్లల ఆరోగ్య స్థితిని తెలుసుకోవాలని సూచించారు. ఎత్తు, బరువు వివరాలకు సంబంధించిన చిన్నారుల రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వీడ్కోలు సమావేశం

### ఇన్చార్జి ఎంపీడీవో శంకర్ చేసిన సేవలు మరువలేనివి.... ఎంపీడీవో చంద్రశేఖర్



అందోల్ , మార్చి05(వుదయం ప్రతినిధి): మెదక్ జిల్లా అల్లాదుర్గం మండల ప్రజా పరిషత్ ఇన్చార్జ ఎంపీడీవో గా గత మూడు సంవత్సరాలుగా సేవలందించిన కే శంకర్ కు అల్లాదుర్గం మండల ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ మండల అభివృద్ధి కోసం చేసిన సేవలు అమోఘమని కొనియాడారు. క్రింది స్థాయి ఉద్యోగుల పట్ల ప్రేమాభిమానాలు చూపుతూ వృత్తిపట్ల అంకితభావంతో పనిచేసేవారని గుర్తు చేశారు. పనిచేసిన రోజులలో పై అధికారుల ప్రశంసలు పొందడమే కాకుండా మండలానికి మంచి పేరు తేవడం గర్వకారణం అన్నారు. ఇలాంటి అధికారి బదిలీపై వెళ్లడం చాలా బాధాకరమని అయిన ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని పేర్కొన్నారు.

బదిలీపై వెళ్లిన ఇన్చార్జి ఎంపీడీవో శంకర్ మాట్లాడుతూ అల్లాదుర్గం మండలంలో మూడు సంవత్సరములు పని చేసినందుకు గర్వంగా ఉందని అందరి సహకారంతోనే ప్రజలకు మంచి సేవలు అందించామని పేర్కొన్నారు. తనకు తన తోటి ఉద్యోగుల సహకారం మరువలేనిదని కొనియాడారు.

తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సుధాకర్. జూనియర్ అసిస్టెంట్ సజ్జత్ అలీ, కార్యదర్శులు ,మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఇంద్రమ్మ ఇండ్ల భూమి పూజ పురంభించిన ఊరుకొండ ఎంపీడీవో కృష్ణయ్య



ఊర్కొండ మార్చి05(వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఈరోజు నర్సంపల్లి గ్రామాన్ని సందర్శించి ఇదివరకే ఎంపిక చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను చైతన్య పరచి ఈరోజు మరో నాలుగు ఇండ్లకు మార్క్ అవుట్ ఇప్పించి ముగ్గు పోయించడం జరిగింది. ఇంతకు ముందు కూడా నాలుగు ఇండ్లకు ముగ్గు పోయడం జరిగింది. ఈ సందర్శనలో శ్రీ వెంకటరెడ్డి, గోపాల్, శ్రీశైలం, నిరంజన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, శ్రీ లక్ష్మణ్, ఎంపీఓ, శ్రీ నర్సింహా, ఏపీఓ, శ్రీమతి మంజుల, పంచాయతీ కార్యదర్శి, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీసీ హాస్టల్ ను సందర్శించిన బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు



నిజాంసాగర్, మార్చి 05 (వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ లో పలు సమస్యలు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్ అన్నారు. ఈ మేరకు ఆయన నిజాంసాగర్ మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ ను బుధవారం సందర్శించారు. హాస్టల్ లో పలు సమస్యలను గుర్తించడం జరిగింది హాస్టల్లో విద్యార్థులకు తాగునీటి వసతి సరిగా లేదు తాగునీటిలో నలకలు మరియు కులాయి పరిశుభ్రంగా లేకపోవడం మరియు స్థానాల గదులు సరిగా లేకపోవడం బాత్రూంలో క్లీన్ గా లేకపోవడం బాత్రూంలో లైట్లు వెంటిలేషన్ లేకపోవడం రాత్రి సమయాల్లో బాత్రూంలోకి వెళ్లాలంటే బాత్రూంలో బల్బులు లేకపోవడం హాస్టల్లో పైకప్పు పెచ్చులు ఊడి కింద పడడం తో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు సమస్యలను హాస్టల్కు ఇంచార్జి వార్డెన్ ఉండడం పలు సమస్యలను గుర్తించామని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి హాస్టల్ వార్డెన్ లను భర్తీ చేసి రాష్ట్రంలో ఉన్న ప్రతి హాస్టల్ కు ఇన్చార్జి వార్డులను తీసేసి పర్మినెంట్ వార్డెన్లను నియమించాలని, ఈ సమస్యలను స్థానిక ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్ రావు, కలెక్టర్ ఆసీస్ సంగ్వాన్ లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి విద్యార్థులకు మెరుగైన ఆహారం మౌలిక సదుపాయాలు నూతన హాస్టల్ బిల్డింగ్, దాని చుట్టూ ప్రహరీ గోడ మంజూరు చేయించి విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో వారికి అవకాశాలు కల్పించాలని ఆయన కోరారు.. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్ జిల్లా ఉపాధ్యక్షుడు లోక సంతోష్, జిల్లా యువజన విభాగము అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ గౌడ్, జుక్కల్ ఇంచార్జ్ ఆకుల లక్ష్మణ్ యాదవ్, నిజాంసాగర్ మండల ఇంచార్జ్ నాగరాజు, నిజాంసాగర్ మండల అధ్యక్షుడు గాజుల చంద్రశేఖర్ పిట్లం మండల సోషల్ మీడియా ఇంచార్జ్ అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ముధోల్ ఎస్ఐ గ్రేట్

## చివరి నిమిషంలో విద్యార్థిని పరీక్షా కేంద్రానికి చేరవేసిన ఎస్ఐ సంజీవ్




ముధోల్, మార్చ్ 5 (వుదయం ప్రతినిధి)ముధోల్ మండల కేంద్రంలోని ఆయా పరీక్షా కేంద్రాల్లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఇంటర్ పరీక్షల నేపథ్యంలో ఉదయం 8 నుంచే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. ఓ విద్యార్థి మాత్రం గోవర్నమెంట్ జూనియర్ కాలేజ్ లో పరీక్ష రాయాల్సి ఉండగా పొరపాటున సోషల్ వెల్ఫేర్ గురుకుల కాలేజ్ లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రానికి వచ్చాడు. చివరి నిమిషంలో పరీక్ష కేంద్రం ఇక్కడ కాదని తెలియడంతో పరుగులు పెట్టాడు. అక్కడే విధినిర్వహణలో ఉన్న ముధోల్ ఎస్ఐ సంజీవ్ కుమార్ గమనించి వివరాలు తెలుసుకుని ఆ విద్యార్థిని పోలీసు వాహనంలో సరైన పరీక్ష కేంద్రానికి సమయానికి చేర్చి పరీక్ష రాసేలా చేశారు. సకాలంలో పరీక్షా కేంద్రానికి తీసుకొచ్చిన ఎస్సై కు ఆ విద్యార్థి కృతజ్ఞతలు తెలియజేశాడు. విద్యార్థి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పోలీస్ వాహనంలో విద్యార్థిని కేంద్రానికి చేరవేసిన ఎస్సైకి పలువురు అభినందించారు.

# ఎల్ఆర్ఎస్ పై 25 శాతం రాయితీ : కమిషనర్



మెదక్, ( 2025 మార్చ్ 05 వుదయం ప్రతినిధి : రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో మార్చి 31వ తేదీలోపు ఎల్ ఆర్ ఎస్ రుసుము చెల్లించిన వారికి 25 శాతం తగ్గింపు ఇస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ దేవేందర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2020 సంవత్సరంలో రూ.1000 చెల్లించి ఎల్ ఆర్ ఎస్ కొరకు రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్లాట్లో యజమానులకు ప్రభుత్వం మార్చి 31 2025 లోగా పూర్తి ఫీజు చెల్లించిన వారికి 25 శాతం రాయితీ లభిస్తుందని తెలిపారు. కావున ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# పోగుళ్లపెల్లి జడ్పీ హెచ్.ఎస్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




కొత్తగూడ మార్చి 05( వుదయం ప్రతినిధి): మండలంలోని పోగుళ్లపెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005 సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాలలో తాము చదివిన తరగతి గదులను సందర్శించి సంబరపడ్డారు. ఆనాటి మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. ప్రస్తుతం ఎవరు ఎక్కడ స్థిరపడ్డారు, ఏమేమి చేస్తున్నారని ఒకరినొకరు ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. గ్రూప్ ఫోటోలు దిగి, సామూహిక భోజనాలు చేశారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు బోధించి, విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, సారంగ పాణి,శ్రీధర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, లక్ష్మి నారాయణ లకు శాలువాలు, మెమెంటోళ్ళతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పెండ్లి రాజ శేఖర్,ఎం.నరేష్, జితేందర్ రెడ్డి, రవి, రాజు, రాధిక,జ్యోతి, దివ్య, రజిత లలిత, కవిత, అనిత తదితరులు పాల్గొన్నారు

# మహిళలు, బాలికల భద్రత కోసం పోలీస్ అక్క పేరుతో మరో ముందడుగు వేసిన జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల

## మహిళా దినోత్సవం సందర్భంగా సరికొత్త అడుగులతో ముందుకు సాగుతున్న నిర్మల్ జిల్లా పోలీసులు



ముధోల్, మార్చ్5 (వుదయం ప్రతినిధి) జిల్లాలో ప్రతి మాసంలో ఒక్క రోజు ఉమెన్ పిసీ లతో ప్రభుత్వ బాలికల విద్యాసంస్థలు సందర్శన... హాస్టల్స్ లో రాత్రి బస ఆరోజు అక్కడే భోజనం, విద్యార్తినుల స్థితిగతులు, సైబర్ క్రైమ్,బ్యాడ్ టచ్, గుడ్ టచ్ తో పాటు భద్రతపై సమీక్ష, విద్యార్థినులకు అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం సాయత్రం 4 గంటలకు జిల్లా పోలీస్ ముఖ్య కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ ఆ 18 మంది మహిళా అధికారులతో జూమ్ మీటింగ్ లను కండక్ట్ చేసి మహిళ అధికారులకు దిశా నిర్దేశాలు చేసారు.సైబర్ క్రైమ్, ఇతర వ్యవహారాల్లో ముఖ్యంగా విద్యార్థినులే ఎక్కువగా బాధితుల్యాగా ముందుంటున్నారని, పాఠశాల లోని విద్యార్తుల సమస్యలను నివారించ కలిగే దిశగా నిర్మల్ జిల్లా పోలీస్ యంత్రాంగం లిపోలీస్ అక్కలి అనే పేరుతో అడుగులు వేస్తున్నామని, ఒక సరికొత్త ఆలోచన ఒరవడితో,కేవలం అక్కడ ఒక మహిళ ఉంటే మాత్రమే ఆడపిల్లల సమస్య లను దగ్గరుండి అర్థం చేసుకుంటారనే ఉద్దేశం తో రాష్ట్రం లో ఎక్కడా లేని విధంగా జిల్లా లోని 18 పాఠశాలలకు 18 మంది మహిళా కానిస్టేబుల్ లను సంధాన కర్తలు గా నియమించి ఒక్కో పాఠశాలలను ఒక్కో మహిళ కానిస్టేబుల్ దత్తత తీసుకునే విధంగా చేసామనిఅంతే కాకుండా ఎస్పీ ఎప్పటికపుడు తన స్వీయ పర్యవేక్షణలో జూమ్ మాధ్యమం ద్వారా సమావేశాలను ఏర్పాటు చేసి మహిళ అధికారులకు శిక్షణ ఇచ్చి అక్కడున్న సమస్యలను ఎలా అధిగమించాలి అనే అధ్యయనం చేయడం జరుగుతుందని అన్నారు...జిల్లా లోని 18 %ఖ+ఎదీ% పాఠశాలలను ఒక్కో మహిళ కానిస్టేబుల్ దత్తత తీసుకొని ప్రతీ వారం ఆ పాఠశాలను సందర్శించి, వారికి సైబర్ నేరాల గురించి, స్త్రీ లకు సంబంధించిన లీగల్ ప్రొవిజన్స్ గురించీ మరియు వారికి కల్పించిన హక్కుల గురించి ఒక అక్క లాగా చాలా కూలంకుషంగా వివరించడం జరుగుతుందన్నారు... అంతేకాకుండా వారికి ఏమైనా సమస్యలు ఉంటే వాటిని ఎలా అధిగమించాలి అని కౌన్సిలింగ్ కూడా నిర్వహిస్థారన్నారు.. తద్వారా వారిలో ఎంతో మనోధైర్యాన్ని నింపుతారు, ఇలా చేయడం ద్వారా వారికి సమాజం లో ఎదురయ్యే ఎలాంటి సమస్యలనైనా ఎదుర్కొనే సామర్థ్యం పెంపొందుతుంది ముఖ్యంగా వారి భద్రత కు సంబంధించిన అంశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంటారు అంతే కాకుండా నెలలో విద్యార్థుల తో పాటు కలసి భోజనం చేసి ఒకరాత్రి అక్కడే విద్యార్థులతో పాటే నిద్రించి అక్కడ ఉన్న సమస్యల్ని దగ్గరుండి తెలుసుకుని వారితో



కలిసి మెలిసి ఉంటూ వారితో మమేకమై ఎప్పటి కప్పుడు వారి సాధక బాధకాలను తెలుసుకుంటూ వారి భద్రతకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తారు ఏ చిన్న సమస్య ఎదురైన ఎస్పీ దృష్టికి తీసుకు రావడం జరుగుతుందని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించె దిశగా అడుగులు వేస్తామని అందరూ సహకరించాలని జిల్లా ఎస్పీ జానకి ఒక ప్రకటనలో తెలిపారు...ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి ఏఎస్పీలు అవినాష్ కుమార్ ఐపీఎస్, రాజేష్ మీనా ఐపీఎస్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు...., KGBV యొక్క WPC ఇంచార్జ్లకు సంబంధించి సూచనలు...

1. మిషన్: కేజీబీవీ (కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ) పాఠశాలల్లోని బాలికల భద్రత, భద్రత మరియు శ్రేయస్సును క్రమబద్ధమైన పరస్పర చర్యలు మరియు కేటాయించిన మహిళా కానిస్టేబుళ్ల పర్యవేక్షణ ద్వారా నిర్ధారించడం. 2. సందర్శనల ఫ్రీక్వెన్సీ: లేడీ కానిస్టేబుళ్లు తమకు కేటాయించిన KGBV పాఠశాలకు నెలకు కనీసం ఒకసారైనా సందర్శిస్తారు. 3. సందర్శనల సమయంలో కార్యకలాపాలు: విద్యార్థులతో పరస్పర చర్య బాలికల ఆందోళనలు, మనోవేదనలు మరియు వేధింపులు లేదా భద్రతకు సంబంధించిన ఏవైనా సమస్యలను అర్థం చేసుకోవడానికి వారితో ఓపెన్ ఫోరమ్ లేదా ఒకరితో ఒకరు పరస్పర చర్చలు నిర్వహించండి. ప్రత్యేకించి ప్రారంభ సందర్శనల సమయంలో విశ్వాసం మరియు బహిరంగ సంభాషణలు వంటి విశ్వాసాన్ని పెంపొందించే కార్యకలాపాలలో పాల్గొనండి. 4. డ్రైవింగ్ మరియు ఓవర్నైట్ బస: కమ్యూనిటీ యొక్క భావాన్ని పెంపొందించడానికి మరియు జీవన మరియు భోజన పరిస్థితులను ప్రత్యక్షంగా గమనించడానికి లేడీ కానిస్టేబుల్స్ విద్యార్థులతో డిన్నర్ చేస్తారు. రాత్రిపూట భద్రతా చర్యలు మరియు మొత్తం పర్యావరణాన్ని అంచనా వేయడానికి పాఠశాల ప్రాంగణంలో రాత్రిపూట బస చేయాలి. 5. సంప్రదింపు సమాచార మార్పిడి: పాఠశాల వార్డెన్ మరియు హాస్టల్ ఇన్చార్జ్ యొక్క సంప్రదింపు వివరాలను పొందండి మరియు సాధారణ నవీకరణలు మరియు అత్యవసర పరిస్థితుల కోసం కమ్యూనికేషన్ లైను ఏర్పాటు చేయండి. అమ్మాయి విద్యార్థులకు వారి స్వంత సంప్రదింపు సంబర్లను అందించండి. వారు సంక్షోభ సమయాల్లో నేరుగా చేరుకోవడానికి వీలు కల్పిస్తుంది. 6. డాక్యుమెంటేషన్ మరియు రిపోర్డింగ్: పరస్పర చర్యల ఫోటోలు మరియు వీడియోలను క్యాప్సర్ చేయండి. భోజనం మరియు సందర్శన సమయంలో ఇతర ముఖ్యమైన కార్యకలాపాలు. ఈ విజువల్స్ ని వెంటనే నియమించబడిన వాట్సాప్ గ్రూపులలో షేర్ చేయండి. 7. వృత్తిపరమైన ప్రవర్తన పరస్పర చర్యల సమయంలో మరియు పాఠశాల ప్రాంగణంలో ఉ న్నప్పుడు అత్యున్నత స్థాయి వృత్తి నైపుణ్యాన్ని నిర్వహించండి. తగిన దుస్తులు ధరించండి మరియు పాఠశాల వాతావరణానికి గౌరవప్రదంగా మరియు విద్యార్థుల అవసరాలకు సున్నితంగా వ్యవహరించండి5. ఇష్యూ ఎస్కలేషన్: విద్యార్థులు లేవనెత్తిన ఏదైనా తీవ్రమైన సమస్యలు లేదా ఆందోళనలు లేదా కానిస్టేబుళ్లు గమనించినట్లయితే వెంటనే డాక్యుమెంట్ చేసి సీనియర్ అధికారులకు నివేదించాలి. 9. ఫాలో-అప్ చర్యలు: ప్రతి సందర్శన తర్వాత చేసిన పరిశీలనలు, సేకరించిన సమాచారం మరియు సిఫార్సు చేసిన ఏవైనా తదుపరి చర్యలను వివరించే సంక్షిప్త నివేదికను సిద్ధం చేయండి.గమనిక: ప్రారంభ సందర్శన కోసం ప్రత్యేక సూచనలు SHO (స్టేషన్ హౌస్ ఆఫీసర్) విద్యార్థులు మరియు హాస్టల్ ఇన్చార్జ్తో ప్రారంభ ఇంటరాక్షన్ సెషన్ పర్యవేక్షించడానికి మరియు మద్దతు ఇవ్వడానికి సంబంధిత మహిళా కానిస్టేబుల్ తో పాటు ఉంటారు. పాఠశాల అధికారులు మరియు విద్యార్థులతో సత్సంబంధాన్ని ఏర్పరచుకోవడంపై దృష్టి పెట్టండి, భవిష్యత్ సందర్శనలకు ఒక ఉ దాహరణగా ఉండండి



# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

## -మండల ప్రత్యేక అధికారి కరుణాకర్



అందోల్ , మార్చి05(వుదయం ప్రతినిధి): మెదక్ జిల్లా అల్లాదుర్గం మండల కేంద్రంలో గల వసతి గృహంలో విద్యను అభ్యసించే విద్యార్థులకు ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీల మెయిన్ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని అల్లాదుర్గం మండల ప్రత్యేక అధికారి కరుణాకర్ మండల అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం మెదక్ జిల్లా అల్లాదుర్గంలోని కస్తూరిబా బాలికల విద్యాలయం, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల తో పాటు ప్రాథమిక పాఠశాలను ఆయన తనిఖీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మంచి భోజనంతోపాటు వంటశాల గది శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. వసతి గృహాలలో నాణ్యతలేని భోజనం పెడితే సహించేది లేదని హెచ్చరించారు.ప్రభుత్వం పెంచిన మేను ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని కోరారు.ఈ సందర్భంగా కేజీబీవీ జూనియర్ కళాశాలను సందర్శించి నూతన భవనాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, పంచాయితీ కార్యదర్శి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు

### ఇంటర్ విద్యార్థులు పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరచాలి

ములుగు, మార్చి05(వుదయం ప్రతినిధి): రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా ఆత్మవిశ్వాసంతో ప్రశాంతంగా పరీక్షలు రాయాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు. బంగారు భవిష్యత్తుకు మరో అడుగు వేస్తున్న తరుణంలో లక్ష్యంపైనే విద్యార్థులు గురి పెట్టి ఉ త్తమ ప్రతిభ కనబరచాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క ఇంటర్మీడియట్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఉత్తమ ఫలితాలు సాధించాలి

## - అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో





మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి) డోర్నకల్: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో ఆకాంక్షించారు.ప్రధాన్ మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పథకంలో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్మించిన సైన్స్ ల్యాబ్ నుప్రారంభోత్సవం జరిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజానికి సేవలందించే పౌరులను తీర్చిదిద్దేది పాఠశాల దశలోనే అన్నారు. పది నుంచి ఉన్నత చదువుల వరకు దిశా నిర్దేశంతో కష్టపడి చదివిన యువత జీవితంలో గొప్పగా వెలుగొందుతారని అన్నారు. తొలుత సైన్స్ ఎగ్జిబిషన్ తిలకించిన ఆయన విద్యార్థుల పరిజ్ఞానాన్ని పరీక్షించారు.పాఠశాలకు కేటాయించబడిన ట్యాబ్ లు,ల్యాప్ టాప్ అడిషనల్ కలెక్టర్ ఉపాధ్యాయులు విద్యార్థులకు అందజేశారు.అనంతరం ఎస్బిఐ మేనేజర్ సుధాకర్ అందించిన పది సైకిళ్లను పేద విద్యార్థులకు అందజేశారు.పది విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో మాట్లాడారు.

# సామాజిక వర్గ పరిధిలో కేసుల పరిష్కార ప్రయత్నం జరగాలి.

## ప్రధాన న్యాయమూర్తి .బి.వి నిర్మలా గీతాంబ




సంగెం మార్చి05(వుదయం ప్రతినిధి): కుటుంబం సమాజంలోని వ్యక్తుల మధ్య వచ్చే వివిధ తగాదాలను పరిష్కరించే ప్రయత్నం సామాజిక వర్గ స్థాయిలోనే జరగాలని, అది కుటుంబానికి, సమాజానికి మేలు చేస్తుందని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.వి నిర్మలా గీతాంబ అన్నారు. వివాదాలను పోలీస్ స్టేషన్, కోర్టుల దాకా తీసుకవెళ్లినట్లయితే వ్యక్తుల మధ్య సంబంధాలు దెబ్బతింటాయని, ఇది సమాజానికి హానికరం అని అన్నారు. ఈ విషయంలో సామాజిక వర్గాలకు సంబంధించిన పెద్దలు పోషించవలసిన పాత్రను గురించి చర్చించటానికి వచ్చే శనివారం రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ హనుమకొండ కు హాజరవుతున్నారని తెలిపారు. శనివారం ఉదయం 9 గంటలకు హనుమకొండలోని కాళోజి కళాక్షేత్రంలో జరిగే ఈ కార్యక్రమానికి అన్ని సామాజిక వర్గాలకు సంబంధించిన కమ్యూనిటీ మీడియేటర్లు హాజరు కావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం..సాయి కుమార్, వరంగల్, హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, ఎం.రమేష్ బాబు, వివిధ సామాజిక వర్గాలకు చెందిన కమ్యూనిటీ మీడియేటర్లు పాల్గొన్నారు.

# మాదిగలకు మరియు అన్ని కులాలకు న్యాయం చేయాలి

ధర్మసాగర్ మార్చి05(వుదయం ప్రతినిధి): ఎస్సీల వర్గీకరణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన గౌరవ జస్టిస్ షమిం అక్తర్ నివేదికలో ఉన్న లోపాలను సరి చేసి ఎస్సిలలోని ఉన్న అన్ని కులాలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ఫలాలు అందేలా చూడాలనీ ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ రోజు ధర్మసాగర్ మండల కేంద్రములోనీ ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపెల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గంగారపు శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ, ఎస్సీల వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో 30 ఏళు _గా జరిగిన పోరాటం మాదిగలకు న్యాయంగా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ వాట రావాలని చెయ్యటం జరిగిందని కానీ ఇప్పుడు తెలంగాణాలో అత్యధికంగా జనాభా ఉన్న మాదిగలకు 11 శాతం రావల్సి ఉండగా



కమిషన్లో ఉన్న లోపం కారణంగా మాదిగలకు 9 శాతం మాత్రమే వచ్చిందని దాన్ని వెంటనే సవరించి మాదిగల జనాభా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. మరియు రేపు ప్రభుత్వం చేపట్టబోయే మంత్రి వర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని లేని పక్షంలో మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో మరో ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. మరియు ఉమ్మడి ఎస్సీలను మూడు గ్రూపులుగా కాకుండా పాత పద్ధతిలో ఉ న్న విధంగా నాలుగు ఏ బి సీ డీ లుగా వర్గీకరణ చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో

పుట్ట ప్రశాంత్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, మాచర్ల బాబు మాదిగ విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు, సింగారపు పవన్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు,
చిలుక రాజు మాదిగ ఎంఆర్పిఎస్ మండల ప్రధాన కార్యదర్శి,
ఎంఆర్పిఎస్ ఎంఎస్పీ మండల నాయకులు డప్పు కళాకారులు
కొట్టే శంకర్ మాదిగ,
కొంపాటి స్వామి,
సంద్ర సందీప్,
గంగారపు శ్రీధర్
మునిగాల శ్రీ పాల్,
సింగారపు జనార్ధన్
బొడ్డు కమలాకర్ మాదిగ,
పుట్ట నరేష్ మాది,
గంగారపు అజిత్ మాదిగ,
పులిపాక రాహుల్ మాదిగ, మాచర్ల పౌల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో నిరుపేదలకు ఆర్థిక సహాయం



కోదాడ టౌన్ మార్చి 5(వుదయం) ఆపదలో ఉన్న నిరుపేదలను ఆదుకునేందుకు కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో సహకారం అందించి అండగా ఉంటున్నామని సేవా సమితి సభ్యులు తెలిపారు. బుధవారం బైపాస్ రోడ్ లో నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణ మండపం వద్ద నిరుపేద కుటుంబాలకు, సమాజంలో వెనుకబడిన వర్గాలకు, ప్రతిభ కలిగి చదువు దూరమైన విద్యార్థులకు 1,10,000 ఆర్థిక సహాయాన్ని అందజేసి మాట్లాడారు. కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో కుల మతాలకు అతీతంగా అట్టడుగు వర్గాల ప్రజలను ఆదుకునేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తున్నామని తెలిపారు.

గతంలో ఎంతోమందికి సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్థిక సహకారం అందించామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెదనాటి వెంకటేశ్వరరావు, సురేష్, డాక్టర్ జాస్తి సుబ్బారావు, ముత్తవరపు పాండురంగారావు, రావెళ్ల సీతారామయ్య, ఫారమౌంటు అధినేత వెనిగళ్ళ సురేష్, గంట సత్యనారాయణ కాకర్ల వెంకటేశ్వరరావు, బొల్లు రాంబాబు, భ్రమరాంబ,అల్తాఫ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ.పురుష సమానత్వం పై పోరాడుదాం.

## -పి ఓ డబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి పూకే పద్మక్క.

బయ్యారం(వుదయం ప్రతినిధి)మార్చి 5.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం వెంకట్రాంపురంలో కామ్రేడ్ దొరన్న స్మారక భవన్లో ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ మండల అధ్యక్షురాలు బొల్లం సోమక్క అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి పూకే పద్మక్క. ఎండి కవితలు మాట్లాడుతూ దేశంలో మహిళలపై రోజురోజుకు దాడులు దౌర్జన్యాలు పెరుగుతున్నాయి వీటిని నియంత్రించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. మహిళలకు ఎన్ని చట్టాలు ఉన్నా అందని ద్రాక్ష పండు లాగానే మిగిలాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని చట్టాలు చేసినా అమలుకు నోచుకోవడం లేదని నేటికీ మహిళలు అనేక అవమానాలకు హింసలకు గ్యాంగ్ రేపులకు హత్యలకు అణిచివేతకు బలైపోతున్నారని ప్రభుత్వాలు చట్టాలు మాత్రం చోద్యం చూస్తున్నారని విమర్శించారు.నేటికీ దేశంలో దళిత అనవ అనగారిన మహిళలకు రక్షణ లేకుండా పోయిందని జీవించే హక్కును కూడా అరించి వేస్తున్నారని. బానిస సమాజంలో కూడా లేనివిధంగా బావిలో నీళ్లు ముట్టుకున్నారని చెరువులో స్నానం చేశారని మహిళలని వివరీతంగా



కొట్టుకుంటూ చిత్ర హింసలకు గురిచేసిన మహిళా హక్కుల చట్టాలు ఎన్నున్నప్పటికీ మహిళలకు రక్షణ రోజురోజుకు కరువైపోతుందని దీనంతటికీ ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలే కారణమని విమర్శించారు. ముఖ్యంగా దేశంలో హిందుత్వ మతోన్మాద ఫాసిస్టు విధానాల ఫలితంగానే మహిళలపై ఇలాంటి దారుణాలు హత్యలు జరుగుతున్నాయని వారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మహిళలందరూ ఐక్యంగా నడుంబిగించి స్త్రీ. పురుష సమానత్వం కోసం పోరాడుతూనే మహిళలపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాల.హత్యలకు వివేక్షతలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని మహిళలకు పిలుపునిచ్చారు. ఈ సదస్సులో కొండ సాయమ్మ. సెగ్గం సుజాత. కొక్కు లక్ష్మి.,లకం శోభ, సింగ్ విజయ, కన్నెబోయిన సుజాత, కిన్నెర కాశమ్మ, కమటం మంగమ్మ. చెట్టి వెంకటమ్మ.దిడ్డి అండం.వెరుగు యాకమ్మ. సింగు ఉపేంద్ర. ఆమెడ కళావతి. ముద్ది చెట్టి లక్ష్మి. జక్కుల నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఫిర్యాదు

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి) డోర్నకల్ స్థానిక మెయిన్ రోడ్ లో గల కూరగాయల మార్కెట్ ని త్వరిత గతిన కోర్టు కేసులను పరిష్కరించి వెజ్ నాన్ వెజ్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను నిర్మించి వీధి వ్యాపారులకు కూడా ఆ మార్కెట్లో స్థలం కేటాయించాలని డోర్నకల్ విచ్చేసిన అదనపు కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు ఎల్లావుల హరికృష్ణ వారితోపాటు యువజన నాయకులు 11వ వార్డు ఇన్చార్జి రెడ్డెబోయిన శంకర్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు దాసరి నాని ,కొండూరి నరేష్,ఏరువ పవన్ కొత్త యాకేష్ తదితరులు పాల్గొన్నారు



# ఉద్దీపన పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



నకిరేకల్ మార్చి5(వుదయంప్రతినిధి): నకిరేకల్ శాసనసభ్యులు ఎమ్మెల్యే వేముల వీరేశం స్థాపించిన ఉద్దీపన వివియం పాఠశాలలో నేడు అనగా తేదీ 5.3. 2025న ఉద్దీపన వివియం ఎయిడెడ్ పాఠశాల నందు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ హోదాలలో వారికి కేటాయించబడిన పోస్టులను సమర్థవంతంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ విద్యావేత్త ఉద్దీపన అడ్వైజర్ డాక్టర్ కె.ఎన్. ఆనందన్ విద్యార్థుల ఉద్దేశించి సందేశం ఇచ్చారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుంటారని మరియు బాధ్యతాయుతమైన పౌరులుగా తయారవుటకు ఇది వేదిక అవుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా స్వపరి పాలన కార్యక్రమంలో పార్టిసిపేట్ చేసిన విద్యార్థులకు బహుమతులను ఆనందన్ సార్ అందించారు. దినోత్సవం లో ఈ కార్యక్రమంలో 21 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా 20 మంది విద్యార్థులు మినిస్టర్, కలెక్టర్, డీఈవో ఎంఈఓ మరియు ఇతర పోస్టులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర భద్రయ్య ఉద్దీపన అకాడమీక్ కోఆర్డినేటర్ కె రామకృష్ణ ఉపాధ్యాయులు రామయ్య జీవన్ సోనీ హారతి నాగజ్యోతి నందన తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిబాయ్ మహిళా మండలి

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహిళా సాధికారిత ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు.

నర్సంపేట వుదయం ప్రతినిధి మార్చ్ 5. నర్సంపేట పట్టణంలోని డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కస్తూరిబాయి మహిళా మండలి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహిళా సాధికారత కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరిగాయి. నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ సృష్టిలో స్త్రీ పాత్ర చాలా గొప్పదని వారికి సాటి మరెవరూ లేరని, స్త్రీ వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని తెలిపారు. కళాశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువు పూర్తి అవగానే సాధారణ మహిళ లాగా ఇంట్లో పనికి పరిమితం కాకుండా ఒక్కొక్కరు వారికి ఇష్టమైన రంగంలో ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా ఐ ఎం ఎ కార్యదర్శి, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ పి భారతి మాట్లాడుతూ మహిళల్లో అత్యధికంగా రక్తహీనత ఉందని, ప్రతి స్త్రీ కుటుంబ సభ్యులందరి ఆరోగ్యాల పట్ల శ్రద్ధ చూపిస్తుంది కానీ తన ఆరోగ్యం మాత్రం పట్టించుకోవడంలేదని దీనివల్ల రానున్న రోజుల్లో అనేక రకాల ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కిషోర బాలికల నుండి ప్రతి ఒక్కరూ క్యాన్సర్ నివారణ తీసుకోవాలని దానికి సంబంధించిన వివరాల కోసం తనను సంప్రదించాలని తెలిపారు.ఐ సి డి స్ నర్సంపేట ప్రాజెక్టు సి పి డి ఓ మధురిమ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై మాట్లాడుతూ మహిళలు ఎప్పుడూ తమ హక్కుల సాధన కోసం పోరాడుతూనే ఉండాలని మహిళల పోరాట స్పూర్తిలో భాగంగానే తమకంటూ ఒక ప్రత్యేక రోజు కావాలని పోరాడి అంతర్జాతీయ స్థాయిలో మహిళా దినోత్సవాన్ని సాధించారని తెలిపారు. మహిళా సాధికారత అంటే ఒక ఉత్సవం కాదని మహిళ సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా చైతన్యవంతురాలు అయినప్పుడే సాధికారక సాధ్యమవుతుంది కాబట్టి ప్రతి మహిళా విద్యావంతురాలై సమాజాభివృద్ధిలో భాగస్వామి కావాలని తెలిపారు. కస్తూరిబాయి మహిళా మండలి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుర్రపు అరుణ, నల్లభారతి, డిగ్రీ కళాశాల మహిళా సాధికారత కన్వీనర్ ప్రొఫెసర్ రజిత మాట్లాడుతూ స్త్రీలు కుటుంబ కట్టుబాట్లతో గృహిణిగా ఉండే వ్యవస్థ నుండి ఆధునిక సమాజంలో ఇంటి పని వారి నుండి మొదలు పైలెట్ వరకు మహిళలు ప్రతి రంగంలో రాణిస్తున్నారని, విద్యార్థి దశ నుండి ప్రతి ఒక్కరు కూడా విద్యతోపాటు అన్ని రంగాలలో ముందుండాలని పిలుపునిచ్చారు. కస్తూరిబాయ్ మహిళా మండలి ఆధ్వర్యంలో కళాశాలలోని విద్యార్థినులకు ఆటల పోటీలు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతి ప్రధానం చేయడం జరిగింది. అనంతరం అతిధులు అందరికీ శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ దంపతులు, డా. భారతి, సి పి డి ఓ మధురిమ, కళాశాల మహిళా సాధికారత కమిటీ కన్వీనర్ రజిత, కస్తూరిబాయి మహిళా మండలి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుర్రపు అరుణ నల్ల భారతి, పాకాల మహిళా బ్యాంక్ అధ్యక్షురాలు పెండెం రాజేశ్వరి, మహిళా మండలి కార్యవర్గ సభ్యులు జయప్రద, సరళ, అన్నపూర్ణ, ఉమాదేవి, శ్యామల, తేజమ్మ, శిరీష, కవిత, కళావతి, మహిళా సమన్వయ సమితి ప్రధాన కార్యదర్శి గొర్రె రాధ, సూపర్వైజర్స్, అంగన్వాడీ టీచర్స్, కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.



# దైవచింతనతోనే మనశ్శాంతి.. ఎమ్మెల్యే మందుల సామెల్



తుంగతుర్తి/ శాలిగౌరారం, మార్చి 5,(వుదయం ప్రతినిధి): దైవచింతనతోనే మనశ్శాంతి కలుగుతుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. బుధవారం రోజు నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండలం, వల్లాలలోని శ్రీ శ్రీ శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నవరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం రోజు జరుగుతున్న ఆంజనేయస్వామి ప్రభల కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేవాలయాలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తుందని, వల్లాల ఆలయానికి కావలసిన సౌకర్యాలను కల్పిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి వావిలాల రామలింగయ్య శర్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అన్నె బోయిన సుధాకర్, మండల పార్టీ అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి, వల్లాల మాజీ సర్పంచ్ షేక్ ఇంతియాజ్, భూపతి అంజయ్య, భూపతి అంజయ్య, వేముల గోపీనాథ్, రాచకొండ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షల సరళి పరిశీలన



మెదక్, ( 2025 మార్చ్ 05 వుదయం ప్రతినిధి : బుధవారం మెదక్ జిల్లా కేంద్రంలో బాలుర జూనియర్ కళాశాల, టి జి ఆర్ ఎస్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరుపై ఆరా తీశారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల పనితీరు, స్క్రైబ్ విధానం గురించి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయని పరీక్ష మొదటి రోజు 6410, పరీక్ష రాయాల్సి ఉండగా 6,180 మంది పరీక్షకు హాజరయ్యారని 230 వివిధ కారణాల వల్ల పరీక్షకు హాజరు కాలేదని తెలిపారు. పరీక్షా కేంద్రంలో తాగునీటి వసతి, మెడికల్ సిబ్బంది, మూత్రశాలలు అందుబాటులో సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు. సరిపడా ఔషధాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్ లను అందుబాటులో ఉంచుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలను నిర్వహించాలని, పరీక్ష పూర్తైన వెంటనే జవాబు పత్రాలను పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత ప్రాంతాలకు తరలించాలని, ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిగేలా చూడాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే కేంద్రంలోకి అనుమతించాలని, ఎలక్ట్రానిక్ గడియారాలు, మొబైల్ ఫోన్ల వంటి ఉపకరణాలను ఎట్టి ప రి స్థి తు ల లో న ా అ ను మ తి ం చ కూ డ ద ని సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవి, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బైబిల్ మిషన్ మందిరంలో ఉపవాస ప్రార్ధనలో ప్రారంభం



మార్చి 5 దమ్ముపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మందలపల్లి ప్రకాష్ నగర్ కాలనీ లో ఉన్న బైబిలు మిషను మందిరంలో భస్మ బుధవారం తో 40 దినాల ఉపవాస ప్రార్ధన ప్రారంభం అయ్యాయి అని పాస్టర్ సరిహద్దుల సువర్ణ కుమార్ తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని క్రైస్తవులు అన్ని గ్రామాల నుండి ఈ పండుగకు తరలివచ్చారు అని దేశం శాంతి భద్రతలతో ఉండాలని ప్రజలందరి క్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు జరిగించారు అని ఆయన తెలియజేశారు ఈ వేడుకలో పాస్టర్ సరిహద్దుల సువర్ణ కుమార్ గారు మాట్లాడుతూ క్రీస్తుశకం 325 సంవత్సరములో నైసియా అనే ప్రాంతంలో కాన్స్టైన్ చక్రవర్తి ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ క్రైస్తవ సమావేశంలో క్రైస్తవుల లెంటు దినాలు 40 రోజుల ఉపవాస ప్రార్ధనలు ప్రారంభించబడ్డాయి అని తెలియపరిచారు ఈ 40 రోజుల్లో మార్చి 4వ తారీకు భస్మ బుధవారము ఏప్రిల్ 13 వ తారీకు మట్టలాదివారము ఏప్రిల్ 17వ తారీకు పరిశుద్ధ గురువారము ఏప్రిల్ 18 వ తారీకు గుడ్ ఫ్రైడే ఏప్రిల్ 20వ తారీకున ఈస్టర్ పండుగతో ఈ నలభై రోజుల ఉపవాసాలు పూర్తి అవుతాయని తెలియపరిచారు ఈ నలభై రోజులు ఉపవాసం ఉన్న సంఘస్తులకు ప్రార్ధన అనంతరం సాయంత్రం ఉచిత భోజన ఏర్పాట్లు చేయబడతాయి ఈరోజు భస్మ బుధవారం వేడుకలో సంఘ పెద్దలు సన్నిధి స్త్రీలు సంఘస్తులు పాల్గొన్నారు

# ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణలో మాదిగలకు 11 శాతం రిజర్వేషన్లు వర్తింపజేయాలి.



హైదరాబాద్,మార్చి05(వుదయం ప్రతినిధి): ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి మాదిగ.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణలో మాదిగలకు 11 శాతం రిజర్వేషన్లు వర్తింపజేయాలని ఎమ్మార్పీఎస్ఎంఎస్పీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి మాదిగ డిమాండ్ చేశారు బుధవారం జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో డబ్బులతో ప్రదర్శన ర్యాలీని చేయడం జరిగిందని ఈ సందర్భంగా చంద్రమౌళి మాదిగ మాట్లాడుతూ ఆగస్టు 1 వచ్చినటువంటి తీర్పును అనుసరించి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రిటైర్డ్ జడ్జి గారు షమీం అక్తర్ గారితో కమిటీ వేయడం జరిగింది కమిటీ నిర్ణయం మేరకు 15 లక్షలు ఉన్నటువంటి మాలలు మరియు ఉపకులాలకు 5% పర్సెంట్ రిజర్వేషన్లు 33 లక్షలు ఉన్నటువంటి మాదిగ మరియు మాదిగ ఉపకులాలకు 9% రిజర్వేషన్లను ఇవ్వడం పట్ల పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు మరో పోరాటానికి తెరలేపి మాదిగలకు 11% రిజర్వేషన్లు ఇచ్చి ఏబిసిడిలుగా వర్గీకరించాలని డిమాండ్తో తెలంగాణ రాష్ట్రంలో లక్షల డబ్బులు వేల గొంతుల నినాదంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలాది కార్యకర్తలతో కళాకారులతో మహాప్రదర్శన చేయడానికి ఆదేశించడం జరిగిందని దానిలో భాగంగానే జిల్లా కేంద్రంలో జిల్లా కేంద్రంలో మహా ప్రదర్శన చేయడం జరిగింది అని చంద్రమౌళి మాదిగ తెలియజేయడం జరిగింది రెండు మంత్రి పదవులు ఇవ్వాలని అసెంబ్లీలో 11 శాతం రిజర్వేషన్లు వెంటనే ఆమోదింప చేయాలని

లేనిపక్షంలో గౌరవ శ్రీ మందకృష్ణ మాది గ కి ఆదేశాల మేరకు ఎలాంటి చంద్రమౌళి మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్పిజిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎసజిల్లా ఉపాధ్యక్షులు దొర్నాల రాజేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి అంతడుపుల సురేష్ మాదిగ జిల్లా సీనియర్ నాయకులు దొర్నాల సారయ్య మాదిగఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు నేర్పాటి అశోక్ మాదిగ ఎం వై ఎస్జిల్లా అధ్యక్షులు మంద తిరుపతి ఎమ్మెస్ ఎఫ్జిల్లా అధికార ప్రతినిధి మడిపల్లి సుమన్ మాదిగ మాదిగ ఎమ్మార్పీఎస్ రామ్ రామ్ చంద్ర మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రేణిగుంట్ల సంపత్ మాదిగ మంద సాంబయ్య రొంటల సంపత్ చిట్యాల సమ్మయ్య ఆతుకూరి బాలరాజు ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు దొర్నాల భరత్ మాదిగ ఎమ్మెస్ పిమండల అధ్యక్షుడు ఎర్ర భద్రయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సిరుపంగ చంటి మాదిగ ఎమ్మార్పీఎస్ టేకుమట్ల మండల అధ్యక్షులు రేణిగుంట శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ చిట్యాల మండల అధ్యక్షులు దొడ్డే శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ గోరుకొత్తపల్లి మండల అధ్యక్షులు బట్టు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ కాటారం మండల అధ్యక్షులు మంథని చిరంజీవి మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బోడికల శ్రీకాంత్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు ఎర్ర వంశీ మాదిగ బోడికాల సమ్మయ్య ఎమ్మెస్ ఎఫ్ టేకుమట్ల మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ ఎమ్మార్పీఎస్ మొగుళ్ల పెల్లి మండల ఇన్చార్జి రొంటల రాజ్ కుమార్ మాదిగ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## పోలీస్ బందోబస్తు మధ్య ఆన్సర్ పేపర్లు తరలించాలి

మక్తల్, మార్చి05(వుదయం ప్రతినిధి): పరీక్షలు పూర్తైన తరువాత ఆన్సర్ పేపర్లు పోలీస్ బందోబస్తు మధ్య తరలించాలని డీఎస్పీ లింగయ్య అన్నారు. బుధవారం ఉట్కూర్ మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలోని ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. పోలీస్ బందోబస్తును తనిఖీ చేశారు. ఎంతమంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు అనే విషయాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పరీక్ష ప్రారంభం నుండి పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.

# ఎండిన కాలువలను పొలాలను పరిశీలించిన వంటేరు ప్రతాప్ రెడ్డి

## నూనె కుమార్ యాదవ్ పార్టీ శ్రేణులు





కొండపాక మార్చి05(వుదయం ప్రతినిధి): ఎండిపోతున్న పొలాలు, నిర్మానుష్యంగా మారిన పూర్తి కానీ కాలువలను పరిశీలించారు వంటేరు ప్రతాప్ రెడ్డి. బుధవారం రోజు మండల పార్టీ అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, రైతులతో కలిసి కొండపాక మండలపరిధిలోని దమ్మక్క పల్లి గ్రామంలో ఎండిన పోయిన పంట పొలాలను పరిశీంచారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మా బిఆరెస్ ప్రభుత్వ సమయం లోఎర్రటి మండుటెండల్లో కూడా కనిపించే చెరువులు, డాము లు నేడు ఎడారి లాగా మారిపోయాయి అన్నారు. ఇదంతా కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధత పాలనా వల్లే అంటూ, గోదావరి జలాలతో నిండుకుండలా ఉండే తపాస్ పల్లి నుండి కొండపాక మండలానికి డీ -4 కాలువ నేడు పిచ్చి చెట్లు, పూడిక మట్టితో నిండి పోయి రైతుల పాలిట యమ పాశాలు గా మారాయి అన్నారు. కెసిఆర్ హయాంలో పచ్చని పొలాలు, గోదావరి జలాలతో ఎటు చూసినా పచ్చని పొలాలతో కనులకు విందు గా కనపడేది కానీ ఇపుడు నీళ్లు అందక ఎండిపోతున్న పొలాలు మాత్రమే కనపడుతున్నాయి అన్నారు. పెట్టుబడులు పెట్టి ఎండిపోతున్న పొలాలను చూస్తూ కన్నీరు పెట్టె రైతుల శాపం కాంగ్రెస్ ప్రభుత్వానికి కచ్చితంగా తగులుతుంది అన్నారు. ఇటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి తపస్పల్లి రిజర్వాయర్ నుండి డీ-4కెనాల్ ద్వారా కొండపాక మండల రైతులకు అందించాలని డిమాండ్ చేసారు. లేని పక్షంలో రైతులతో కలిసి రాజీవ్ రహదారిని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు మాజీ ఎఫ్డీసి ఛైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, సుమారు ఆరు వేల ఎకరాల పంటలను రేవంత్ రెడ్డి అనాలోచిత పాలనలో నాశనం అవుతున్నాయి అన్నారు.ముందు చూపు లేని కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వాయర్లను, చెరువులను, చెక్ డాంలను నింపక పోవడంతో భూగర్భ జలాలు అడగంటి పోయి బోర్లు ఎండిపోతున్నాయనన్నారు. ఈ విషయం లో అధికారులకు,ఈఎంసి, డీఈ, ఏ ఈ లు, ఇరిగేషన్ అధికారులకు ఎన్ని ఫోన్లు చేసిన నీటి సమస్య తీర్చే నాదుడే కరువయ్యారుఅన్నారు. గజ్వేల్ నియోజక వర్గానికి అందాల్సిన నీటిని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ జిల్లాకు తరిలించుకు పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ ర్యగల సుగుణ, దుర్గయ్య, మాజీ జెడ్పిటిసి అనంతుల అశ్విని ప్రశాంత్, మాజీ ఎంపీపీ రాధాకృష్ణారెడ్డి, హెమ్మల రాజిరెడ్డి,సంజీవరెడ్డి,రవీందర్,సురేందర్ రెడ్డి, ముస్త్యాల కనకయ్య, అహ్మద్,కురాటి రమేష్,నరసింహ రెడ్డి,కనకయ్య,దున్న సాయిలు,నర్సయ్య,తిరుపతి,ఎలుక రాజిరెడ్డి,గొట్టే ఎల్లయ్య,వెంకటేశం,నిల వెంకటేశం,పిడిచెట్టి శ్రీనివాస్,ఎండీ మజార్, వడ్ల రాములు,చెంది మల్లికార్జున,రాములు,అంబటి భాను,యాదగిరి,సున్నం భాస్కర్,కోడెల మల్లేశం,ఐలయ్య,స్వామి,విష్ణు,సీత కనకయ్య,పెరుగు ఆంజనేయులు,స్వామి,చంద్ర శేఖర్,గొడుగు యాదగిరి రైతులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది


సిద్దిపేట, మార్చి05(వుదయం ప్రతినిధి): ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని తెలంగాణ బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగ్గు మల్లారెడ్డి అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాకతీయ టెక్నో స్కూల్ లో ఏర్పాటు చేసిన స్వపరిపాలన దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా ఉండే క్షణాలు కలకాలం గుర్తుంటాయన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



పాపన్నపేట మార్చి05(వుదయం ప్రతినిధి): మండల పరిధిలోని ఎల్లాపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బుధవారం స్వయం పాలన దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. మండల విద్యాధికారిగా బద్దిగారి మనస్విని, ప్రధానోపాధ్యాయులుగా ఎముడాల సహస్ర, ఉపాధ్యాయులుగా ఇతర విద్యార్థిని విద్యార్థులు వ్యవహరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు దత్తు రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్రమ్ గౌడ్, ఉపాధ్యాయ సిబ్బంది వరలక్ష్మి, నాగరాణి, జయవర్ధన్ సింగ్, కాంప్లెక్స్ సిఆర్పి మహేశ్వరి,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ రేణుక,సిబ్బంది మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.





# బిజినెస్



# రుణాలకు మహిళల పరుగు

## క్రెడిట్ స్కోర్ పర్యవేక్షణ కూడా ఎక్కువే.



మహిళలు రుణాల కోసం పురుషులతో పోటీ పడుతున్నారు. గత ఐదేళ్ల కాలం (2019–2024)లో రుణాలు తీసుకునే మహిళల సంఖ్య 22 శాతం పెరిగిందని, వారిలో అధిక శాతం మంది సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాల వారేనని ట్రాన్స్ యూనియన్ సిబిల్, నీతి ఆయోగ్‌కు చెందిన మహిళా ఆంత్రప్రెన్యూర్‌షిప్ ప్లాట్‌ఫామ్(డబ్ల్యూఈపీ), మైక్రోసేవ్ కన్సల్టింగ్ (ఎంఎసీసీ) ఉమ్మడిగా విడుదల చేసిన నివేదిక వెల్లడించింది. రుణగ్రహీతల నుంచి నిర్మాతలుగా పరివర్తన: భారత ఆర్థిక వృద్ధి కథనంలో మహిళల పాత్ర" పేరిట ఈ నివేదిక రూపొందించారు. వారు తీసుకుంటున్న రుణాల్లో అధిక మొత్తం వినియోగ డిమాండ్ పెరగడానికే పోతున్నదని, వ్యాపారాలకు పోతున్న సొమ్ము చాలా తక్కువగా ఉంటున్నదని ఆ నివేదికలో తెలిపారు. వ్యాపార అవసరాల కోసం రుణాలు తీసుకున్న వారి సంఖ్య కేవలం 3 శాతం ఉన్నట్టు పేర్కొన్నారు. వ్యక్తిగత రుణాలు, కన్స్యూమర్ డ్యూరబుల్ రుణాలు, ఇంటి రుణాలు వంటి వ్యక్తిగత రుణాల వాటా 42 శాతం ఉండగా బంగారం రుణాల సంఖ్య 38 శాతం ఉంది. మహిళలు రుణాలు తీసుకోవడమే కాకుండా క్రెడిట్ స్కోర్‌ను చురుగ్గా పర్యవేక్షించుకుంటున్నారని నీతి ఆయోగ్ తెలిపింది. గత ఏడాది డిసెంబర్ నాటికి 2.7 కోట్ల మంది మహిళలు క్రెడిట్ స్కోర్ పర్యవేక్షించుకోవడం వారిలో పెరుగుతున్న ఆర్థిక చైతన్యానికి చిహ్నమని తెలిపింది. 2024లో ఇలా స్వయం పర్యవేక్షణ చేసుకున్న మహిళల వాటా మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో 49 శాతం ఉన్నట్టు ఆ నివేదిక తెలిపింది.

# ఐదు లక్షల స్మార్ట్ ఏసీల విక్రయ లక్ష్యం




ప్రముఖ ఎయిర్ కండీషనింగ్ ఉత్పత్తుల కంపెనీ బ్లూస్టార్ లిమిటెడ్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024–25)లో 5 లక్షల యూనిట్ల స్మార్ట్ ఏసీలను విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇంతక్రితం ఏడాది 70,000 యూనిట్ల అమ్మకాలు చేసినట్లు బ్లూస్టార్ మేనేజింగ్ డైరెక్టర్ బి త్యాగరాజన్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయన నూతన శ్రేణి ఎసిలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. తమ కంపెనీ 0.8 టీఆర్ నుంచి 4 టీఆర్ సామర్థ్యం కలిగిన 150 ఏసీలను కొత్తగా అందుబాటులోకి తెచ్చిందన్నారు. వీటి ధరలు రూ.28,990 నుంచి ప్రారంభం అవుతాయన్నారు. ఇందులో 40 వెూడళ్లు స్మార్ట్‌వైఫై ఎసిలని వెల్లడించారు.గది ఏసీల్లో తమకు 13.75 శాతం మార్కెట్ వాటా ఉందన్నారు. వచ్చే ఏడాది దీన్ని 14.5 శాతానికి చేర్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రూ.100 కోట్లతో ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసిటీ ప్లాంట్‌ను విస్తరించనున్నామన్నారు. 2025–26లో మొత్తంగా రూ.200 కోట్ల మూలధన వ్యయం చేయనున్నామన్నారు. ప్రస్తుతం తమ అన్ని ప్లాంట్ల ఉత్పత్తి సామర్థ్యం 14 లక్షల యూనిట్లుగా ఉందని.. క్రమంగా దీన్ని 18 లక్షల యూనిట్లకు చేర్చాలని నిర్దేశించుకున్నామన్నారు. శ్రీసిటీ ఉత్పత్తి సామర్థ్యం 6.5 లక్షల యూనిట్లుగా ఉందని.. వచ్చే ఏడాదిలో 8.25 లక్షల యూనిట్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

బ్లూస్టార్ వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్) గిరిష్ హింగోరని మాట్లాడుతూ.. స్మార్ట్ ఏసీల్లో వాయిస్ కమాండింగ్, ఎఐ ఫీచర్లు కలిగిన ఉత్పత్తులను అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొత్తంగా 15 లక్షల యూనిట్ల అమ్మకాలను అంచనా వేస్తున్నామన్నారు. 2023–24లో 10 లక్షల యూనిట్ల విక్రయాలు చేశామన్నారు. స్మార్ట్ ఏసీ విక్రయాలపై ప్రధాన దృష్టి కేంద్రీకరిస్తోన్నామన్నారు.

# వాణిజ్య యుద్ధంతో క్షీణించిన ప్రపంచ స్టాక్ మార్కెట్లు



ప్రపంచ ఆర్థికవ్యవస్థపై వాణిజ్య యుద్ధం ప్రభావాలతో ఆందోళనలు పెరగడంతో బంగారం, స్వల్పకాలిక బాండ్లు, మేజర్ కరెన్సీలు తరలిపోవడంతో అన్ని చోట్లా స్టాక్స్ తీవ్రంగా దెబ్బతిన్నాయి. చమురు క్షీణించింది. న్యూయార్క్ నుండి లండన్, టోక్యో వరకు ఈక్విటీలు పడిపోయాయి. స్టాక్ మార్కెట్ ఇండెక్స్ 500 (mdt & |¾) ఎన్నికల ర్యాలీ తర్వాత 3.4 ట్రిలియన్లు తుడిచిపెట్టుకుపోయింది. దాదాపు ఒక శతాబ్దంలో ఎన్నడూ లేనంతగా చైనా, కెనడా, మెక్సికోలపై అమెరికా కొత్త సుంకాలను విధించిన సంగతి తెలిసిందే. ప్రతి చర్యగా ఆయా దేశాలు కూడా అమెరికా దిగుమతులపై సుంకాలు విధిస్తున్నాయి. 2025లో ఫెడరల్ రిజర్వ్ మూడు క్వార్టర్ పాయింట్ల రేటు కోతలలో వ్యాపారులు పూర్తిగా ధర నిర్ణయించారు. ఎస్ & పి 500లో 1.9 శాతం పడిపోయింది. నాస్–డాక్ 100– 1.7 శాతం నష్టపోయింది. డొ.జోన్స్ ఇండస్ట్రియల్ యావరేజ్ 1.7 శాతం పడిపోయింది. మాగ్నిఫిసెంట్ సెవెన్ మెగాక్యాప్స్ గేజ్ 2.8శాతం పడిపోయింది. రస్సెల్ 2000 – 2.4శాతం పడిపోయింది. పదేళ్ల ట్రెజరీలపై దిగుబడి నాలుగు బేసిస్ పాయింట్లు తగ్గి 4.11 శాతానికి చేరుకుంది. డాలర్ మార్క్‌లో పెద్దగా మార్పు రాలేదు. ప్రధాన కరెన్సీల్లో స్విస్ ఫ్రాంక్ , జపనీస్ యెన్‌లు పెరగగా, మెక్సికో పెసో నష్టాలకు దారి తీసింది. కెనడా లూనీ హెచ్చుతగ్గులకు గురైంది. అమెరికా కార్పోరేట్ క్రెడిట్ మార్కెట్‌లో నష్టాలను కొలిచే డెరివేటివ్స్ సూచికలు వేగం పుంజుకున్నాయి. ట్రంప్ తిరిగి అమెరికా అధ్యక్షులుగా ఎన్నిక కావడం వాల్‌స్ట్రీట్‌లో సంబరాలు జరుపుకునేందుకు కారణమైంది. ఎందుకంటే ట్రంప్ పరిపాలన ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తుందని పందెం వేసుకున్నారు.

# గూడ్స్, ప్యాసింజర్ వాహనాల్లో ఇక ఆ డివైజ్ తప్పనిసరి !



కొత్తగా వాహనాలు కొనబోతున్న వారికి అలర్ట్. ప్రతీ ట్యాక్సీ, ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు, గూడ్స్ వాహనాలకు 'వెహికల్ లొకేషన్ ట్రాకింగ్ డివైజ్ (వీఎల్టీడీ)'లను అమర్చుకోవడాన్ని తెలంగాణలో తప్పనిసరి చేయనున్నారు. దీంతో ఈ నిబంధనను అమలు చేయనున్న దేశంలోనే తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలువనుంది. సరుకు రవాణా వాహనాలతో పాటు ప్రయాణికుల వాహనాలకు తప్పనిసరిగా వీఎల్టీడీ ఉండాలని తెలంగాణ రవాణా శాఖ అధికారులు అంటున్నారు. రాష్ట్రంలో ఈ నిబంధన అమలుకు అనుమతి కోరుతూ కేంద్ర రవాణా శాఖ అధికారులకు ఇటీవలే లేఖ రాశామని తెలిపారు. అవసరమైతే హైదరాబాద్‌లోని ఖైరతాబాద్‌లో ఉన్న రవాణాశాఖ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసి, అత్యవసర సమయంలో వీఎల్టీడీ అమర్చిన వాహనాల కదలికలపై నిఘా ఉంచుతామని చెబుతున్నారు. రాష్ట్రంలో కొత్తగా రిజిస్ట్రేషన్ చేయించుకునే ప్రతీ ట్యాక్సీ, ప్రైవేటు ట్రావెల్స్ బస్సు, గూడ్స్ వాహనాలతో పాటు ఇప్పటికే తిరుగుతున్న ఈ రకం వాహనాలకు వీఎల్టీడీలను (Location Tracking Device) అమరుస్తామని అంటున్నారు. ఏ వాహనంలోనైనా అనుకోని ఘటనలు జరిగితే, క్షణాల్లో పోలీసులు వాహనాన్ని వెంబడించి పట్టుకోవచ్చు. అయితే తప్పనిసరిగా వాహనం నంబరు లేదా వాహనం నంబరులోని కనీసం చివరి నాలుగు అంకెలను చెప్పాలి. కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణ రవాణా శాఖకు అనుమతులు వచ్చిన తర్వాత ప్రయాణికుల వాహనాలు, గూడ్స్ వాహనాలను తయారు చేసే కంపెనీలకు రాష్ట్ర ప్రభుత్వం గైడ్ లైన్స్‌ను జారీ చేస్తుంది. వాహనాన్ని తయారు చేసే క్రమంలోనే వీఎల్టీడీని అమర్చాలని నిర్దేశిస్తుంది. ఇప్పటికే వినియోగంలో ఉన్న వాహనాల్లో వీఎల్టీడీ పరికరాన్ని అమర్చేందుకు దాదాపు రూ.10వేలు ఖర్చవుతాయి. లొకేషన్ ట్రాకింగ్ పరికరం లేని వాహనాలను రవాణా శాఖ అధికారులు సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తారు.

# తయారీ, ఎగుమతుల ప్రోత్సాహానికి రెండు కొత్త కార్యక్రమాలు



ప్రపంచం యావత్తు విశ్వసనీయ భాగస్వామిగా భారత్ వైపు ఆసక్తిగా ఎదురు చూస్తున్న నేపథ్యంలో ప్రపంచ స్థాయిలో అందుబాటులోకి వస్తున్న అవకాశాలు అందిపుచ్చుకునేందుకు సంసిద్ధం కావాలని ప్రధాని నరేంద్ర మోదీ పారిశ్రామిక రంగానికి పిలుపు ఇచ్చారు. తయారీ, ఎగుమతి రంగాలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రెండు కొత్త మిషన్లు (కార్యక్రమాలు) ప్రారంభించబోతున్నట్టు ఆయన చెప్పారు. పారిశ్రామిక రంగ ప్రతినిధులతో బడ్జెట్ అనంతర వెబినార్‌లో నియంత్రణలు, పెట్టుబడులు, వ్యాపార సరళీకరణ సంస్కరణలపై ప్రధాని మాట్లాడారు. మెరుగైన టెక్నాలజీ, ఉత్పత్తుల నాణ్యతపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. ప్రపంచ డిమాండుకు దీటుగా వారికి అవసరమైన కొత్త ఉత్పత్తులను గుర్తించాలని పరిశ్రమకు ఆయన సూచించారు. నూతన ప్రపంచ డిమాండును తీర్చగల సామర్థ్యం భారత పరిశ్రమకున్నదని ఆయన అన్నారు. ఎన్నో సంక్లిష్ట పరిస్థితులను అధిగమించి నిలిచి భారత్ నేడు ప్రపంచ వృద్ధికి చోదకశక్తిగా మారిందని ఆయన పేర్కొన్నారు. నేడు ప్రతి దేశం భారత్‌తో ఆర్థిక భాగస్వామ్యం పటిష్ఠం చేసుకోవాలనుకుంటున్న కారణంగా ఆ అవకాశాన్ని చక్కగా వినియోగించుకోవాలని పారిశ్రామిక రంగానికి సూచించారు. స్థిరమైన విధానాలు, సంస్కరణల పట్ల చిత్తశుద్ధి కారణంగా పరిశ్రమకు ప్రభుత్వంపై కొత్త విశ్వాసం ఏర్పడిందని చెప్పారు. ఎంఎస్ఎంఈలకు కొత్త రుణ విధానాలు: దేశంలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రలకు (ఎంఎస్ఎంఈ) తక్కువ వడ్డీపై సకాలంలో రుణాలందించేందుకు కొత్త విధానాలు అందుబాటులోకి రావలసిన అవసరం ఉన్నదని ప్రధాని నొక్కి చెప్పారు. తొలిసారిగా పారిశ్రామికవేత్తలవుతున్న మహిళలు, ఎస్‌సీ, ఎస్‌టీ ఆంత్రపెన్యూర్లకు రూ.2 కోట్ల వరకు రుణాలు అందించనున్నట్టు తెలిపారు. ఎంఎస్ఎంఈలకు రుణాలందించినంత మాత్రాన చాలదని, చక్కని మార్గదర్శకత్వం కూడా కావాలని పేర్కొంటూ వారికి అవసరం అయిన మెంటార్‌షిప్ కార్యక్రమాలు రూపొందించాల్సిందిగా పారిశ్రామిక రంగ ప్రతినిధులకు పిలుపు ఇచ్చారు. తాము జన్‌విశ్వాస్ 2.0 బిల్లును ప్రవేశపెట్టనున్నామంటూ ఆర్థికేతర నియంత్రణలపై సమీక్షకు ఒక కమిటీని ఏర్పాటు చేసినట్టు ప్రధాని చెప్పారు. నియంత్రణలేవైనా

# మసాలాల తయారీలోకి జెమినీ ఎడిబుల్స్



ఫ్రీడమ్ బ్రాండ్ నేమ్‌తో వంటనూనెలు విక్రయిస్తున్న హైదరాబాద్ కంపెనీ 'జెమినీ ఎడిబుల్స్ అండ్ ఫ్యాట్స్ ఇండియా' తాజాగా మసాలా ఉత్పత్తుల తయారీ, డిస్ట్రిబ్యూషన్ వ్యాపారంలోకి ప్రవేశించింది. ఇందుకోసం కోయంబత్తూరుకు చెందిన శ్రీ అన్నపూర్ణ ఫుడ్స్‌తో కలిసి జీఈఎఫ్ ఫుడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో జాయింట్ వెంచర్ (జేవీ)ను ఏర్పాటు చేసినట్లు మంగళవారం ప్రకటించింది. ఈ జేవీలో ఇప్పటికే రూ.70 కోట్లు పెట్టుబడిగా పెట్టినట్లు జెమినీ ఎడిబుల్స్ అండ్ ఫ్యాట్స్ ఇండియా గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ అక్షయ్ చౌదరి తెలిపారు. ఈ జేవీ ద్వారా భవిష్యత్‌లో ప్లాంట్ ఏర్పాటు కోసం వచ్చే రెండేళ్లలో మరో రూ.50 కోట్లు పెట్టుబడిగా పెట్టనున్నట్లు ఆయన చెప్పారు. ఈ భాగస్వామ్య సంస్థ తొలి ఏడాదిలోనే రూ.100 కోట్ల ఆదాయాన్ని చేరుకోగలదని భావిస్తున్నామని అన్నారు. వచ్చే ఐదేళ్లలో రెవెన్యూను రూ.1,000 కోట్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం తమిళనాడుకు పరిమితమైన అన్నపూర్ణ మసాలా ఉత్పత్తులను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ మార్కెట్లకు సైతం విస్తరించనున్నట్లు వెల్లడించారు. ఏపీలో మసాలా తయారీ ప్లాంట్: రోజుకు వంద టన్నుల తయారీ సామర్థ్యంతో కూడిన ప్లాంట్‌ను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయనున్నట్లు శ్రీ అన్నపూర్ణ ఫుడ్స్ మేనేజింగ్ పార్ట్‌నర్ విజయ్ ప్రసాద్ తెలిపారు. ప్రస్తుతం కంపెనీ కోయంబత్తూరులో రోజుకు 30 టన్నుల తయారీ సామర్థ్యంతో కూడిన ప్లాంట్‌ను కలిగి ఉంది.

# జాతీయం - అంతర్జాతీయం

## మహారాష్ట్ర శాసనసభను కుదిపేసిన ఎస్పీ ఎంఎల్ఏ అజ్మీ వ్యాఖ్యలు

ముంబై : మొఘల్ చక్రవర్తి ఔరంగజేబును అవమానిస్తూ ఎస్పీ ఎంఎల్ఏ అబు అసిం అజ్మీ చేసిన వ్యాఖ్యలు మంగళవారం మహారాష్ట్ర శాసన సభ ఉభయ సభలను కుదిపేశాయి. అధికారంలో ఉన్న మహాయుతి సభ్యులు ఆయనను సస్పెండ్ చేయాలని, ఆయనపై రాజద్రోహం అభియోగం మోపాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై ఉభయ సభలు వాయిదా పడ్డాయి.

ఎన్సీపి మంత్రి ధనంజయ్ ముండే రాజీనామాపై ప్రతిపక్ష మహా వికాస్ అఘాడి.. ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని ప్లాన్ చేసిన రోజున ఈ పరిణామం చోటుచేసుకుంది. ఉభయ సభల కార్యకలాపాలు ప్రారంభం కాగానే, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అజ్మీపై చర్య తీసుకోవాలని కోరతూ మహాయుతి సభ్యులు నినాదాలు చేశారు. అజ్మీ మరాఠ రాజు ఛత్రపతి



శంభాజీ మహారాజ్‌ను హింసించి దారుణంగా చంపిన ఔరంగజేబు వారసుడని వారు దుయ్యబట్టారు. ఉపముఖ్యమంత్రి, శివసేన అధినేత ఏక్‌నాథ్ షిండే శాసన మండలి, శాసనసభలో అజ్మీపై దాడికి నాయకత్వం వహించారు. శాసన మండలిలో మాజీ ముఖ్యమంత్రి అయిన ఏక్‌నాథ్ షిండే 'అజ్మీ ఇదివరలో కూడా మరాఠ రాజు ఛత్రపతి శివాజీ మహారాజ్‌పై అభ్యంతరకర ప్రకటనలు చేశారు. అబు అజ్మీ కావాలనే శివాజీ కుమారుడు ఛత్రపతి శంభాజీని కూడా కించపరిచారు. శంభాజీ మహారాజ్ ధైర్యం, ఔరంగజేబు క్రూరత్వం ప్రజల రోమాలు నిక్కబొడిచేలా(గూస్‌బంప్స్) చేస్తాయి' అని షిండే వివరించారు. 'ఔరంగజేబు శంభాజీ మహారాజ్‌ను అమానవీయ పద్ధతిలో చిత్రహింసలు పెట్టాడు. ఔరంగజేబు మంచి పరిపాలనదక్షుడని, మందిరాలు నిర్మించాడని, కానీ కాశీ విశ్వేశర మందిరాన్ని ధ్వంసం చేశాడని అజ్మీ పేర్కొన్నారు' అని షిండే అన్నారు. 'ఔరంగజేబు కేవలం హిందువులనే కాదు, ఇతర మతస్థులను కూడా హింసించాడు. ఔరంగజేబు గెలిచినా ఓడిపోయినవాడి కిందే లెక్క. కాగా శంభాజీ తన ధైర్య సాహసాలతో ప్రాణ త్యాగం చేసినా గెలిచినట్లే లెక్క. ఔరంగజేబు ఓ దయ్యం. ఔరంగజేబును కీర్తించడాన్ని ఎవరూ సహించరు. అజ్మీ ఓ ద్రోహి. అతడికి మహారాష్ట్ర అసెంబ్లీలో కూర్చునే అర్హత లేదు.

## రష్యాకు లొంగిపోయేలా చేయడానికే మిలిటరీ సాయం నిలిపివేత

ఉక్రెయిన్‌కు మిలిటరీ సాయం నిలిపివేయాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయాన్ని ఉక్రెయిన్ ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. అగ్రరాజ్యం తమకు వ్యతిరేకంగా తీసుకుంటున్న చర్యలు క్రమంగా తమ దేశాన్ని రష్యాకు లొంగిపోయేలా చేయాలనే ఉద్దేశంతో చేస్తున్నట్టు ఉన్నాయని ఆ దేశ పార్లమెంటరీ విదేశీ వ్యవహారాల కమిటీ చీఫ్ మెరెజ్‌కో ఆరోపించారు. ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ , ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి మధ్య వాగ్వాదం నెలకొన్న నేపథ్యంలో కీవ్‌పై ఒత్తిడి తీసుకురావడానికే ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారని యూరోపియన్ దేశాలు ఆరోపించాయి. అగ్రరాజ్యం సాయం లేకుండా కీవ్ రష్యాతో పోరాటం చేయగలదా ? అని ఆందోళన వ్యక్తం చేశాయి. ప్రకటన వెలువడిన అనంతరం ఐరోపా దేశాల నేతలు అత్యవసర చర్చలు జరిపినట్టు తెలుస్తోంది. జర్మనీ తదుపరి ఛాన్సలర్‌గా బాధ్యతలు చేపట్టనున్న ఫ్రెడరిక్ మెర్జ్ అమెరికా ప్రకటనను వ్యతిరేకించారు.

ట్రంప్ నిర్ణయం ఉక్రెయిన్ రక్షణ ప్రయత్నాలను మరింత బలపరిచే ఉద్దేశ పూర్వక చర్యగా ఉందని అన్నారు. ఈ నిర్ణయం వల్ల ఉక్రెయిన్‌కు ఇప్పటికే అందుబాటులో ఉన్న వందల మిలియన్ డాలర్ల విలువైన ఆయుధాలపై ప్రభావం పడనుందని ది న్యూయార్క్ టైమ్స్ వెల్లడించింది.



## ఉక్రెయిన్‌కు సైనిక సాయం నిలిపివేత

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధినేత జెలెన్‌స్కీ ఇటీవల మీడియా ఎదుటే వాగ్వాదానికి దిగడం యావత్ ప్రపంచాన్ని నివ్వెరపరిచింది. ఈ నేపథ్యంలో అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. రష్యాతో యుద్ధం సాగుతున్న పరిస్థితుల్లో ఉక్రెయిన్‌కు అందించే మిలిటరీ సాయాన్ని నిలిపివేసింది. అధ్యక్షుడు ట్రంప్ శాంతిస్థాపనపై దృష్టి సారించారు. మా భాగస్వాములు కూడా ఆ లక్ష్యానికి కట్టుబడి ఉండాల్సిన అవసరం ఉంది. మేము మా సాయాన్ని నిలిపివేస్తున్నాం. ఇది ఒక పరిష్కారాన్ని చూపిస్తోంది " అని వైట్‌హౌస్‌కు చెందిన ఓ అధికారి వెల్లడించారు. అయితే ఇది తాత్కాలికమేనని వెల్లడించారు. రష్యాతో శాంతి చర్చలకు కీవ్‌పై ఒత్తిడి తెచ్చేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. లండన్‌లో ఐరోపా దేశాధినేతల సమావేశం తరువాత జెలెన్‌స్కీ అగ్రరాజ్యంతో ఖనిజాల ఒప్పందానికి తాము సిద్ధమేనని ప్రకటించారు. ఉక్రెయిన్‌కు మిలిటరీ సాయం నిలిపివేయాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయాన్ని ఉక్రెయిన్ ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. అగ్రరాజ్యం తమకు వ్యతిరేకంగా తీసుకుంటున్న చర్యలు క్రమంగా తమ దేశాన్ని రష్యాకు లొంగిపోయేలా చేయాలనే ఉద్దేశంతో చేస్తున్నట్టు ఉన్నాయని ఆ దేశ పార్లమెంటరీ విదేశీ వ్యవహారాల కమిటీ చీఫ్ మెరెజ్‌కో ఆరోపించారు.

## నావల్లే లాలూ రాజకీయాల్లో ఎదిగారు

పాట్నా : ఆర్జేడీ నేత తేజస్వీయాదవ్‌పై బీహార్ సిఎం నీతీశ్ కుమార్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అసెంబ్లీలో తన ప్రసంగాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించిన అతనిపై సీఎం తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గతంలో బీహార్‌లో అభివృద్ధి ఏమీ జరగలేదని, తన హయాంలోనే జరిగిందన్నారు. ఈ సందర్భంగా తన వల్లే లాలూ ప్రసాద్ యాదవ్ రాజకీయాల్లో ఎదిగారని, వ్యాఖ్యానించారు. " గతంలో బీహార్‌లో పరిస్థితి ఎలా ఉండేదో గుర్తుందా ? సాయంత్రం అయ్యిందంటే ఎవ్వరూ బయటకు వచ్చేవారు కాదు. నీవు చిన్నపిల్లాడివి. వెళ్లి ప్రజలను అడుగు. మీ నాన్న ఈ స్థాయిలో ఉన్నాడంటే అది నావల్లే. లాలూకు ఎందుకు అండగా నిలుస్తున్నారని మీ సొంత మనుషులే అడిగారు. అయినప్పటికీ మద్దతు ఇచ్చా." అని నీతీశ్ కుమార్ పేర్కొన్నారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా అసెంబ్లీలో మాట్లాడిన తేజస్వియాదవ్, రాష్ట్రంలో అభివృద్ధి గురించి మాట్లాడారు. ఆదాయం లేనప్పటికీ బడ్జెట్ పెరుగుతూ పోతుండటంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. బడ్జెట్‌ను అబద్ధాల పుట్ట అని ఆరోపించారు. తన తండ్రి లాలూ ప్రసాద్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఎంతో



అభివృద్ధి జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వంలో మాత్రం అన్నీ తప్పుడు లెక్కలేనని, విమర్శించారు. ముఖ్యమంత్రి నీతీశ్ అసెంబ్లీలో ప్రసంగిస్తున్న సమయంలో తేజస్వీ అడ్డుకునే ప్రయత్నం చేయగా, తేజస్వీపై సీఎం తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

## సెర్బియా పార్లమెంట్‌లో గందరగోళం

సభలో పొగ బాంబులు విసరడంతో మంగళవారం సెర్బియా పార్లమెంట్‌లో గందరగోళం నెలకొంది. ఈ సందర్భంగా ముగ్గురు పార్లమెంట్ సభ్యులు గాయపడగా, వారిలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. విశ్వ విద్యాలయ విద్యకు నిధుల పెంపునకు ఉద్దేశించిన చట్టంపై ఓటింగ్ జరగాల్సి వుంది. ఈ సమావేశమే చట్ట విరుద్ధమైనదని వాదిస్తూ ప్రతిపక్ష పార్టీలు, ముందుగా ప్రధాని మిలోస్ వుసెవిక్ ప్రభుత్వం రాజీనామా చేయాలని డిమాండ్ చేశాయి. సమావేశం ప్రారంభమైన గంట తర్వాత పార్లమెంట్‌లో గందరగోళం నెలకొంది. సెర్బియా ఎదుగుతోంది, పాలన క్షీణిస్తోంది అని రాసి వున్న బ్యానర్‌ను చేబూని, ఈలలు ఊదుతూ ప్రతిపక్ష సభ్యులు సభలో నినాదాలు చేశారు. దీంతో ఎంపీల మధ్య తొలుత ఘర్షణ మొదలైంది. ఆ వెంటనే పొగ బాంబులు విసురుకున్నారని



బయటకు వచ్చిన వీడియోలను బట్టి తెలుస్తోంది. గుడ్లు, నీళ్ళ సీసాలను కూడా ఒకరిపై ఒకరు విసురుకున్నారు. ఈ అల్లర్లలో ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారని అధికారులు తెలిపారు. ప్రతిపక్షం తీవ్రవాదుల్లా వ్యవహరిస్తోందని పార్లమెంట్ స్పీకర్ అనా బ్రనబిక్ విమర్శించారు. ఈ సంఘటనతో దేశంలో రాజకీయ సంక్షోభం ఎంతలా నెలకొందో స్పష్టమవుతోంది. నెలల తరబడి కొనసాగుతున్న అవినీతి వ్యతిరేక నిరసనలతో ప్రభుత్వం అట్టుడికిపోతోంది. ఆందోళనలు ఉధృతం కావడంతో ప్రధాని వుసెవిక్ తన పదవికి జనవరిలో రాజీనామా చేశారు.

పార్లమెంట్ ఇంకా దాన్ని ఆమోదించాల్సి వుంది.

## నిర్ధారిత దోషులైన రాజకీయ నేతల

### అనర్హత తగ్గింపుపై వివరాలు ఇవ్వండి



న్యూఢిల్లీ : క్రిమినల్ కేసుల్లో దోషులుగా నిర్ధారితులైన రాజకీయ నేతల పేర్లను వోటర్ల జాబితాల నుంచి అనర్హత కాలాన్ని తొలగించిన లేదా తగ్గించిన సందర్భాల వివరాలను సమర్పించవలసిందిగా భారత ఎన్నికల కమిషన్ (ఇసిఐ)ని సుప్రీం కోర్టు మంగళవారం కోరింది, 1951 ప్రజా ప్రాతినిధ్య చట్టం (ఆర్‌పిఎ) సెక్షన్ 11 కింద తన అధికారాన్ని వినియోగించినటువంటి కేసుల వివరాలను రెండు వారాల్లోగా సమర్పించవలసిందని ఎన్నికల కమిషన్‌ను సుప్రీం కోర్టు న్యాయమూర్తులు దీపంకర్ దత్తా, మన్మోహన్‌తో కూడిన ధర్మాసనం కోరింది. ఆర్‌పిఎ కింద క్రిమినల్ కేసుల్లో దోషులుగా నిర్ధారితులైన తరువాత ఎన్నికల రాజకీయాల నుంచి అనర్హత వ్యవధి నేరం, శిక్ష ఆధారంగా మారుతుంటుంది. రెండు, అంతకు మించిన సంవత్సరాల కారాగార శిక్షకు సంబంధించిన కేసుల్లో దోషిగా నిర్ధారితుడైన తేదీ నుంచి బెయిల్‌పై ఉన్నాన, లేదా అప్పీల్‌పై నిర్ణయం కోసం వేచి ఉన్నా జైలు నుంచి విడుదల అయిన తరువాత ఆరు సంవత్సరాల వరకు ఒక వ్యక్తిని అనర్హునిగా ప్రకటిస్తారు. అయితే, కారణాలను నమోదు చేసిన అనంతరం అనర్హత కాలాన్ని తొలగించడానికి లేదా తగ్గించడానికి ఆర్‌పిఎ 11 సెక్షన్ కింద ఇసిఐకి అధికారం ఉంది. ఇసి వివరాలను సమర్పించిన తరువాత రెండు వారాల్లోగా ఇసి సమాధానానికి స్పందనను పిల్ పిటిషనర్ అశ్వినీ ఉపాధ్యాయ్ ప్రభృతులు దాఖలు చేయవచ్చునని బెంచ్ సూచించింది. న్యాయవాది అశ్వనీ దుబే ద్వారా దాఖలైన 2016 నాటి పిల్ దోషులుగా నిర్ధారితులైన రాజకీయ నేతలపై జీవితాంతం నిషేధం విధించాలని, దేశంలోని ఎంపిలు, ఎంఎల్ఎలపై క్రిమినల్ కేసులను త్వరితగతిని పరిష్కరించాలని కోరింది. ఎన్‌జిఒ లోక్ ప్రహారి దాఖలు చేసిన అటువంటి పిటిషన్ పెండింగ్‌లో ఉందని, మరొక బెంచ్ విచారిస్తున్నదని తెలియజేసిన మీదట ఉపాధ్యాయయ్ పిల్‌ను దానితో కలిసి ఒక కోర్టు ముందు విచారణకు జాబితాలో చేర్చేందుకు భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) సంజీవ్ ఖన్నాకు బెంచ్ నివేదించింది. సిజెఐ పరిపాలన ఉత్తర్వు జారీ చేసిన పిమ్మట ఈ పిటిషన్లను శీఘ్ర విచారణకు జాబితాలో చేర్చాలని బెంచ్ సూచించింది.

## పాక్‌లో సైనిక స్థావరంపై ఆత్మాహుతి దాడి




పెషావర్ : పాకిస్తాన్‌లో ఒక సైనిక స్థావరంపై ఇద్దరు ఆత్మాహుతి సభ్యులు చేసిన దాడిలో నలుగురు చిన్నారులుసహా తొమ్మిది మంది మరణించారు. మరో 25 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని బన్ను జిల్లాలోని ఉన్న సైనిక స్థావరంపై మంగళవారం సాయంత్రం రంజాన్ ఉపవాస దీక్షల విరమణ సమయంలో ఈ దాడి జరిగింది. సైనిక స్థావరం గోడను దాటుకుని లోపలకు రావడానికి ఆత్మాహుతి సభ్యులు ప్రయత్నించారు. సైన్యం బాంబర్లను అడ్డుకోవడానికి ప్రయత్నించింది. పేరు చెప్పడానికి ఇష్టపడని ఒక భద్రతాధికారి ఈ దాడి గురించి మాట్లాడుతూ విశాలమైన సైనిక ప్రాంతం గోడ దగ్గర ఇద్దరు ఆత్మాహుతి బాంబర్లు తమను తాము పేల్చుకున్నారని, తరువాత మరికొంత మంది సభ్యులు స్థావరంలో ప్రవేశించడానికి ప్రయత్నించారని, వారందర్నీ హతమార్చామని చెప్పారు. ఈ దాడికి తామే బాధ్యత వహిస్తున్నట్లు తాలిబన్లకు అనుబంధంగా ఉండే జైష్ అల్ ఫుర్సాన్ సంస్థ ప్రకటించింది. ఈ దాడిలో పదుల సంఖ్యలో పాకిస్తాన్ సైనికులు మరణించారని కూడా తెలిపింది. పాక్ అధికారులు ప్రాణనష్టంపై స్పందించ లేదు. బన్ను జిల్లా ఆసుపత్రి మాత్రం తొమ్మిది మంది మరణించినట్లు తెలిపింది. మృతుల్లో నలుగురు చిన్నారులని కూడా వెల్లడించింది. వీరంతా సైనిక స్థావరం సమీపంలో నివసించేవారని తెలిపింది.

బాంబు పేలుడు కారణంగా సమీపంలో ఇళ్లు, ఇతర భవనాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని స్థానికులు చెప్పారు. పైకప్పులు, గోడలు కూలిపోవడంతో అనేక మంది తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు.

## కశ్మీర్‌కు, ఆక్రమిత కశ్మీర్‌కు సాపేక్ష్యమా?


జమ్ము: కశ్మీర్ విషయంలో అసెంబ్లీలో నేషనల్ కాన్ఫరెన్స్, బిజెపి శాసనసభ్యుల మధ్య గట్టి వాదోపవాదాలు జరిగాయి. దాని తర్వాత జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మన కశ్మీర్‌కు, ఆక్రమిత కశ్మీర్‌కు సాపత్యం లేదన్నారు. ఆవలి వైపున అంటే ఆక్రమిత కశ్మీర్‌లో పాకిస్థాన్‌కు చైనా సాయం చేస్తున్నప్పటికీ పరిస్థితి దుర్భరంగా ఉందన్నారు. 'మన కశ్మీర్‌లో ఎంతో అభివృద్ధి జరిగింది. మనం రోడ్ల నిర్మాణం కోసం చైనా, అమెరికా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్ సాయం కోరలేదు' అన్నారు. 'ఆక్రమిత కశ్మీర్‌లో ఏదైనా అభివృద్ధి అంటూ జరిగిందంటే అది చైనా సాయంతోనే' అని వివరించారు. ప్రశ్నోత్తర సమయంలో నేషనల్ కాన్ఫరెన్స్ ఎంఎల్ఏ సైఫుల్లా మీర్



'ఆవలి వైపున్న ఆక్రమిత కశ్మీర్ కన్నా మన అధీనంలో ఉన్న కశ్మీర్ మౌలికసదుపాయాల పరంగా ఎంతో మెరుగు. కెరాన్ సరిహద్దు ప్రాంతం నుంచి కుప్వారా జిల్లాలోని జుమగుండ్ వరకు అన్ని వాతావరణాలకు అనువైన సొరంగం నిర్మించాం' అన్నారు. కాగా కశ్మీర్ ఇరువైపుల పరిస్థితి ఆయన పోల్చడంపై బిజెపికి చెందిన శాసనసభ్యుడు ఆర్.ఎస్ పఠానియా ఆక్షేపణ తెలిపారు. అయితే ఎన్‌సి ఎంఎల్‌ఏలు నజీర్ గురేజీ, పీపుల్స్ కాన్ఫరెన్స్ శాసనసభ్యుడు సజాద్ గనీ లోనే మీర్‌కు మద్దతుగా వచ్చారు. దాంతో బిజెపి, నేషనల్ కాన్ఫరెన్స్ సభ్యుల మధ్య రచ్చ రాజుకుంది. స్పీకర్ అబ్దుల్ రహీమ్ సభ కార్యకలాపాలను ప్రశాంతంగా కొనసాగనివ్వండి అని అభ్యర్థించారు. కానీ మీర్ వ్యాఖ్యలను బిజెపి సభ్యుడు ఫఠానియా విమర్శించారు. 'ఏ దేశంతో మనకు దౌత్య సంబంధాలు బాగా లేవో ఆ దేశాన్ని మీర్ తెగ పొగిడారు. ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడడానికి మన దేశం మన జట్టును అక్కడికి పంపలేదు. భారత్‌లో వేర్పాటువాదాన్ని, ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నది ఆ దేశం. మీర వ్యాఖ్యలు ఆందోళనకరం, ఖండనీయం. దీనిపై ముఖ్యమంత్రి ఆయన పార్టీ వైఖరిపై స్పష్టీకరణ ఇవ్వాలి' అన్నారు. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే చర్చలో బిజెపి సభ్యుడు శామ్ లాల్ శర్మ ప్రసంగిస్తుండగా సైఫుల్లా మీర్ లేచి నిలబడి తనని 'ద్రోహి' అనడంపై పఠానియాను నిలదీశారు.

## టారిఫ్‌లతోనే ప్రతిఘటన ప్రపంచ మార్కెట్లు అతలాకుతలం

అమెరికా అసంబద్ధ వాణిజ్య సుంకాలపై చైనా ప్రతిఘటన చర్యలు ప్రకటించింది. అదే బాటలో కెనడా, మెక్సికో దేశాలు ట్రంప్ విధానాలపై ఢ అంటే ఢ అన్నట్లు దీటుగా బదులిచ్చాయి. కెనడా, మెక్సికో, చైనా దిగుమతులపై తమ ప్లాన్ ప్రకారమే మంగళవారం నుంచే సుంకాలను అమలు చేయనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. కెనడా, మెక్సికో నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై 25 శాతం టారిఫ్‌లు అమల్లోకి వస్తాయని సోమవారం వైట్‌హౌస్‌లో ట్రంప్ తెలిపారు. చైనా దిగుమతులపై ప్రస్తుతమున్న 10 శాతం సుంకాలను 20 శాతానికి చేర్చుతున్నామన్నారు. అమెరికాకు దీటుగా చైనా ప్రతీకార చర్యలను ప్రారంభించింది. అమెరికా నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై ఈ నెల 10 నుంచి అదనంగా 10-15 శాతం సుంకాలను విధించనున్నట్లు చైనా ఆర్థిక శాఖ వెల్లడించింది. చికెన్, గోధుమలు, మొక్కజొన్న, పత్తి సహా అన్నింటిపై సుంకాలు పెంచుతున్నట్లు స్పష్టం చేసింది. దీంతో ప్రపంచంలోనే రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్య యుద్ధానికి తెరలేపినట్లయ్యింది. వాషింగ్టన్ నుంచి ఎదురయ్యే వాణిజ్య సుంకాల బెదిరింపును ఎదుర్కోవడానికి తమ వద్ద ప్లాన్ బి, సి, డి ఉన్నాయని మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్ పేర్కొన్నారు.



## భారత్‌తో మా సంబంధాలు బలంగానే ఉన్నాయి

ఢాకా : భారత్‌బంగ్లా దేశ్ మధ్య సంబంధాలు క్షీణించాయనే వాదనలను ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ కొట్టి పారేశారు. ఢాకా, ఢిల్లీల మధ్య సంబంధాలు బలంగానే ఉన్నాయన్నారు. బీబీసీ బంగ్లాకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయంపై మాట్లాడారు. భారత్ బంగ్లాల మధ్య సంబంధాలు బలంగానే ఉన్నాయి. అయితే ఇటీవల కొన్ని విభేదాలు తలెత్తాయి. అవి వచ్చి పోయే మేఘాల్లాంటివి. తప్పుడు సమాచారం , దుష్ప్రచారాలే ఈ సంఘర్షణలకు కారణం. వీటిని తొలగించేందుకు , ఇరు దేశాల మధ్య సహకారాన్ని పునరుద్ధరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. మా అధికారులు నిరంతరం ఆ దేశంతో సంప్రదింపులు జరుపుతున్నారు." అని యూనస్ పేర్కొన్నారు.

## మహారాష్ట్ర సీఎంపై సభాహక్కుల ఉల్లంఘన నోటీసు

ముంబై : మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్రఫడ్నవీస్‌పై సభా హక్కుల ఉల్లంఘన నోటీస్ ఇవ్వనున్నట్టు కాంగ్రెస్ పార్టీ మంగళవారం వెల్లడించింది. మహారాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ధనంజయ్ ముండే రాజీనామను ముఖ్యమంత్రి ఆమోదించిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఈ నిర్ణయం తీసుకుంది. అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండగా,

మంత్రి రాజీనామా వ్యవహారాన్ని సభ ముందుకు తీసుకురావలసి ఉండగా, సీఎం అందుకు భిన్నంగా వ్యవహరించారని, ఆరోపించింది. రాజీనామాపై సీఎం తన నిర్ణయాన్ని ప్రకటించడానికి ముందు సభ దృష్టికి తీసుకురావాల్సి ఉంటుందని, అలా కాకుండా మీడియా ముందు మంత్రి రాజీనామాపై ప్రకటన చేయడం సభా హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుందని తెలిపింది. బీడ్ సర్పంచ్ సంతోష్ దేశ్‌ముఖ్ హత్య కేసులో ధనంజయ్ ముండే సన్నిహితుడు వాల్మీక్‌కరద్ పేరు చేర్చడంతో మంత్రి మంగళవారం తన రాజీనామా సమర్పించారు. ఆయన రాజీనామా వెంటనే సీఎం ఆమోదించారు. ఈ విషయాన్ని దేవేంద్ర ఫడ్నవీస్ మీడియాకు వెల్లడించారు.

# చక్కని ఆరోగ్యం

## తులసిలో ఔషధ గుణాలెన్నో..!



మానసిక ఒత్తిడిని అదుపులో ఉంచి ప్రశాంతతను చేరువ చేయడంలో తులసాకు ఎంతో కీలకపాత్ర పోషిస్తుంది. ఒత్తిడిని కలిగించే హార్మోన్లను, కొలెస్ట్రాల్‌ను శరీరం నుంచి తొలగిస్తుంది. ప్రతిరోజూ 10-12 తులసి ఆకులను నమలడం వల్ల నరాల పని విధానం, రక్త ప్రసరణ బాగా మెరుగవుతుంది. అలాగే, తులసి ఆకుల నుంచి తీసిన రసాన్ని ముఖానికి ప్యాక్ వేసుకోవడం వల్ల చర్మం అందంగా తయారవుతుంది. గుప్పెడు తులసి ఆకులను మెత్తగా గ్రైండ్ చేసి, కొబ్బరినూనెలో కలుపుకొని, తల వెంట్రుకలకు పట్టిస్తే కుదుళ్లు గట్టిపడటంతో పాటు ఊడిపోదు. తులసి పొడితో బ్రష్ చేస్తే దంతాలు ఆరోగ్యంగా ఉండటంతో పాటు శ్వాస సంబంధిత సమస్యలు దూరమవుతాయి. గ్లాసు నీటిలో ఏడు తులసి ఆకులను, యాలకుల పొడిని వేసి బాగా మరిగించిన తర్వాత తాగితే మలేరియా, అలర్జీ వంటి సమస్యల నుంచి కొంతవరకు ఉపశమనం దొరుకుతుంది.


## తలనొప్పి మాయం

నిద్రలేమి, ఫుడ్ హాబిట్స్, మానసిక ఒత్తిళ్లు తలనొప్పికి కారణం అవుతాయి. మనం తీసుకునే ఆహారంలోనూ తలనొప్పి కారకాలు ఉంటాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. కాఫీలోని కెఫిన్, పెరుగులోని టైరమైన్, పులుపు పదార్థాల్లో ఉండే సిట్రస్ తలనొప్పిని రేకెత్తిస్తాయి. మన డైట్‌లో కొద్దిపాటి తేడాలతో తలనొప్పికి ఇట్టే టాటా చెప్పేయొచ్చు. వెన్న, మటన్ ఎక్కువగా తీసుకోవడం వల్ల తలపోటు పెరుగుతుంది. విటమిన్-సి, డి, కాల్షియం, బి12 ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలి. మసాలా ఫుడ్‌కు ఎంత దూరంగా ఉంటే అంత బెటర్. పోషకాలున్న ఆహారాలతో పాటు, మంచి నిద్ర, కొద్దిపాటి వ్యాయామం వంటివి తలనొప్పిని దూరం చేస్తాయి. కాసింత రాళ్ల ఉప్పును చేర్చిన పాలను తీసుకోవడం ద్వారా తలనొప్పి మాయం అవుతుంది. ఒక గ్లాసు వేడి నీటిలో కాసింత నిమ్మరసం కలుపుకుని తాగితే ప్రభావం



తొందరగా ఉంటుంది. యూకలిప్టస్ తైలం తలనొప్పి నివారిణిగా బాగా పని చేస్తుంది. గోరువెచ్చని ఆవుపాలు తాగినా హెడెక్ నుంచి రిలాక్స్ అవ్వొచ్చు. చందనాన్ని పేస్ట్‌లా చేసుకుని నుదుటికి అప్లరు చేసినా మంచి గుణం కనిపిస్తుంది. కొబ్బరి నూనెను నుదుటిపై 15 నుంచి 20 నిమిషాల పాటు మసాజ్ చేసి చూడండి.. తలనొప్పి తోక ముడుచుకుని పారిపోతుంది. నీరు, వెల్లుల్లి మిశ్రమాన్ని ఒక టేబుల్ స్పూన్ తీసుకుంటే ఉపశమనం పొందవచ్చు. యాపిల్ పండుతో పాటు ఒక గ్లాసు గోరువెచ్చటి పాలు తీసుకున్నా తలనొప్పి మటుమాయం అవుతుంది.

## తల్లుల ఆరోగ్యం కోసం...!



పరీక్షల వేళ... పిల్లలతో చదివించడం, వారికి సరైన ఆహారం ఇవ్వడం... ఇలా వారికన్నా ఎక్కువ టెన్షన్ పేరెంట్స్‌కే ఉంటుంది. 'ఈ సమయంలో తల్లిదండ్రులు ఎలాంటి ఒత్తిడిని ఎదుర్కోకుండా, అలసట చెందకుండా ఉండాలంటే అందుకోసం సరైన డైట్ తీసుకోవాల్సిందే' అంటున్నారు హైదరాబాద్‌లోని కొండాపూర్ అపోలో మెడికల్ సెంటర్‌లో క్లీనికల్ న్యూట్రిషియని?స్టగా ఉన్న సాయి నిఖిత. తల్లుల ఆరోగ్యం కోసం ఆమె ఏం చెబుతున్నారంటే... కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్స్ అధికంగా ఉండే తృణధాన్యాలను డైట్‌లో భాగంగా చేసుకోవాలి. వీటిలో విటమిన్, ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇవి నెమ్మదిగా జీర్ణం కావడంతో పాటుగా స్థిరంగా శక్తిని విడుదల చేస్తుంటాయి. కిచిడీ, ఇడ్లీ, దోశ, పూహ, ఓట్ మీల్, చపాతీలు మంచివి. మైదా, చక్కెరతో తయారుచేసిన పదార్థాలు తినకపోవడం మంచిది. ఇవి శక్తిని ఒకేసారి విడుదల చేయడం లేదా తగ్గించడం చేస్తాయి. ఎక్కువగా ద్రవాహారం తీసుకోవడంతో పాటుగా కొద్ది మొత్తంలో ఆహారాన్ని ఎక్కువసార్లు తీసుకోవడం మంచిది. ఆహార సమయాలు కూడా చాలా ముఖ్యం. బ్రేక్‌ఫాస్ట్ ఉదయం 7 గంటల నుంచి 9 గంటల లోపు ముగించాలి. లంచ్ మధ్యాహ్నం 1-2 గంటల నడుమ, డిన్నర్ రాత్రి 8-9 గంటల నడుమ పూర్తి చేయాలి. బ్రేక్‌ఫాస్ట్ సంపూర్ణంగా ఉండాలి. సాధారణంగా ఈ బ్రేక్‌ఫా?స్ట్‌లో సెరల్ (30గ్రాములు)+ వెజిటెబుల్స్ (ఒక కప్పు)+ గుడ్డు, పాలు, పెరుగు, నట్స్ లాంటివి తీసుకోవాలి. లంచ్‌లో తగినంత ప్రొటీన్ ఉండాలి. వీటిలో గుడ్లు, పప్పు, పాల ఉత్పత్తులు, నట్స్, ఆకుకూరలు, చికెన్, చేప వంటి వాటికి చోటు కల్పించాలి. వేపుళ్లు, ఫ్యాటీ ఫుడ్స్ వంటి వాటికి దూరంగా ఉండాలి. విటమిన్స్, మినరల్స్, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్స్, ఫైటో న్యూట్రియంట్స్ వంటివి అధికంగా ఉన్న ఫ్రూట్స్, కూరగాయలు తీసుకోవాలి. విటమిన్ ఏ, సీ, ఈ వంటివి ప్రతి ఒక్కరికీ తప్పనిసరి. పరీక్షల ఒత్తిడిలో ఫ్రీ రాడికల్ డ్యామేజీని ఇవి నివారిస్తాయి. తప్పనిసరిగా నీళ్లు అధికంగా తాగాలి. పాలు, మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరి నీళ్లు, బార్లీ నీళ్లు, సగ్గుబియ్యం, సూప్స్ తీసుకోవాలి. వీటితో నీరసం రాదు. శరీరంలో నీటినిల్వలు తగినంతగా ఉంటే తలనొప్పి లాంటివి దరిచేరవు. కెఫిన్ ఉండే డ్రింక్స్ తాగితే ఆందోళన పెరుగుతుంది. తప్పదనుకుంటే తక్కువ పరిమాణంలో తీసుకోవాలి. ఫ్రై ఫుడ్స్, జంక్ ఫుడ్‌ను అస్సలు తీసుకోకూడదు. ఈ తరహా ఫుడ్స్‌వల్ల జీర్ణశక్తి లోపిస్తుంది. లేట్‌నైట్ ఫుడ్ తీసుకోవాలనుకుంటే మజ్జిగ, పాలు, నట్స్, వేరుసెనగ, పెరుగు లాంటివి తీసుకోవచ్చు. ప్రాసెస్డ్ ఫుడ్స్‌కు బదులు వీటిని తీసుకోవడం మంచిది. వంట వండే తీరు కూడా పరీక్షల సమయంలో మార్చుకోవాలి. ఉడికించడం, ఆవిరి మీద ఉడికించడం, ప్రెషర్ కుకింగ్.. వంటివి కుకింగ్ విధానాలు. మాంసాహారులు చేపలు తీసుకోవాలి. చేపల్లో ప్రొటీన్‌తో పాటు ఫ్యాటీ 3 యాసిడ్స్ అధికంగా ఉంటాయి. ఆహారంలో ఆయిల్ కంటెంట్ తగ్గించుకోవడానికి నాన్‌స్టిక్ పాత్రల్లో వండటం మంచిది. డైట్ ఎంతగా ఫాలో అయినా కనీసం 7 నుంచి 8 గంటల నిద్ర తప్పనిసరి అని గుర్తుపెట్టుకోవాలి.

## వేసవిలో ఆరోగ్యానికి హాని కలిగించే శీతలపానీయం

సాధారణంగా కాలానికి అతీతంగా శీతలపానీయాలను సేవిస్తున్నారు. ముఖ్యంగా.. వేసవి కాలంలో ప్రతి ఒక్కరు కూడా కూల్ డ్రింక్ త్రాగాలని అనుకుంటారు. అయితే, ఈ కూల్‌డ్రింక్స్‌ను సేవించే ముందు.. ఒక్క విషయాన్ని గుర్తు పెట్టుకోవాల్సి ఉంటుంది. చల్లటి పానీయం తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం అంటున్నారు వైద్యులు. గొంతు, దంతాలు, జీర్ణక్రియపై ఈ చల్లటి పానీయం తీవ్రమైన ప్రభావం చూపిస్తుందని వారు హెచ్చరిస్తున్నారు. చల్లటి పానీయాలు అధికంగా తీసుకునేటట్లయితే మీ శరీరం దానిని ఎంతవరకు స్వీకరిస్తుందో ముందుగా మీరు గమనించాలి. సోడాలాంటి పానీయాలను త్రాగేటప్పుడు సిప్ చేస్తూ సేవించరాదు. అలా త్రాగితే దంతాలు తియ్యటి ఆమ్లాలతో దంతాలు పూర్తిగా తడిసి వాటిపై ఉండే ఎనామిల్ పాడైపోయే ప్రమాదం ఉంది. కాబట్టి చల్లటి పానీయాలు త్వరగా సేవించాలంటున్నారు. ముఖ్యంగా మీరు ఏ మోతాదులో క్యాల్షియం తీసుకుంటున్నారో తెలుసుకోండి. చల్లటి పానీయాలు మీ ఆహారంలోని క్యాల్షియంను మాత్రమే కాకుండా శరీరంలోనున్న క్యాల్షియంను కూడా హరించివేస్తాయి. కాబట్టి ఆరోగ్యం దృష్ట్యా చల్లని పానీయాలు తీసుకోకపోవడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.



## తాజా శ్వాసకోసం...

రోజుకు రెండుసార్లు దంతాలు శుభ్రం చేసినా.. తిన్నప్పుడల్లా నోటిని శుభ్రం చేసుకున్నా.. కొంతమంది నోరు దుర్వాసన వస్తుంది. దాన్ని పోగొట్టడానికి కొన్ని హోమ్ రెమెడీస్... పావుకప్పు నీటిలో రెండు చెంచాల యాపిల్‌సైడర్ వెనిగర్ కలపండి. దీనిని నోటిలోకి తీసుకుని 15 నుంచి 20 సెకెన్లపాటు ఉంచి, తరువాత ఉమ్మేయాలి. అల్లం శ్వాసను తాజాగా ఉంచడమే కాదు.. జీర్ణ క్రియను మెరుగుపరచడంలో బాగా పనిచేస్తుంది. కాబట్టి రోజు కొద్దిగా అల్లం ముక్కను చప్పరించండి. బ్రేక్ టైమ్‌లో చారు, కాఫీ తాగడానికి బదులుగా గ్రీన్ టీ తాగండి. దంతాల మధ్య క్యావిటీలురాకుండా... నోటిలో ఆమ్లాలు, బ్యాక్టీరియా వృద్ధి కాకుండా కాపాడుతుంది. సిట్రస్ జాతి ద్రాక్ష పండ్లు కూడా నోటిని శుభ్రపరచడానికి బాగా సహాయపడతాయి. గ్రేప్స్ తినడం మంచిది. పెరుగులో నిమ్మరసం కలుపుకొని రెండు చెంచాలు తీసుకోండి. దుర్వాసనకు కారణమయ్యే బ్యాక్టీరియా, క్యావిటీలు రాకుండా నివారిస్తుంది. పెరుగు నోటిలో మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేసి... శుభ్రంగా ఉండటానికి సాయప డుతుంది. నీటిలో ఉప్పు వేసుకుని... ఆ ఉప్పు నీటితో నోటిని పుక్కిలించండి. ఇలా రోజుకు రెండుసార్లు చేయండి. ఇది నోటిలో చెడు వాసనను పోగొడుతుంది. దంతాలు, చిగుళ్లకు సంబంధించిన సమస్యలను పోగొట్టడంలో జామను మించింది లేదు. ఇది కొన్ని



శతాబ్దాలుగా మన పూర్వీకులు కూడా వాడుతున్న దివ్య ఔషధం. తరచూ జామను తినడం వల్ల దంత సమస్యలు దూరమవుతాయి. చిగుళ్లు బలపడతాయి. నోటి దుర్వాసన మాయమవుతుంది. నోటి దుర్వాసనను పోగొట్టడంలో యాలకులు, దాల్చిన చెక్క కూడా అద్భుతంగా పనిచేస్తాయి.

## వంటింట్లోనే పరిష్కారం

అవాంఛితరోమాలను తొలగించుకునేందుకు అనుసరించే కొన్ని ఆధునిక పద్ధతుల వల్ల సైడ్ ఎఫెక్ట్స్ వస్తున్నాయి. డబ్బు ఖర్చు పెట్టినా ఫలితం లేకుండా పోతోందని వాపోతున్నారు ఎక్కువ మంది. ఈ సమస్యకు పరిష్కారం మీ చేతుల్లో, మీ వంటింట్లోనే ఉందంటున్నారు నిపుణులు. ముఖంపై ఉండే అవాంఛితరోమాలను తొలగించాలంటే పసుపు, శెనగపిండి, వేపాకు పొడి, పచ్చి పాలు వాడాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసుకుని పావుగంట ఉండాలి. పూర్తిగా ఆరిపోకముందే చేతి వేళ్లను గుండ్రంగా తిప్పుతూ నెమ్మదిగా మర్దనా చేయాలి. ఇది సహజసిద్ధమైన యాంటీసెప్టిక్‌గా పనిచేసి రోమాలు పెరగకుండా నిరోధిస్తుంది. శెనగపిండి, పాలు సహజసిద్ధ క్లెన్సర్స్‌గా పనిచేస్తాయి. శెనగపిండి, గంధం ఒక్కోటి రెండు టేబుల్ స్పూన్ల చొప్పున, తాజా మీగడ, ఆముదం, రోజ్‌వాటర్‌లు ఒక్కో టేబుల్ స్పూన్ చొప్పున తీసుకుని కొద్దిగా పసుపు కూడా కలపాలి. ఈ మిశ్రమాన్ని అవాంఛిత రోమాలున్న ప్రాంతంలో రాయాలి. పావుగంట తరువాత అపసవ్య దిశలో (రోమాలు పెరిగే దిశకు వ్యతిరేక దిశలో) మర్దనా చేయాలి. ఆ తరువాత చల్లటి నీళ్లతో కడిగేయాలి.



మసూర్‌దాల్ (ఎర్ర కందిపప్పు)ను కచ్చాపచ్చాగా గ్రైండ్ చేశాక అందులో కొద్దిగా తేనె, గంధం, ముల్తాని మట్టి వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని చర్మం మీద రాసుకోవాలి. ఆరిన తరువాత అపసవ్య దిశలో మర్దనా చేసి, కడిగేయాలి. ఇలా చేయడం వల్ల అవాంఛిత రోమాల పెరుగుదల వేగం తగ్గుతుంది. పచ్చి బొప్పాయి, అలొవెర (కలబంద) జెల్, శెనగపిండి, పసుపులను కలిపి శరీరానికి రాసుకోవాలి. బొప్పాయిలోని పపైన్ అనే ఎంజైమ్ కుదుళ్లలోకి వెళ్లి రోమాలు పెరగకుండా చేస్తుంది. ఇదేకాకుండా శెనగపిండి, పాలు, పసుపులను పేస్ట్‌లా చేసి వాడినా ఫలితం కనిపిస్తుంది. పంచదార, నిమ్మరసం, తేనెల మిశ్రమాన్ని వాడినా అవాంఛిత రోమాలు తొలగించుకోవచ్చు. గుడ్డు తెల్లసొనలో కొన్ని చుక్కల నిమ్మరసం కలిపి మాస్క్‌లా వేసుకున్నా ఫలితం ఉంటుంది. ఇది చర్మాన్ని బిగుతుగా ఉంచుతుంది. మాస్క్ లాగుతున్నప్పుడు అవాంఛిత రోమాలు దాంతోపాటు ఊడి వచ్చేస్తాయి. చేతులు, కాళ్ల వంటి భాగాల్లో అవాంఛితరోమాలను తొలగించేం దుకు అరటి, బియ్యప్పిండిలతో తయారుచేసిన స్క్రబ్ బాగా పనిచేస్తుంది. ఈ మిశ్రమాన్ని స్నానానికి ముందు శరీరమంతటా రాసుకుని మర్దనా చేసుకోవాలి.

## అవి తినేస్తున్నారా? మేలు చేస్తుందో లేదో చెక్ చేసుకోండి...



మనం అనేక రకములైన పదార్థాలను తింటాము. అవి మన శరీరానికి మేలు చేస్తాయో లేదో అనే విషయం దాదాపుగా పట్టించుకోము. కానీ కొన్ని రకాల పదార్దాలను మన ఆహారంలో భాగంగా చేర్చుకోడం వలన మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుంది. అవేంటో చూద్దాం. టొమాటో : దీనిలోని లైకోపిన్ కాన్సర్ నిరోధకంగా పనిచేస్తుంది. గుండె , రక్తనాళాలకి సంబంధించిన అనారోగ్యాన్ని కూడా నిరోధిస్తుంది. మన చర్మానికి ఎండ తాలూకు ప్రభావాలనుండి రక్షించడములో మిగతా పోషకాలతో పాటు టమాటోల పాత్ర చెప్పుకోదగినదే . గింజ ధాన్యాలు : ముఖ్యముగా వాల్ నట్స్ లోని ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ , ప్లాంట్ స్టెరోల్స్ సమృద్ధిగా ఉంటాయి . కొలెస్టరాల్ లెవల్ తగ్గించడంలో వీటి పాత్ర అమోఘం. వాల్నట్స్ పీచుపదార్థము. ఇందులో మెగ్నీషియం, కాపర్, ఫోలేట్, విటమిన్-ఇ ఉండి శక్తివంతమైన యాంటి ఆక్షిడెంట్స్‌ని శరీరానికి అందిస్తాయి. బ్లడ్ ప్రషర్ తగ్గిస్తుంది. ఆస్టియోపొరోసిస్ రాకుండ ఆపుతుంది. గుండె ఆరోగ్యాన్ని, చర్మానికి ఎండనుండి కలిగే హాని నుండి కాపాడుతుంది. నిజానికి టీ ఓ సూపర్ డ్రింక్. బ్లడ్ ప్రెషర్ని కొంత తగ్గిస్తుంది. ఆస్టియోపొరోసిస్ రాకుండా ఆపుతుంది, గుండె ఆరోగ్యానికి ఉపకరిస్తుంది. చర్మానికి ఎండచేసే హానిని నిరోధిస్తుంది. చర్మాన్ని అంత త్వరగా ముడతలు పడనివ్వదు. కళ్ళకు మెరుపు అందిస్తుంది. కేటరాక్ట్ ముదరటాన్నీ నెమ్మదింపచేస్తుంది. ప్రోటీన్,కాల్షియం, విటమిన్-బి లను అందిస్తుంది. ఇవన్నీ కలిసి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇన్ఫెక్షన్ కలగకుండా పోరాడతాయి. పైగా క్యాన్సర్, ఎలర్జీలు, అధిక రక్తపోటు, హై-కొలెస్ట్రాల్ బారిన పడకుండా కాపాడుతుంది.

బీన్స్ : ప్రోటీన్స్: పీచుపదార్థము, విటమిన్లు, మినరల్స్, ఫైటో న్యూట్రియెంట్స్ ... ఇవన్నీ బీన్స్ లో సమృద్ధిగా ఉంటాయి. అలాగే కొవ్వుకు సంబంధించిన చెడు లక్షణాలు ఉండవు. క్యాన్సర్ రాకుండా తోడ్పడుతాయి . డయాబెటీస్‌తో పోరాడుతాయి. సుగర్ లెవల్స్ సమతుల్యముగా ఉండేటట్లు చూస్తూనే సురక్షితమైన, నిలకడ అయిన నెమ్మదిగా ఖర్చయ్యే శక్తిని అందిస్తాయి. బీన్స్ తో చేసిన కూరలు తిన్నప్పుడు కడుపు నిండి నట్లు ఉంటోంది గాని అధిక క్యాలరీలు లేకపోవడం వలన బరువు పెరిగే సమస్యే ఉండదు. ముఖ్యంగా నేరేడుపండ్లు: వృద్ధాప్యము త్వరగా రాకుండా చేస్తాయి. వృద్ధులవుతున్నకొద్దీ మెదడు నెమ్మదించే అవకాశమున్నది. అలాంటి అనారోగ్యాల నుండి కాపాడుతాయి. వీటిలో యాంటీ ఆక్సిడెంట్స్, క్యాన్సర్ నిరోధకాలు ఉంటాయి. ఆకుకూరలు : బ్రొకోలి లాంటి ఆకుకూరలు చాలా రకాల క్యాన్సర్ల నుండి కాపాడుతాయి. వీటిలో విటమిన్ బి, సి, ఇ, ఫోలేట్, పొటాషియం, సమృద్ధిగా ఉంటాయి. ఎముకల ఆరోగ్యానికి ఇవి అమోఘమైనవి. ఆకుకూరలు కాల్షియంని శరీరం ఇముడ్చుకోవటానికి తోడ్పతాయి. వృద్ధాప్యములో వచ్చే కేటరాక్ట్‌లను నిరోధించడములో స్పినాచ్ తోడ్పడుతుంది.

# సినిమా



## మ్యాజికల్ ఎంటర్‌టైనర్‌గా 'టుక్ టుక్'

హర్ష రోషన్, కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు,సాన్వీ మేఘన, నిహాల్ కోధాటి ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'టుక్ టుక్'. సుప్రీత్ కృష్ణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని . చిత్రవాహిని మరియు ఆర్ వై జి సినిమాస్ పతాకంపై రాహుల్ రెడ్డి, లోక్కు శ్రీ వరుణ్, శ్రీరాముల రెడ్డి, సుప్రీత్ సి కృష్ణలు నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను జరుపుకుంటోంది. కాగా ఈ చిత్రాన్ని మార్చి 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు మేకర్స్. మంగళవారం ఈ చిత్రం టీజర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ సందర్భంగా శాన్వీ మేఘన మాట్లాడుతూ " పుష్పక విమానం తరువాత నేను చేసిన ఆటో ఎంటర్‌టైనర్ టుక్ టుక్. టీజర్ అందరికి నచ్చిందని అనుకుంటున్నాను. ఈ సినిమాలో సూపర్ నేచురల్, మ్యాజికల్ పవర్ ఎలిమెంట్స్ ఉన్నాయి. ఈ సినిమాలో ఉన్న చాలా సర్‌ప్రైజెస్ ఎంజాయ్ చేయడానికి అందరూ ఈ సినిమాను థియేటర్‌లో చూడాలి" అన్నారు. రోషన్ మాట్లాడుతూ "టీజర్ అందరికి నచ్చిందని అనుకుంటున్నాను. ముగ్గురు యువకుల ప్రయాణం. వాళ్ల జీవితంలో వచ్చిన మ్యాజికల్ ఎలిమెంట్స్‌ను ఎలా ఫేస్ చేశాడో ఈ సినిమా చూసి తెలుసుకోవాలి. తప్పకుండా ఈ సినిమా అందరి హృదయాలకు హత్తుకుంటుందనే నమ్మకం ఉంది' అన్నారు. కార్తికేయ మాట్లాడుతూ " చాలా ఎంజాయ్ చేస్తూ ఈ సినిమా చేశాం. ఈ సినిమాలో ఎమోషన్, ఎంటర్‌టైన్‌మెంట్ అన్నీ ఉన్నాయి. అందరూ సినిమాను ఎంజాయ్ చేస్తారు. మంచి కిక్ ఇస్తుంది' అన్నారు. దర్శకుడు సుప్రీత్ కృష్ణ మాట్లాడుతూ " థియేటర్‌లో ఎక్స్‌పీరియన్స్ చేయాల్సిన సినిమా ఇది. ఇదొక డిఫరెంట్ కాన్సెప్ట్. త్వరలో ఈ సినిమా గురించి ఓ బిగ్గెస్ట్ సర్‌ప్రైజ్ రాబోతుంది. అది చూసి అందరూ షాక్ అవుతారు. ఈ సినిమాను అందరూ ఆదరిస్తారని కోరుకుంటున్నాను. నిహాల్ కోదాటి మాట్లాడుతూ " ఈ సినిమా చాలా అందంగా డిజైన్ చేశాం. ఫస్ట్ హాఫ్ ముగ్గురు యువకుల ఎంటర్‌టైన్ ఉంటే సెకండాఫ్‌లో బ్యూటిఫుల్ లవ్‌స్టోరీ ఉంటుంది. సాధారణంగా పెద్ద సినిమాల్లో ఫాంటసీ అంశాలు ఉంటాయి. ఈ సినిమాలో ఫాంటసీ, లవ్, ఎంటర్‌టైన్‌మెంట్ ఉన్నాయి. మార్చి 21న అందరూ థియేటర్‌లో ఎంటర్‌టైన్ అవ్వొచ్చు. టైమ్‌కు, మనీకి వాల్యూ ఇచ్చే సినిమా ఇది' అన్నారు.

## స్పెషల్ ట్రైనింగ్ దేనికో?



పుష్ప-2 సినిమా కోసం అల్లు అర్జున్ అభిమానుల సుదీర్ఘ నిరీక్షణకు గత డిసెంబరులో తెరపడింది. బన్నీ కష్టానికి ఆ సినిమా గొప్ప ఫలితాన్నే అందించింది. ఆ సినిమా థియేట్రికల్ రన్ ముగిసిన దగ్గర్నుంచి బన్నీ కొత్త సినిమా కబురు కోసం అభిమానులు ఎదురు చూస్తున్నారు. కానీ ఆచితూచి సినిమాలు చేసే అల్లు హీరో కొత్త సినిమాను ఎంతకీ ప్రకటించడం లేదు. ఎప్పుడో ఓకే అయిందుకున్న త్రివిక్రమ్ సినిమా ఎందుకో ముందుకు కదలడం లేదు. ఈలోపు తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీతో సినిమా తెరపైకి వచ్చింది. కానీ అది కూడా వెంటనే పట్టాలెక్కడం సందేహంగానే కనిపిస్తోంది. బన్నీ ఏమో అసలు ఎవరికీ అందుబాటులో లేకుండా ఏదో ఫారిన్ టూర్ వెళ్లినట్లు వార్తలు వచ్చాయి. తాజా కబురేంటంటే.. సోమవారమే బన్నీ సిటీలోకి అడుగు పెట్టాడట. మరి కొత్త సినిమా గురించి అప్‌డేట్ ఏంటి అని బన్నీ సన్నిహితుడైన బన్నీ వాసును చావా తెలుగు వెర్షన్‌కు సంబంధించిన ప్రెస్ మీట్లో విలేకరులు అడిగితే స్పష్టమైన సమాధానం ఇవ్వలేకపోయాడు. బన్నీ ఒక స్పెషల్ ట్రైనింగ్ కోసం వేరే దేశానికి వెళ్లినట్లు బన్నీ వాసు వెల్లడించడం విశేషం. ఇది పర్సనల్ ట్రైనింగ్ అని చెప్పాడు వాసు. బన్నీ నటనకు సంబంధించి ఎప్పుడూ రీసెర్చ్ చేస్తూనే ఉంటాడని.. కొత్త కొత్త పద్ధతులను అనుసరిస్తుంటాడని.. ఇందులో భాగంగానే ట్రైనింగ్ కోసం ఫారిన్ వెళ్లాడని వాసు తెలిపాడు. మరి ఈ స్పెషల్ ట్రైనింగ్ మతలబు ఏంటో.. అది ఏదైనా పర్టికులర్ సినిమా కోసం తీసుకున్నాడా, లేక జనరల్ ట్రైనింగా అన్నది బన్నీ సన్నిహితులే చెప్పాలి. ఇక బన్నీ కొత్త సినిమా కబురు గురించి వాసు మాట్లాడుతూ.. దాని గురించి బన్నీ టీమే త్వరలో ప్రకటన చేస్తుందని చెప్పాడు. తాను కూడా బన్నీని ఇంకా కలవలేదని.. త్వరలో కలుస్తానని తెలిపాడు.



## ఎవరికీ చెప్పకుండా.. ఒంటరిగా వెళ్లి అబార్షన్ చేయించుకున్నా

నెట్‌ఫ్లిక్స్ నుంచి వచ్చిన సాక్రేడ్ గేమ్స్ వెబ్ సిరీస్‌తో గుర్తింపు తెచ్చుకున్న బాలీవుడ్ నటి కుబ్రా సైత్ తన వ్యక్తిగత జీవితంలో జరిగిన సంచలన విషయం గురించి మీడియాతో తాజాగా పంచుకుంది. తాను అండమాన్ ట్రిప్‌లో ఉన్నప్పుడు ఒక స్నేహితుడితో కలవడం వలన గర్భం దాల్చానని.. దీంతో ఒక్కసారిగా ఏం చేయాలో తోచలేదని అందుకే వెంటనే ఎవరికీ చెప్పకుండా.. ఒంటరిగా వెళ్లి అబార్షన్ చేయించుకున్నాను అంటూ నటి చెప్పుకోచ్చింది. అబార్షన్ చేయించుకోవడానికి వెళ్లినప్పుడు నేను చాలా బలహీనంగా ఉన్నాను. అప్పుడే అర్థం అయ్యింది. దీనిని నేను మోయలేను అని.. ఒకవేళ నేను అబార్షన్ చేయంచుకోపోతే బిడ్డతో జీవిస్తానని చెప్పే ధైర్యం కూడా నాకు లేదనిపించింది. అందుకే ఎవరికీ చెప్పకుండా ఒంటరిగా వెళ్లి అబార్షన్ చేయించుకున్నా. అబార్షన్ అనంతరం నేను చాలా రీలిఫ్ అయ్యాను. ఎదో బరువు దిగినట్లు అనిపించింది. అయితే అబార్షన్ తర్వాత ఈ విషయాన్ని చాలా ఏండ్ల వరకు ఎవరితో పంచుకోలేదని తెలిపింది. ఇక ఈ విషయాలన్నింటిన తన బయోగ్రఫీ అయిన ఓపెన్ బుక్: నాట్ క్వైట్ ఎ మెమోయిర్" (2022) అనే పుస్తకంలో ప్రస్తవించింది కుబ్రా సైత్ సినిమా విషయాలకు వస్తే.. సాక్రేడ్ గేమ్స్ తర్వాత మళ్లీ కనిపించలేదు ఈ నటి. అయితే తాజాగా బాలీవుడ్ నుంచి వస్తున్న రామాయణ్‌లో ఈ భామ రావణుడి చెల్లి శూర్పణఖ పాత్రలో నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. కాగా దీనిపై చిత్రబృందం ప్రకటించాల్సి ఉంది.

## సరికొత్తగా 'లవ్ స్టోరీ బిగిన్స్'



'చిన్నప్పటి నుంచి సినిమాలే లోకంగా పెరిగా. అవే నా జీవితంగా ఫిక్సయ్యా. నా జీవితంలో జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా బోలెడు వినోదానికి రవ్వంత సందేశాన్ని జోడించి 'లవ్ స్టోరీ బిగిన్స్' పేరుతో రూపొందిస్తున్నాం. ఇది ప్రేమ కథా చిత్రాల్లో ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తుంది. ఈ ఏడాదిలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది' అని కథానాయకుడు, నిర్మాత, దర్శకుడు మిథున్ చక్రవర్తి అన్నారు. వర్మ ఫిల్మ్ ఫ్యాక్టరీ పతాకంపై మిథున్ సరసన వర్ష-శ్వేత నటిస్తున్నారు. వీరిపై చిత్రీకరించిన 'వస్తావా' అనే గీతాన్ని హైదరాబాద్‌లో ఆవిష్కంచారు. అమర్‌గీత సంగీత సారథ్యంలో శివమణి రాసిన ఈ పాటను, భవదాయిని నాగరాజ్, విద్యుత్ శ్రీనివాస్, థామస్ చిరమేల్ అలెగ్జాండర్ ఆలపించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మిథున్‌చక్రవర్తి మాట్లాడారు.

## గృహిణి నుంచి సీఎంగా ఎదిగిన మహిళ.. ఆసక్తికరంగా టీజర్!

ఓటీటీలో విశేష ప్రేక్షకాదారణ సొంతం చేసుకున్న వెబ్ సిరీస్ 'మహారాణి' బాలీవుడ్ కథానాయిక హ్యూమా ఖురేషీ టైటిల్ పాత్రలో నటించిన ఈ సిరీస్ ఇప్పటికే మూడు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు వచ్చి విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఇప్పుడిందులో 'మహారాణి 4' రాబోతుంది. పునీత్ ప్రకాశ్ ఈ వెబ్ సిరీస్‌కు దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా 'మహారాణి' సీజన్ 4కు సంబంధించిన టీజర్‌ను విడుదల చేశారు. చదువు రాని ఓ గృహిణి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎదిగిన రాణి భారతి (హ్యూమా ఖురేషి) జీవిత ప్రయాణాన్ని తెలియజేసే సిరీస్ ఇది. ఈ వ్యవస్థలో ఆమెకు ఎదురైన సవాళ్లు, అధికారంలో ఉన్న ఇబ్బందులు, కుట్రలు, రాజకీయ వైరుద్ధ్యాలు ఇందులో మనం చూడొచ్చు. ప్రేక్షకాదరణ పొందిన గత మూడు సీజన్స్ తరహాలోనే నాలుగో సీజన్ కూడా మరింత గ్రిప్పింగ్ ప్రేక్షకులను మెప్పించనుంది. టీజర్‌ను గమనిస్తే ఎంతో ఆసక్తికరంగా ఉంది. ఎలాంటి భయం లేకుండా ఉండే ముఖ్యమంత్రి రాణి భారతిగా హ్యూమా ఖురేషి తన రాష్ట్ర ప్రజలను కాపాడుకోవటానికి ఎంత దూరమైనా వెళ్లే పవర్‌ఫుల్ పాత్రలో అలరించబోతున్నారు. టీజర్ చాలా గ్రిప్పింగ్‌గా ఉంటూ రానున్న సీజన్ 4పై అంచనాలను మరింతగా పెంచుతోంది. త్వరలోనే ప్రముఖ ఓటీటీ సోనీ లివ్ ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది.



# మీనాక్షి మార్క్..

-మొదటిపేజీ తరువాయి

ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీలు, ఇతర ముఖ్యనేతలందరూ రావాలని ఇప్పటికే ఆహ్వానాలు వెళ్లాయి. మీనాక్షి నటరాజన్ ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌ఛార్జిగా నియమితులైన తరవాత.. నిర్వహించబోతున్న తొలి సమీక్ష సమావేశాలు కావడంతో వీటికి ప్రాధాన్యం ఏర్పడింది. అటు గాంధీభవన్‌కు చాలామంది నేతలు క్యూకడుతున్నారు. ఎమ్మెల్యేలు ఎన్నుకునే ఎమ్మెల్సీ ఎన్నికలకు నలుగురు అభ్యర్థులను ఈ నెల 10లోగా పార్టీ ప్రకటించాల్సి ఉంది. వీటికి సంబంధించి పెద్దసంఖ్యలో నేతలు టికెట్లు ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొత్త ఇన్‌ఛార్జిని ప్రసన్నం చేసుకునేందుకు, తమ పనితీరును వివరించేందుకు నేతలు గాంధీభవన్ చుట్టూ తిరుగుతున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఇటీవల ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలిపింది. ఆ మేరకు కాంగ్రెస్‌లో పదవుల భర్తీ ఉంటుందని నేతలు చెబుతున్నారు. ప్రధానంగా మాల, మాదిగ వర్గాల నేతలకు ఎమ్మెల్సీ టికెట్లు, నామినేటెడ్, మంత్రి పదవుల భర్తీలో ఎస్సీ వర్గీకరణ ప్రకారం ప్రాధాన్యమిస్తారని ప్రచారం జరుగుతోంది. అటు తమకు ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలని రెండు సామాజిక వర్గాల నేతలు డిమాండ్ చేస్తున్నట్టు సమాచారం. మాల, మాదిగలకు సంబంధించి.. ఒక వర్గానికి అవకాశమిస్తే మరో వర్గానికి ప్రభుత్వ సలహాదారు లేదా రాబోయే మంత్రివర్గ విస్తరణలో సర్దుబాటు చేయాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది. ఇక బీసీలకు ఎమ్మెల్సీ టికెట్లలో రెండు ఇవ్వాలని ఈ వర్గాల నేతలు పట్టుబడుతున్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక పూర్తయితే ఏయే వర్గాలకు అవకాశం ఇస్తారనేది తేలుతుంది. ఇటు మిగిలిన సామాజిక వర్గాలకు నామినేటెడ్, మంత్రివర్గ విస్తరణ, పీసీసీ రాష్ట్ర కార్యవర్గ పదవులు ఇస్తారని జోరుగా ప్రచారం జరుగుతోంది. పీసీసీ రాష్ట్ర కార్యవర్గ కూర్పు కూడా ఈ నెల 20లోగా పూర్తవుతుందని నేతలు అంచనా వేస్తున్నారు. పార్టీ పరిస్థితులు, సమస్యలు, పరిష్కార మార్గాలపై ఆయా నేతలపై మీనాక్షి నటరాజన్ చర్చించనున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ముగియడంతో స్థానిక సంస్థల ఎన్నికలపై ఇప్పటి నుంచే ఆమె ఫోకస్ చేశారు. రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమావేశాలు



నిర్వహించనున్నారు. దీని తర్వాత జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు కార్యకర్తలతో భేటీ కావాలని భావిస్తున్నట్లు గాంధీ వర్గాలు చెబుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలు గ్రామ స్థాయిలో జరగడంతో వాటిపై తొలుత దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం అయితే ఓటు బ్యాంక్ చెదిరిపోకుండా ఉంటుందన్నది హైకమాండ్ ఆదేశాలు. ఆ విధంగా ఆమె అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. రాష్ట్ర ఇన్‌ఛార్జిగా నియమితులైన తర్వాత మీనాక్షి నిర్వహిస్తున్న ఫస్ట్ సమీక్ష సమావేశాలు ఇవే. నేతలు సైతం వీటికే ప్రాధాన్యం ఇస్తున్నారు. మరో ఐదు ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైంది. పెద్ద సంఖ్యలో నేతలు టికెట్లు ఆశిస్తున్నారు. కొత్త ఇన్‌ఛార్జిని ప్రసన్నం చేసుకునేందుకు నేతలు సైతం సిద్ధమవుతున్నవారు. దీని తర్వాత సామాజిక వర్గాలకు నామినేటెడ్, మంత్రివర్గ విస్తరణ, పీసీసీ రాష్ట్ర కార్యవర్గ పదవులు ఇస్తారనే వార్తలు లేకపోలేదు. పీసీసీ కార్యవర్గ కూర్పు ఈ నెల 20లోగా పూర్తి అవుతుందని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. నామినేటెడ్ పదవుల్లో పెండింగ్ లో ఉన్నవాటిని భర్తీ చేయడానికి జిల్లాలవారీగా ఈనెల 10లోగా అర్హులను గుర్తించాలని ఇప్పటికే ఆదేశాలు వెళ్లాయి. దీనిపై ఇన్‌ఛార్జి మంత్రులు ఆయా వివరాలు సేకరిస్తున్నారు. మొత్తానికి పార్టీ బలోపేతంపై చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు మీనాక్షి నటరాజన్. నామినేటెడ్ పదవుల్లో మిగిలిన వాటిని భర్తీ చేయడానికి జిల్లాల వారీగా ఈ నెల 10లోగా అర్హులను గుర్తించాలని.. ఇన్‌ఛార్జి మంత్రులకు పీసీసీ ఇప్పటికే ఆదేశాలు జారీచేసింది. వారు ఆ వివరాలు సేకరిస్తున్నారు.

# చంద్రబాబు మనుషులే రాష్ట్రాన్ని పాలిస్తున్నారు

-మొదటిపేజీ తరువాయి


ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయిని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిందని చెప్పిన వారు ఈ నీరు ఎలా వచ్చిందో చెప్పాలని ప్రశ్నించారు. రంగనాయకసాగర్‌లోకి కాళేశ్వరం పంప్ హౌస్‌ల ద్వారా నీటిని విడుదల చేసినందుకు ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. పంట ఎండిపోతుందని తాను విజ్ఞప్తి చేయగా, తన విన్నపం మేరకు ఒక టీఎంసీ నీటిని విడుదల చేశారని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన మంచి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం తుడిచిపెట్టాలని చూస్తోందని విమర్శించారు. అధికారంలో ఎవరు ఉన్నా ప్రజలకు నష్టం చేయకూడదని హితవు పలికారు. కాళేశ్వరం అంతా బాగుందని, మేడిగడ్డలో ఏడు బ్లాకులు ఉంటే ఒక బ్లాక్‌లో మాత్రమే పిల్లర్ కుంగిపోయిందని చెప్పారు. కానీ గోరంతను కొండంత చేసి బురదజల్లే ప్రయత్నం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతోందని, ఇప్పటికైనా పెండింగులో ఉన్న పంట కాలువలను పూర్తి చేయాలని సూచించారు.
కాంగ్రెస్ చేతగానితనం, నిర్లక్ష్యం వల్ల కేంద్రంలో ఉన్న బీజేపీ పక్షపాత ధోరణి వల్ల తెలంగాణకు తీవ్ర నష్టం జరుగుతున్నది



అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డికి కేంద్రాన్ని ఎదిరించే దైర్యం లేదు, చంద్రబాబును ప్రశ్నించే దమ్ము లేదు అని హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సిద్దిపేటలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.
తెలంగాణ నీటి హక్కుల రక్షణ కోసం కేసీఆర్ ప్రాజెక్టులు కడితే.. రేవంత్ అసమర్థత, చంద్రబాబు కుట్రలతో కేంద్రంలోని బీజేపీ ఆ ప్రాజెక్టుల డీపీఆర్‌లను వెనక్కి పంపింది. నిన్న చంద్రబాబు "కాళేశ్వరం మంచిది.. నేను కాళేశ్వరం ప్రాజెక్టును ఆపే ప్రయత్నం చేయలేదు" అని అన్నారు. అయితే, 2018 జూన్ 13న చంద్రబాబు కేంద్రానికి రాసిన లేఖలో "కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వడం పట్ల తీవ్రమైన విచారం వ్యక్తం చేస్తున్నాం" అని పేర్కొన్నారు. కానీ ఇప్పుడు "కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుకోలేదని" అంటున్నారు అని హరీశ్‌రావు తెలిపారు.
ఒక్క కాళేశ్వరమే కాదు, వారు దత్తత తీసుకున్న పాలమూరు జిల్లాలో కల్వకుర్తి నీటి కేటాయింపులు పెంచితే దాన్ని వ్యతిరేకిస్తూ లేఖ రాసారు. పాలమూరు ఎత్తి పోతల, డిండి ఎత్తిపోతల పథకాలను వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వానికి చంద్రబాబు లేఖ రాసారు. చంద్రబాబు సీఎం కాగానే తెలంగాణకు చెందిన ఒక్కో ప్రాజెక్టు డీపీఆర్‌లు కేంద్రం నుంచి వాపస్ వస్తున్నాయి. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం, చంద్రబాబు కేంద్రంలో తన పలుకుబడి ఉపయోగించి డీపీఆర్‌లు వాపస్ వచ్చేలా చేసిండు. రేవంత్ రెడ్డికి బీజేపీని ప్రశ్నించే తెగువ లేదు, తెలివి లేదు. ఈయన చంద్రబాబును ఎదిరించి ప్రాజెక్టులు సాధిస్తారా, అక్రమ ప్రాజెక్టులను ఆపగలుగుతాడా? అని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# వరంగల్ కాంగ్రెస్‌లో కుమ్ములాటలు

**వరంగల్ :** రాజకీయాల్లో ప్రత్యర్థి పార్టీల మధ్య సవాళ్లు, వార్నింగులు సహజమే.. అయితే అక్కడ పరిస్థితి డిఫరెంట్‌గా కనిపిస్తోంది. తలతిక్క వేషాలు వేస్తే ఊరుకునేది లేదు. నా అనుచరులను డిస్టర్బ్ చేస్తే సహించేది లేదు.. ఇది ఓ ఎమ్మెల్యే తన సొంత పార్టీ నేతకు బహిరంగంగా ఇచ్చిన వార్నింగ్. ఈ వార్నింగ్ తో ఆ నియోజకవర్గ రాజకీయాలు ఒక్కసారిగా హీటెక్కాయి. దీంతో పార్టీలో ఏం జరుగుతోందో అంటూ చర్చలు మొదలయ్యాయి. ఇంతకీ ఈ మాస్ వార్నింగ్ ఇచ్చిందెవరు..? ఆయనకు ఎందుకని అంత కోపం వచ్చింది? ఓరుగల్లు రాజకీయాలలో ప్రత్యర్థి పార్టీల నేతల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు, వివాదాలు సహజం. కానీ ఓ ఎమ్మెల్యే మాత్రం తన సొంత పార్టీ నాయకునికి బహిరంగంగా వార్నింగ్ ఇచ్చి పొలిటికల్ సర్కిల్స్ లో హీట్ పెంచారు. పిచ్చి పిచ్చి వేషాలు వేస్తే సహించేది లేదని బహిరంగంగానే వార్నింగ్ ఇచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి ఓ ప్రత్యేకత ఉంది. కీలక సంస్థల ప్రధాన కార్యాలయాలు , వరంగల్, హనుమకొండ జిల్లాలకు చెందిన అడ్మినిస్ట్రేటివ్ భవనాలు వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోనే ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు వరంగల్ పశ్చిమ స్థానం నుండి పోటీ చేసేందుకు ఆశావహులు భారీ స్థాయిలో పోటీపడ్డారు. కాంగ్రెస్ పార్టీ నుండి సుమారు 15 మంది నాయకులు టికెట్ కోసం ప్రయత్నాలు చేశారు. హనుమకొండ డీసీసీ ప్రెసిడెంట్ నాయిని రాజేందర్ రెడ్డి, జంగా రాఘవరెడ్డిల మధ్య టికెట్ పోరు రసవత్తరంగా సాగింది. వరంగల్ పశ్చిమలో తనకు టికెట్ ఇవ్వకుంటే ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆరు స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదని బహిరంగంగానే జంగా రాఘవరెడ్డి తన అసంతృప్తి వెళ్ళగక్కారు. అయితే చివరకు అధిష్టానం జంగా రాఘవరెడ్డిని కాదని నాయిని రాజేందర్ రెడ్డికి టికెట్ ఇచ్చింది. డీసీసీ పదవి విషయంలోనూ గతంనుండే జంగా రాఘవరెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి ల మధ్య వర్గ పోరు నడుస్తోంది. అసెంబ్లీ ఎన్నికలలో నాయిని రాజేందర్ రెడ్డి ఘన విజయం సాధించడంతో జంగా రాఘవరెడ్డి సైలెంట్ అయ్యారు. పార్టీకి డామేజ్ జరగద్దని భావించిన అధిష్టానం జంగా రాఘవ రెడ్డికి పామ్ ఆయిల్ కార్పొరేషన్ చైర్మన్



నామినేటెడ్ పదవి కట్టబెట్టింది. ఇన్నాళ్లు సైలెంట్ గా ఉన్న జంగా రాఘవరెడ్డి అనుచరులు గత కొద్ది రోజుల నుండి సోషల్ మీడియా వేదికగా పార్టీకి నష్టం కలిగేలా ప్రచారం సాగిస్తున్నారట. అంతేకాకుండా స్థానిక ఎమ్మెల్యే నాని రాజేందర్ రెడ్డికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారట. గత పది ఏళ్ల కాలంలో పార్టీ అధికారంలో లేకున్నా అందరినీ కంటికి రెప్పలా కాపాడుకున్నాడని తన సొంత డబ్బులు ఖర్చు పెట్టి పార్టీకి సేవ చేశారని మెసేజ్‌లు ఫార్వర్డ్ చేస్తున్నారట. స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కారణంగా జంగాకు టికెట్ ఇవ్వలేదని మరోసారి అవకాశం ఇస్తామని హైకమాండ్ బుజ్జగించిందని.. అందుకే ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలంటూ కాంగ్రెస్ సేవల గ్రూపులో ప్రచారం చేస్తున్నారట. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ టికెట్ కోసం ప్రచారం చేయడమే కాకుండా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ కాంగ్రెస్ కేడర్ను రెండు వర్గాలుగా చీల్చే ప్రయత్నాలు చేస్తున్నారని నాయని అనుచరు? చెప్పుకుంటున్నారు. జంగాకి ఎమ్మెల్సీ పదవి వస్తే మళ్లీ కాంగ్రెస్ క్యాడర్ రెండుగా చీలిపోతుంది అని ఇద్దరి మధ్య ఆధిపత్య పోరులో పార్టీ మనుగడకే మోసం వస్తుందని సీనియర్ కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. గత ఎన్నికలకు ముందు సైతం జంగా రాఘవరెడ్డి టిఆర్ఎస్ నేతలకు అమ్ముడుపోయారని కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమికి ప్రయత్నించారని నాయని రాజేందర్ రెడ్డి వర్గం ఆరోపిస్తోంది. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో సైతం సొంత పార్టీ అభ్యర్థి అయిన నాయిని రాజేందర్ రెడ్డి ఓటమి కోసం టిఆర్ఎస్ అభ్యర్థితో చేతులు కలిపాడని ఆరోపిస్తున్నారు. అలాంటి వ్యక్తికి ఎమ్మెల్సీ పదవి కట్టబెడితే పార్టీని సర్వనాశనం చేస్తాడని జంగా రాఘవరెడ్డి పై తీవ్ర స్థాయిలో ఫైర్ అవుతున్నారు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి. కాజీపేట పరిధిలోని కొంతమంది నాయకులు జంగా రాఘవరెడ్డి అనుకూలంగా ప్రచారం చేస్తుండడంతో విషయం తెలుసుకున్న నాయని తీవ్రంగా ఫైర్ అయ్యారు. టిఆర్ఎస్ తో చేతులు కలిపి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్నారని కాంగ్రెస్ కేడర్ను అయోమయానికి గురి చేస్తున్నారని జంగా రాఘవరెడ్డిని తీవ్రస్థాయిలో టార్గెట్ చేశారు. అంతేకాకుండా తనకు ప్రజల్లో మంచి పేరు వస్తుందని బీఆర్ఎస్ నేతలతో కుమ్మక్కై తన వెనుక గోతులు తీస్తున్నారని దుయ్యబట్టారు. ల్యాండ్ కబ్జాలు, సెటిల్మెంట్లు లేకుండా ఇన్నాళ్లు ప్రశాంతంగా ఉన్న నియోజకవర్గంలో తిరిగి దందాలు మొదలు పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని అభివృద్ధి పనులకు అడ్డుపడుతున్నారని.. ఇలా చేస్తే సహించేది లేదని జంగా రాఘవరెడ్డి అనుచరులకు బహిరంగంగానే వార్నింగ్ ఇచ్చారు. మొత్తమ్మీద ఇన్నాళ్లు సైలెంట్ గా ఉన్న జంగా రాఘవరెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి మధ్యలోని వర్గపోరు, ఇప్పుడు మళ్లీ తెరపైకి వచ్చింది. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి బహిరంగంగా జంగా రాఘవరెడ్డి, అతని అనుచరులకు వార్నింగ్ ఇవ్వడంతో కాంగ్రెస్ పార్టీలో ఏం జరగబోతుందోననే ఉత్కంఠ మొదలైంది.

## కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా అంజిరెడ్డి విజయం



**కరీంనగర్:** కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా అంజిరెడ్డి విజయం సాధించారు. రెండో ప్రాధాన్యత ఓట్లతో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి గెలుపొందారు. మేజిక్ ఫిగర్ చేరుకోక పోయినా బీజేపీ అభ్యర్థికి వచ్చిన 78 వేల పైచిలుకు ఓట్లతో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి ముందు వరుసలో నిలిచారు. కౌంటింగ్ కేంద్రం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి కన్నీటి పర్యంతమై వెళ్లిపోయారు. కాగా, రాష్ట్రంలో రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల ఫలితాల్లో ఒకటి బీజేపీ కైవసం చేసుకోగా, మరొకటి పీఆర్‌టీయూ సొంతం చేసుకుంది. కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే గెలవగా, వరంగల్-ఖమ్మం-నల్లగొండ జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీగా పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి రెండో ప్రాధాన్యత ఓట్లతో విజయం సాధించారు.

## ప్రతిపక్షం కమలమేనా?

-మొదటిపేజీ తరువాయి

ముందుకొచ్చేశారు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రధాని నరేంద్రమోదీ పట్ల నమ్మకంతో ఈ తీర్పు వచ్చిందన్నారు సంజయ్. ఈ గెలుపు టీచర్లకు, మోదీకే అంకితమన్నారు. ఇది మామూలు విజయం కాదన్నారు. దేశ వ్యాప్తంగా మేధావి వర్గమంతా మోదీ పట్ల నమ్మకంతో ఉన్నారు. బడ్జెట్‌లో ఉద్యోగులకు రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు వల్లే ఈ తీర్పు ఇచ్చారని చెప్పుకొచ్చారు. ఆనాడు కేసీఆర్ పాలనకు వ్యతిరేకంగా ఎమ్మెల్సీగా ఏవీఎన్ రెడ్డిని గెలిపించారన్నారు కేంద్రమంత్రి సంజయ్. 317 జీవోపై బీజేపీ కార్యకర్తలు చేసిన పోరాటాలు, లాఠీ ఛార్జ్ గుర్తుంచుకున్న ఉపాధ్యాయులు కొమరయ్యను గెలిపించారని తెలిపారు. హేళన చేసిన వారందరీ చెంప చెళ్లుమన్పించేలా తీర్పు ఇచ్చారన్నారు. బండి సంజయ్ చెప్పిన పాయింట్‌లో కీలకమైనది ఉద్యోగులకు పన్ను మినహాయింపు. ఎన్నికల్లో దీని ప్రభావం బాగానే కనిపించింది. ఇది ఎవరు నమ్మినా నమ్మకపోయినా ముమ్మాటికీ నిజం. ఎందుకంటే ఉపాధ్యాయులంతా ఆ పన్ను పరిధిలో వారే కావడం బీజేపీకి కలిసొచ్చింది. మొన్నటికి మొన్న ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపుకు పన్ను సడలింపు కలిసి వచ్చిందని కొందరు ఆ పార్టీ నేతలు బలంగా చెప్పారు కూడా. ఇక్కడా అలాంటి ఫలితమే పునరావృతమైందిఇక్కడ బీజేపీ గెలిచిందని చెప్పడం కంటే.. బీఆర్ఎస్ కోటకు బీటలు పడుతున్నాయని అంటున్నారు. సింపుల్‌గా చెప్పాలంటే నార్త్ తెలంగాణలో బీజేపీ తన జోరును కొనసాగించింది. అసెంబ్లీ, లోక్‌సభ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో జోరు కొనసాగించింది. ఒకప్పుడు అక్కడ బీఆర్ఎస్ చాలా బలంగా ఉండేది. ఇప్పుడు చతకిలపడిపోయింది. ఇలాంటి ఫలితాలు వస్తాయని ముందుగానే కారు పార్టీ భావించి, ఎన్నికల నుంచి తప్పుకుంది. ఎమ్మెల్సీ ఎన్నికల ముందు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బీఆర్ఎస్ కీలక నేతలు సమావేశాలు నిర్వహించారు. తమ ఓటు బ్యాంకు ఈసారి బీజేపీకి వేయాలని సంకేతాలు ఇచ్చారనే వాదనలు సైతం లేకపోలేదు. ఈ క్రమంలో బీజేపీ గెలిచిందని మరోవైపు వినిపిస్తున్నమాట. టీచర్ ఎమ్మెల్సీపై అధికార కాంగ్రెస్ పెద్దగా ఫోకస్ చేసిన సందర్భం లేదు. బీఆర్ఎస్ తీసుకొచ్చిన జీవో 317 పై వ్యతిరేకంగా ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాడుతున్నాయి. బీజేపీ గెలుపు వెనుక ఇది కూడా ఓ కారణమని అంటున్నారు. ఈ విషయంపై అధికార కాంగ్రెస్ పార్టీ దృష్టి పెట్టింది. న్యాయ నిపుణులతో మంతనాలు చేస్తోంది. కొద్దిరోజుల్లో ఈ అంశం కూడా ఓ కొలిక్కి వచ్చే అవకాశముంది. జరుగుతున్న పరిణామాలు, ఫలితాలు చూస్తేంటే ఉత్తర తెలంగాణలో బీజేపీ క్రమంగా పాగా వేస్తుందనే చెప్పాలి.

## మంత్రి కొండా సురేఖపై సోనియా గాంధీ ప్రశంసలు.



**హైదరాబాద్:** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ లేఖ రాశారు. తెలంగాణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ ప్రశంసించారు. దక్షిణ కాశీగా పేరొందిన తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం ఆలయంలో 42 ఏళ్ల తర్వాత ప్రత్యేక చొరవతో సురేఖ మహా కుంభాభిషేకం నిర్వహించడమే ఇందుకు కారణం. కాళేశ్వర, ముక్తీశ్వరస్వామి మహా కుంభాభిషేకం ఘనంగా నిర్వహించడం హర్షణీమంటూ మంత్రికి సోనియా లేఖ రాశారు. ఈ సందర్భంగా తనకు త్రివేణి సంగమం పవిత్ర జలాలను, ప్రసాదాన్ని పంపించినందుకు కొండా సురేఖకు లేఖ ద్వారా సోనియా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అలాగే కాళేశ్వర, ముక్తీశ్వరస్వామి స్థల విశిష్టతను, ప్రాశస్త్యాన్ని తెలియజేసినందుకు మంత్రిని అభినందించారు. కాగా, 1982లో తొలిసారి కాళేశ్వర, ముక్తీశ్వర ఆలయ జీర్ణోద్ధరణ జరిగిన సమయంలో ఇక్కడ మహా కుంభాభిషేకం నిర్వహించారు. ఆ తర్వాత మళ్లీ 42 ఏళ్ల తర్వాత ఫిబ్రవరి 7 నుంచి 10వ తేదీ వరకు మహా కుంభాభిషేకం వేడుకలను నిర్వహించారు.

## ఓపెన్ గార్బేజీల వద్ద వాయిస్ అసిస్టెన్స్ కెమెరా

**హైదరాబాద్ :** నాగార్జున హీరోగా ఆ మధ్య వచ్చిన సూపర్ సినిమాలో బ్రహ్మానందం దగ్గర అబద్ధాలు కనిపెట్టే మిషన్ ఉంటుంది. అలీని ఓ కేసులో బ్రహ్మానందం ప్రశ్నలు అడుగుతుంటాడు. ఆ సమయంలో అలీ అబద్ధం చెప్పిన ప్రతిసారి మిషన్ అరుస్తుంది. ఇలాగే, మనం రోడ్లపై చెత్త వేసిన ప్రతిసారి మిషన్ అరిస్తే ఎలా ఉంటుంది? రోడ్లపై చెత్త వేయొద్దని జీహెచ్ఎంసీ ఎంతగా చెబుతున్నా చాలా మంది వినిపించుకోరు. బస్సుల్లో నుంచి వెళ్తూ కొందరు కిటిల్లోనుంచే పేపర్లు పడేస్తారు. రోడ్డుపక్కన దుకాణంలో కొనుక్కుని తిని రోడ్డుపైనే అందుకు సంబంధించిన చెత్తను పడేస్తుంటారు. బైకుపై వెళ్తూ రోడ్డుపైనే చెత్తను పడేస్తూ వెళ్తుంటారు కొందరు. ఇంట్లోని చెత్తను మోసుకొచ్చి ఎక్కడపడితే అక్కడ పడేస్తుంటారు. ఇటువంటి వారందరినీ పసిగట్టి ఓ మిషన్ అరిస్తే ఎలా ఉంటుందన్న ఆలోచన జీహెచ్ఎంసీ అధికారులకు కూడా వచ్చింది. అంతేకాదు, రోడ్డు మీద చెత్త వేస్తే కిస్సిక్ మంటూ ఫొటో కూడా తీస్తుంది ఈ మిషన్. దీన్ని హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేశారు. అక్కడి ఓపెన్ గార్బేజీల వద్ద వాయిస్ అసిస్టెన్స్ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఇది విజయవంతమైతే మరిన్ని ప్రాంతాల్లోనూ ఈ వాయిస్ అసిస్టెన్స్‌ను ఏర్పాట్లు చేయనున్నారు. బంజారా హిల్స్‌లో ఓపెన్ గార్బేజీల వద్ద ఏర్పాటు చేసిన వాయిస్ అసిస్టెన్స్ కెమెరా ఎవరైనా చెత్త వేసేందుకు వస్తే ఫొటో తీస్తోంది. బంజారాహిల్స్ రోడ్ నెం. 12లోని ఎన్బీటీనగర్ లో ఓపెన్ గార్బేజీ పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన వాయిస్ అసిస్టెన్స్ కెమెరా సెన్సార్.. ఎవరైనా చెత్త వేస్తే వారిని గుర్తిస్తోంది. అనంతరం వాయిస్ కంట్రోల్‌కు అది సందేశం పంపుతుంది. ఆ వెంటనే అక్కడ చెత్త వేయకూడదని తెలుగు, హిందీ, ఇంగ్లిష్ భాషల్లో మైకు అరుస్తుంది. ఈ ప్రయోగం ద్వారా బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసేవారి సంఖ్య తగ్గుతుందని అధికారులు అంటున్నారు. ఇక్కడ చేస్తున్న ఈ ప్రయోగం విజయవంతమైతే జూబ్లీహిల్స్ సర్కిల్ 18లో కూడా వీటిని ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం పలు ప్రాంతాల్లో వాయిస్ అసిస్టెన్స్ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు చెప్పారు. ఎవరైనా రోడ్లపై చెత్త వేస్తే వెంటనే స్థానిక ఎస్ఎఫ్ఎ, చెత్తను సేకరించే ఆటో రిక్షా కార్మికుడికి కూడా సందేశంతో పాటు వీడియో, ఫొటో వెళ్తాయని అంటున్నారు. చెత్త వేస్తున్న వారిని దీని ద్వారా గుర్తించి ఇటువంటి పనులు చేయకూడదని చెబుతారని అన్నారు. మరోవైపు, గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) డంపర్‌బిన్లలో చెత్త దాదాపు 75 శాతం నిండగానే అలర్ట్ చేసేలా ఆధునిక డంపర్‌బిన్లను అందుబాటులోకి తీసుకొస్తోంది. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే విధించే పెనాల్టీలకు ఇకపై ఈ చలాన్‌లను జారీ చేయనుంది. అలాగే, యూపీఐ చెల్లింపుల ద్వారానే ఆ జరిమానాలకు స్వీకరించనుంది.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: APTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.